Email:prajamantalu@gmail.com

www.prajamantalu.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 4 సంచిక : 139

పేజీలు - 8 వెల - రూ 5:00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

ఆదివారం 19, నవంబర్-2023

## నియోజకవర్గంలో బీజేపీని గెలిపించండి



3లో..

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

# బిఆర్ఎస్ గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం

- తెలంగాణ బతుకు గతంలో బచ్చన్నపేట చెరువు
- చేర్యాల చైతన్యం ఉన్న గడ్డ
- బిఆర్ఎస్ గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం
- రెవన్యూ డివిజన్, ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు
- చేర్యాల సభలో సిఎం కెసిఆర్



**చేర్యాల,నవంబర్18 :** సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ప్రజల గతి, బతుకు బచ్చన్నపేట చెరువోలెనే ఉండేదని సీఎం కేసీఆర్ అన్నా రు. జనగామ నియోజకవర్గంలోని చేర్యాలలో జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ హాజరై.. భారీగా హాజరైన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. 'చేర్యాల బాగా చైతన్యం ఉన్న గడ్డ. చేర్యాల నాకు ఇష్టమని రాజేశ్వర్‌రెడ్డి చెప్పిండు. నింజనే నాకు ఇష్టం. మీకు తెల్వది. ఇక్కడ గుడిలో నా క్లాస్‌మేట్లు రారా..పోరా అని పిలుచుకునేటోళ్లే కొన్ని వందలమంది ఈ ప్రాంతంలో ఉన్నరు. లద్దునూరు, మద్దునూరులో, తరిగొప్పులలో ఎంతోమంది ఉన్నరు. వాళ్లంతాకు నా ప్రాణమిత్రులు' అని సీఎం కేసీఆర్ తెలిపారు. నేను సిద్దిపేటలో ఇంటర్మీడియట్ చదుకునేట ప్పుడు చేర్యాలలో హిందీ చెప్పే సార్ ఉండే. సైకిల్ మీద రోజు వచ్చిపోతుండే వాడిని. సైకిల్ మీద రోజు చేర్యాలకు సిద్దిపేట నుంచి వచ్చి హిందీ నేర్చుకొని పోయిన. హిందీ విశారద నేను పాస్ అయ్యింది చేర్యాల నుంచే. ఇది చాలామందికి తెలియదు. చేర్యాల సార్ దగ్గర చదువుకొనే.. పాస్ అయ్యాను. అందుకే నాకు బయటకుపోతే హిందీ మాట్లడతుంది. అందరి లెక్క పరే షాన్ కాను. హిందీలో మాట్లాడమంటే గంటలో మాట్లాడుత నేను. అది చేర్యాలపెట్టిన భిక్షనే. చేర్యాల ఒకప్పుడు సమితి ఉండే. నియోజకవర్గం ఉండేది. ఆ వెలితి కొద్దిగా కనిపిస్తుంది. బాధతో ఉన్నరు. అందుకే రెవెన్యూ డివిజన్ కావాలని కోరుతున్నరు. మీ రు రాజేశ్వర్‌రెడ్డిని గెలిపించండి.. నెల రోజుల్లో రెవెన్యూ డివిజన్ చేయించి బ్రహ్మాండంగా ప్రారం భం చేస్తాం' అని హామీ ఇచ్చారు సీఎం కేసీఆర్. రాజేశ్వర్‌రెడ్డి చాలా తెలివికల్లోడు. ఉన్నత విద్యావంతుడు. కమ్యూనిస్ట్ పార్టీల్లో పనిచేసినోడు. ప్రజాసమస్యలపై అవగాహన ఉన్నోడు. కానీ గింత హుషారున్నడి నాకు తెల్వది. చేర్యాలకాడ ఓ సభ పెడితే సరిపోతదన్నడు. ఈడికచ్చినంక మందిలో నిలబెట్టి ఈ కాలేజీ కావాలని.. ఆ కాలేజీ కావాలని.. దొడ్లెకు వచ్చిన గోద పెండ పెట్టదా అన్నట్టు.. తప్పించుకోరాదు కదా మందిలో నిలబెట్టి ఇవన్నీ ఇస్తవా లేదా ఏం చేయాలి నేనిప్పుడు మరి ఆయన అడుగుతున్నడు. రాజేశ్వర్‌రెడ్డి గన్ని కాలేజీ కేసీఆర్‌ను అడిగిండంటే రాజేశ్వర్‌రెడ్డికి ఆ ధైర్యం ఎక్కడిది ఆయనకు తెలుసు తెలంగాణ గవర్నమెంట్ ఏందీ.. కథేంది అన్నీ తెలుసు. పదేళ్లుగా ఎమ్మెల్సీగా ఉన్నడు. రోజు నా ఇంట్లనే ఉంటడు. కాబట్టి ప్రభుత్వం ఏం నడుస్తున్నదో ఆయనకు తెలిసింది. తెలంగాణలో ఇవాళ ఈ శక్తి ఉన్నది. 33 మెడికల్ కాలేజీలు పెట్టే శక్తి వచ్చింది. అనేక ఇంజినీరింగ్ కాలేజీలు పెట్టేశక్తి వచ్చింది. అనేక రకాలుగా ప్రభుత్వం దగ్గర ధనముంది. కాబ ట్టి ఆ ధైర్యం వచ్చింది.. అడుగుతున్నడు. అదే సమైక్య రాష్ట్రం లో మన గతి ఎంట్ల ఉండే.. బచ్చన్నపేట చెరువోలెనే మన బతుకు' అన్నారు. రాజేశ్వర్‌రెడ్డి పనిమంతుడు. ఆయన సేవలు రేపు అందుకుంటరు. మళ్లీ మీరే అంటరు.. గర్వంగా ముత్తి రెడ్డి యాదగిరి రెడ్డి మించి పని చేసే తెలివితేటలు ఉన్నయ్. అందుకే యాదన్నకు చెప్పిన.. కేబినెట్ ర్యాంకుతో ఆర్టీసీ చైర్మన్ పెద్దమనిషిగా ఉండు. నీ గౌరవానికి తక్కువ కావొద్దని చెప్పిన.

## నేడే ప్రపంచ కప్ తుది పోరు

# కప్పు కోసం భారత్, ఆస్ట్రేలియా సమరం

- ఆహ్మదాబాద్ వేదికగా రసవత్తర పోటీ
- భారీగా ఏర్పాట్లు చేసిన నిర్వాహకులు
- గ్రహాలు మనకే అనుకూలం అంటున్న జ్యోతిష్యులు
- భారత్ గెలిస్తే ఉద్యోగులకు వందకోట్ల నజరానా
- ప్రకటించిన ఆస్ట్రోట్రాక్ సీఈవో పునీత్ గుప్తా

2లో..



## కాంగ్రెసోళ్లు మళ్లీ వస్తే కష్టాలే, కన్నీళ్లే



2లో..

## బిఆర్ఎస్‌తోనే తెలంగాణకు

# బంగారు భవిష్యత్తు



- కాంగ్రెస్ వస్తే మళ్లీ చీకట్లు కమ్ముకుంటాయ్
- జగిత్యాల ప్రచారంలో ఎమ్మెల్సీ కవిత

**జగిత్యాల,నవంబర్18 :** బీఆర్ఎస్‌తోనే తెలంగాణకు బంగారు భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. కారు గుర్తుతోనే ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాయని, కాంగ్రెస్ పార్టీ వస్తే రాష్ట్రమంతా కటిక చీకట్లు అలముకుంటాయని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి 55 ఏళ్ల పాటు అవకాశం ఇస్తే ఏమీ చేయలేదని, ఇప్పుడు మరొసారి ఒక్క అవకాశం ఇవ్వాలని ఆ పార్టీ అడగడం విడ్డూరంగా ఉందన్నారు. జగిత్యాల నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తరఫున ఎమ్మెల్సీ కవిత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చెరువులు నిండినా, ఎండిపోయినా చేపలు అక్కడే ఉంటాయి. కప్పలు మాత్రమే చెరువు నుంచి బయటికి వెళ్తాయి. బీఆర్ఎస్ పార్టీ చేపల వంటిది. కాంగ్రెస్, బీజేపీ నాయకులు కప్పల వంటి వాళ్లన్నారు. ఉద్యమ సమయంలో అధికారంలో లేనప్పుడూ కూడా బీఆర్ఎస్ ప్రజలతో ఉందని, అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ప్రజల్లోనే ఉందని చెప్పారు.బీఆర్ఎస్ పార్టీ గెలిస్తే ప్రజలు గెలుస్తారని, బీజేపీ గెలిస్తే ఎవరికీ లాభం లేదని స్పష్టం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో అధికారం చెలాయించిన కాంగ్రెస్ తాగు, సాగు నీరు కూడా ఇవ్వలేదని, కాబట్టి మన గురించి మంచి ఆలోచన చేసే బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు

# రుణమాఫీని మిత్తితో సహా కట్టిస్తాం

**రైతులు ఎవరూ రంది పెట్టుకోవద్దు**

**కామారెడ్డి ప్రచారంలో కెటిఆర్ హామీ**



**కామారెడ్డి,నవంబర్18 :** మిగిలిన రుణమాఫీ మిత్తితో సహా కట్టించే బాధ్యత మాది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. కామారెడ్డి నియోజకవర్గంలోని పరిధిలోని బీబీపేట్‌లో నిర్వహించిన రోడ్డు షోలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. కరోనాతో రెండేండ్ల పాటు లక్ష కోట్లు నష్టం వచ్చింది. పిండి కొద్ది రొట్టెలాగా.. రుణమాఫీ రూ. 19 వేల కోట్లకు గానూ రూ. 14 వేల కోట్లు నిండింది. ఇంకా రూ. 5 వేల కోట్లు మిగిలింది. అది కూడా బరాబర్ ఇచ్చే బాధ్యత మాదే. దయచేసి ఎవరూ రందీ పెట్టుకోవద్దు. రూ. 2 వేల కోట్లు మిత్తి పైసలు కూడా బరాబర్ కట్టించే బాధ్యత మాది.. మీ మీద భారం వేయం. రుణమాఫీ మొత్తం చేస్తాం అనే మాట మనవి చేస్తున్నా అని కేటీఆర్ పేర్కొన్నారు.కాంగ్రెస్ హయాంలో కరెంట్ ఉంటే వార్త.. ఇప్పుడు కరెంటో పోతే వార్త. ఇది వాస్తవం. కాంగ్రెసోళ్లు గతంలో ఆరు గంటల కరెంట్ అన్నరు.. ఎన్నడూ మూడు గంటలు దాటి ఇవ్వలేదు వ్యవసాయానికి. అర్ధరాత్రి వచ్చే కరెంట్ కోసం బావుల కాడికి పోయి ఆగమైన బతుకులు ఎన్నో ఒక్కసారి గుర్తుకు తెచ్చుకోండి. పాము కాట్లు, తేలు కాట్లు. అర్ధరాత్రి బావుల కాడికి పోతుంటే నక్సలైట్లు అని పోలీసుళ్లు కాల్చి చంపిన రోజులను గుర్తుకు తెచ్చుకోండ్రి. కాంగ్రెస్ హయాంలో కేవలం కరెంట్ మాత్రమే కాదు.. ఎవుసం మాత్రమే నాశనం కాలేదు.. చెరువులో ఎండిపోయాయి. బోర్లలో నీళ్లు ఉండేవి కావు. మంచినీళ్ల కోసం కిలోమీటర్లు నడిచే పరిస్థితి. ఎండిపోయిన వరితో సబ్ స్టేషన్ల వద్ద ధర్నాలు. మద్దతు ధర దొరికేది కాదు.. కొనుగోలు కేంద్రాల్లేవు. ఇప్పుడు రోడ్లపై పుట్లకు పుట్లకు వడ్లు పండుతున్నాయి. ఇవాళ ఎక్కడ చూసినా రోడ్లపై ధాన్యపు రాశులు కనబడుతున్నాయి అని కేటీఆర్ తెలిపారు. అసైన్డ్ భూముల మీద కూడా మీకే హక్కులు కల్పిస్తాం. కావాలంటే అమ్ముకోవచ్చు, పిల్లలకు ఇచ్చుకోవచ్చు. బ్యాంకులో ఆ భూమి కాగితాలు పెట్టి లోన్లు కూడా తీసుకోవచ్చు. అసైన్డ్ భూములు ఉన్న దళితులు, గిరిజనులకు మేలు జరుగుతది. రైతు, ఎద్దు, ఎవుసం తెలవని ఇలాంటి సన్నాసులకు ఓట్లేసి ఆగం అవుదామా.? లేదా కేసీఆర్‌ను గెలిపించుకుని ఎవుసం బాగు చేసుకుని, మన బతుకులను బాగు చేసుకుందామా? అనేది ఆలోచించి ఓటేయండి. కేసీఆర్ గెలిస్తే ప్రతి గ్రామానికి నిధుల వరద వస్తది. ముఖ్యమంత్రే మీ ఎమ్మెల్యే అయిన తర్వాత నిధులకు కొరత ఉండదు. వడ్డించేటోడు మీ వ్యక్తి అయిన తర్వాత బంతిలో ఏక్కడ కూర్చున్నా మూలుగు బొక్క పడుతది. ఫాల్తు గాడు వచ్చి చెప్పే ఫాల్తు మాటలు నమ్ముతారా..? గల్లీతో సంబంధం లేనోడికి.. ఢిల్లీ మాట వినేటోడి తోటి పనులు అవుతాయా..? కేటీఆర్ ప్రశ్నించారు. లిసొచ్చే కాలానికి నడిసొచ్చే కొడుకు వస్తరని చెప్తరు. అట్ల ఇవాళ కామారెడ్డికి కేసీఆరే స్వయంగా కదిలి వచ్చిండు. మరి కామారెడ్డికి కేసీఆర్ వస్తే మీకు ఏం డోఖా ఉంటదో ఆలోచించండి. అన్ని సౌలత్‌లు వస్తాయి. అన్ని పనులు జరుగుతాయి. నేను గెలుస్తా.. మావోళ్లు గెలిపిస్తరు అందులో మాకేం ఇబ్బంది లేదు కాని కేసీఆర్ వస్తే దశాబ్దాల దరిద్రం మొత్తం రెండేండ్లలో పీకుతది మా కామారెడ్డిది అని గోవర్ధన్ అన్నారు. మాకు గోదావరి నీళ్లు వస్తాయి. ప్రతి ఊరికి నిధులు వస్తాయి. ప్రతి మండలంలో కాలేజీలు వస్తాయి. అన్ని మంచిగా జరుగుతాయి. నేను సింగిల్ విండో చైర్మను నుంచి ఎమ్మెల్యేదాకా ఎదిగాను. కేసీఆర్ ఆశీర్వాదంతో కేబినెట్ ర్యాంకులో ప్రభుత్వ విప్‌గా ఉన్నా. సార్ దయ ఉంటే వేరే పదవికి కూడా వస్తది కానీ.. కామారెడ్డి బాగుపడాలని కేసీఆర్‌ను ఆహ్వానించానని తెలిపారు.

## ఎన్నికల వేళ

# తనిఖీలు ముమ్మరం

**హైదరాబాద్ శివార్లలో 6కోట్ల నగదు పట్టివేత**

**హైదరాబాద్,నవంబర్18:** ఎన్నికల వేళ తనిఖీల్లో భారీగా నగదు పట్టుబడుతోంది. నగర శివార్లలో చేపట్టిన తనిఖీల్లో పెద్ద ఎత్తున నగదు స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల కోడ్ ప్రకియలో భాగంగా పోలీసులు నగరంలో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భారీగా నగదును పట్టుకున్నారు. సుమారు 6.5 కోట్లు నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బండ్లగూడ అప్పా జంక్షన్ వద్ద అధికారులు డబ్బులు పట్టుకున్నారు. ఆరు కార్లలో డబ్బులు తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఖమ్మం జిల్లాకు చెందిన నేతకు సంబంధించిన నగదుగా పోలీసులు అనుమానిస్తున్నారు. ఈక్రమంలో తెలంగాణ ఎన్నికల వేళ భారీగా నగదు పట్టుబడుతోంది. ముమ్మర తనిఖీలు నిర్వహిస్తోన్న పోలీసులు సరైన పత్రాలు లేకుండా సొమ్ము తరలిస్తే సీజ్ చేస్తున్నారు. తాజాగా, హైదరాబాద్ ఓఆర్ఆర్ అప్పా కూడలి వద్ద నిర్వహించిన సోదాల్లో 6 కార్లలో రూ.6 కోట్ల నగదు స్వాధీనం చేసుకున్నారు. సరైన పత్రాలు చూపించకపోవడంతో సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ నగదు ఖమ్మం జిల్లాకు చెందిన ఓ నేతదిగా పోలీసులు అనుమానిస్తున్నారు. రాష్ట్రంలో ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. మరోవైపు, విస్తృతంగా ప్రచారంలో పాల్గొంటున్న అధికార, ప్రతిపక్ష నేతల వాహనాలను సైతం చెక్ చేస్తున్నారు. కేంద్ర బలగాల సమన్వయంతో ఎక్కడికక్కడ చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తూ సరైన పత్రాలు లేని నగదు, బంగారం సీజ్ చేస్తున్నారు. ఇప్పటి వరకూ రూ.500 కోట్లకు పైగా విలువైన నగదు, బంగారం సీజ్ చేసినట్లు తెలుస్తోంది.

## ప్రజానాడి



# బిజెపిలో కెసిఆర్ కోవర్టులు

- ఈటెల రాజేందర్ లక్ష్యంగా రాములమ్మ ఫైర్
- బండి సంజయ్‌ను తొలగించడంతోనే బిజెపి ఫినిష్
- కెసిఆర్ అవినీతిపై బిజెపి డొల్ల మాటలు
- అవినీతిపై చర్యలు తీసుకోవడంలో వెనక్కితగ్గారు
- బిజెపి, బిఆర్ఎస్‌లు ఒక్కటేనని రుజువయ్యింది
- అందుకే బిజెపిని వీడి కాంగ్రెస్‌లో చేరా
- మీడియా సమావేశంలో విజయశాంతి వెల్లడి

**హైదరాబాద్,నవంబర్18 :** బిజెపిలో కెసిఆర్ కోవర్టులు ఉన్నారని, బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటేనని తేలిపోవడంతో ఇక బిజెపిలో ఇమడలేక కాంగ్రెస్‌లోకి వచ్చానని విజయశాంతి అన్నారు. కేసీఆర్ అవినీతిపై అన్ని ఆధారాలు ఉన్నాయని ఆయనపై చర్యలు

మిగతా 2లో..



## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే

# ఇన్వెర్టర్లు, జనరేటర్లకు పని

**"ఎన్నికల అనగానే మూడు రోజుల పండగ కాదు ఐదేళ్ల భవిష్యత్తు : మంత్రి హరీశ్‌రావు**



**నిజామాబాద్ జిల్లా,నవంబర్18 :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కరెంట్ కష్టాలు మళ్లీ వస్తాయని.. ఇన్వెర్టర్లు, జనరేటర్లు పెట్టుకోవాల్సి వస్తుందని మంత్రి హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. శనివారం నాడు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో సంజీవయ్య కాలనీలో మంత్రి హరీశ్‌రావు రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్ మీడియాతో మాట్లాడుతూ.."ఎన్నికల అనగానే మూడు రోజుల పండగ కాదు ఐదేళ్ల భవిష్యత్తు. తెలంగాణ రాక ముందు మన పరిస్థితి ఎలా ఉండేది గులాబీ జెండా వచ్చిన తర్వాత పరిస్థితి ఎలా మారిందనేది గ్రహించాలి. ఓటు అనేది తలరాతలు మార్చేది. కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత చాలా మంచి కార్యక్రమాలు జరిగాయి. 200 ఉన్న పింఛన్లు వేయి చేశాడు.. ఫ్రీగా ఉన్న పెన్షన్ 2000 పెన్షన్ చేశాడు.

# కమీషన్ల కేసీఆర్..

- కేసీఆర్ ప్రభుత్వాన్ని కూల్చాల్సిన సమయం ఇదే
- అవినీతితో నిండిన కారు..
- మోదీ సంక్షేమ గ్యారేజీలో పడేయాలి
- బీజేపీకి వేసే ఓటు తెలంగాణ, దేశ భవిష్యత్తును మారుస్తుంది
- కేంద్ర హోంమంత్రి అమిత్‌షా



మిగతా 7లో..

# ప్రతి ఓటు విలువ ఎంతో గొప్పది

### పౌరులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

**హైదరాబాద్,నవంబర్18 :** ప్రతి ఓటు విలువైనదే.. పౌరులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. ఓటు హక్కు వినియోగంపై మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు. నవంబర్ 30వ తేదీన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి. పట్టణ ప్రాంతాల్లో 50 శాతం కంటే తక్కువ పోలింగ్ నమోదు అవుతుందని విమర్శలు ఉన్నాయి. ఈ సారి ప్రజలంతా పెద్ద ఎత్తున ఓటింగ్‌లో పాల్గొనాలి. ఓటు హక్కు వినియోగించుకోవడం పౌరులందరి బాధ్యత. మీరు ఓటు వేయండి.. ఇతరులు కూడా ఓటేసేందుకు ప్రోత్సహించండి. బీఆర్ఎస్‌కు మద్దతుగా నిలుస్తున్న ప్రజలందరికీ ధన్యవాదాలు. సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ అద్భుత ప్రగతి సాధించింది. గడిచిన తొమ్మిదేండ్లలో తెలంగాణ ఉన్నత శిఖరాలకు చేరింది. భవిష్యత్‌లో అభివృద్ధి కొనసాగేందుకు బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాలి అని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

## ఆకట్టుకుంటున్న మంత్రి కేటీఆర్ ఫొటోలు

**హైదరాబాద్,నవంబర్18 :** తెలంగాణ శాసనసభ ఎన్నికలకు సమయం దగ్గరపడుతుండటంతో ప్రధాన పార్టీలు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ఈ నేపథ్యంలో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ఎన్నికల వేళ బిజీబిజీగా గడుపుతున్నారు. వీలైనంతగా జనంలోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. అధికారిక కార్యక్రమాలతో పాటు ఎన్నికల సభలు, సమావేశాలు, రోడ్‌షోలు, టీవీ ఇంటర్వ్యూలతో తీరిక లేకుండా గడుపుతున్నారు. ఇందులో గత వారం నగరంలోని ప్రముఖ నీలోఫర్ కేఫ్‌లో సందడి చేసిన కేటీఆర్.. గతరాత్రి షాదాబ్ హోటల్‌కి వెళ్లి అందరినీ ఆశ్చర్యపరిచారు. శుక్రవారం ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ నియోజకవర్గాల్లో రోడ్ షోలు ముగిసిన అనంతరం మంత్రి కేటీఆర్.. నేరుగా చార్మినార్ సమీపంలోని ఫేమస్ షాదాబ్ రెస్టారెంట్‌కు వెళ్లారు. మంత్రిని చూసిన అక్కడున్న వారు ఒక్కసారిగా ఆశ్చర్యపోయారు. బిర్యానీ ఆర్డర్ చేసిన మంత్రి కేటీఆర్.. సామా న్య ప్రజలతో కలిసి కూర్చొని తిన్నారు. అక్కడున్న వారితో కాసేపు సరదాగా ముచ్చటించారు. అనంతరం అక్కడి నుంచి మొజంజాహీ మార్కెట్‌కు వెళ్లారు. అక్కడ ఫేమస్ ఐస్ క్రీమ్ షాపులో ఐస్‌క్రీమ్ రుచి చూశారు. కేటీఆర్ రాకతో ఆ రెండు ప్రాంతాలు సందడిగా మారిపోయాయి. మంత్రిని చూసేందుకు, సెల్ఫీలు దిగేందుకు, కరచాలనం చేసేందుకు ప్రజలు ఎగబడ్డారు. ఈ ఆకస్మిక పర్యటనలోప్రభుత్వపనితీరు గురించి ప్రజలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనకు సంబంధించిన ఫొటోలనుకేటీఆర్ ఎక్స్‌లో పోస్టు చేశారు. ప్రస్తుతం అవి వైరల్ అవుతున్నాయి.

## నేను భాగానే ఉన్నా : కల్వకుంట్ల కవిత

**జగిత్యాల,నవంబర్18:** జగిత్యాల నియోజకవర్గం రాయికల్ మండలం ఇటిక్యాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్వల్ప అస్వస్థతకు గురైన సంగతి తెలిసిందే. దీంతో ఆమె ఎన్నికల ప్రచార వాహనాన్ని దిగి స్థానికంగా ఉన్న ఓ కార్యకర్త ఇంట్లో విశ్రాంతి తీసుకున్నారు. కాసేపటి తర్వాత కవిత తిరిగి ఎన్నికల ప్రచారంలో పాల్గొని ప్రసంగించారు.నేనుఆరోగ్యంగానే ఉన్నాను. చిన్నారితో కాసేపు ముచ్చటించిన తర్వాత మరింత ఉత్సాహం వచ్చింది. ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్నాను అని పేర్కొ న్నారు. చిన్నారితో ముచ్చటిస్తున్న వీడియోను ఆమె పోస్ట్ చేశారు. డిహైడ్రేషన్ కారణంగా స్వల్ప అస్వస్థతకు గురై కాసేపు విశ్రాంతి తీసుకున్న కల్వకుంట్ల కవిత ప్రచారాన్ని యథావిధిగా కొనసాగించారు. ఇటిక్యాలలో నిర్వహించిన రోడ్డు షోలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కు మద్దతుగా కవిత ప్రచారంలో పాల్గొన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత మాట్లాడుతున్న సమయంలో కవిత అస్వస్థతకు గురయ్యారు.తనభద్రతా సిబ్బందిని అప్రమత్తం చేసి, కిందకు దిగారు కవిత.

## మిర్యాలగూడలో కాంగ్రెస్‌కి భారీ షాక్

**హైదరాబాద్,నవంబర్18 :** మిర్యాలగూడలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ సమక్షంలో టీపీసీసీ కార్యదర్శి అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రి కేటీఆర్ అమరేందర్ రెడ్డికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు, పలువురు నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్‌ను వీడి సొంత గూటికి రావడం సంతోషంగా ఉందని అమరేందర్ రెడ్డి పేర్కొన్నారు. 2018, 2023 ఎన్నికల్లో తనకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తామని చెప్పడంతోనే కన్నతల్లి లాంటి బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరినట్లు నిన్న మీడియాలో సమావేశంలో అమరేందర్ రెడ్డి చెప్పిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ అధిష్టానం తనకు టికెట్ ఇవ్వకుండా మోసం చేసిందని, తనకు కాకుండా ఇతరులకు టికెట్ కేటాయించి అవమాన పర్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో మిర్యాలగూడ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు గెలుపుకోసం కృషి చేస్తానన్నారు. నియోజకవర్గంలో అందరం కలిసి గులాబీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. తనను నమ్ముకొని వెంట వచ్చిన నాయకులు, కార్యకర్తలకు బీఆర్ఎస్‌లో తప్పక న్యాయం జరుగుతుందన్నారు.

## బందరు హిందూకళాశాల పీక పిసికేశారు

**నిధులు లేక జీతాలు చెల్లించలేక దైన్యస్థితి**

**ఆనాటి కళాశాలను భ్రష్టుపట్టించారు**

**జనసేనాని పవన్ కళ్యాణ్ ఆవేదన**

**అమరావతి,నవంబర్18 :** మచిలీపట్నం హిందూ కళాశాల నేడు వైసీపీ పాలకుల నిర్లక్ష్యానికి మసకబారిపోతోందని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. శనివారం నాడు జనసేన పార్టీ కార్యాలయంలో పవన్ మీడియాతో మాట్లాడుతూ..'ఎంతో ఉదారత... మరెంతో సదాశయంతో ఆవిర్భవించిన హిందూ కళాశాల దైన్య స్థితిని చూశాక తీవ్రమైన ఆవేదన కలుగుతోందన్నారు. చివరకు అధ్యాపకులు, సిబ్బందికి నెలనెలా జీతాలు ఇవ్వలేని దయనీయ స్థితిలో కొట్టుమిట్టాడుతోంది. ఎయిడెడ్ కళాశాలగా రూపాంతరం చెందిన ఈ సంస్థకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి నిధులు రావాల్సి ఉంది. అయితే ఈ కళాశాలకు నిధులు రావడం ఆగిపోగా, బకాయిలు రూ.2 కోట్ల వరకు చేరుకున్నాయి. జీతాలు లేక అల్లాడిపోతున్న సిబ్బంది చివరకు చేసేది లేక కోర్టు మెట్లు ఎక్కారని తెలిసింది. కళాశాల పేరు మీద 14 ఎకరాల భూమి ఉంది. భవిష్యత్తులో మరెన్నో విద్యాసంస్థల ఏర్పాటుకు ఈ స్థలాన్ని రిజర్వు చేసి.. కళాశాల కమిటీ యాజమాన్యం ఉంచింది. అయితే సిబ్బంది జీతాలు చెల్లించడానికి ఈ భూములను అమ్మకానికి పెట్టిన విషయం తెలిసి చాలా బాధ కలిగిందని పవన్ కళ్యాణ్ తెలిపారు. 1856లో స్థాపించిన హిందూ కళాశాల పునర్ వైభవానికి కృషి చేయాల్సి ఉందన్నారు. జగనన్న విద్యా కానుక పేరిట నాసిరకం బ్యాగులు, బూట్లు విద్యార్థులకు ఇచ్చి కోట్లు కొల్లగొట్టడానికి దారులు వెతికిన ప్రభుత్వ పెద్దలకు.. ఉన్నతాశయంతో ఏర్పాటైన ఈ కళాశాలకు రూ.2 కోట్లు ఇచ్చేందుకు దారులు కనపడలేదంటే ఆశ్చర్యమే.ఈ ప్రభుత్వ విద్యా విధానం చూస్తుంటే 'ఉట్టికి ఎగరలేనమ్మ స్వర్గానికి ఎగిరిందంట!' అన్న సామెత గుర్తుకు వస్తోంది. ఉగ్గు పాలతోనే పిల్లలందరికి ఇంగ్లీష్ నేర్పుతామంటున్నజగన్ సర్కారు .. ఉన్నతమైన ఆశయంతో ఏర్పాటైన మచిలీపట్నం కళాశాలను ఎందుకు రక్షించడం లేదో అర్థం కావడం లేదు. ఎంతో చరిత్ర కలిగిన ఈ కళాశాలకు తక్షణమే నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వైసీపీ సర్కారు... ఈ కళాశాల పునర్ వైభవానికి కృషి చేయకపోతే ఎన్నికల అనంతరం జనసేన పార్టీ ఆ బాధ్యతను తీసుకుంటుందని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు.

## నేడు రాష్ట్రానికి రానున్న ప్రియాంక గాంధీ

హైదరాబాద్,నవంబర్18 : ఆదివారం రాష్ట్రానికి ఏఐసీసీ అగ్రనేత ప్రియాంక గాంధీ రానున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రెండు నియోజకవర్గాల్లో ప్రచారం చేయనున్నారు. అనంతరం తిరిగి నాందేడ్ వెళ్లనున్నారు. ప్రియాంక గాంధీ ఎన్నికల ప్రచార షెడ్యూల్ ఇదే. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చి పదేళ్లు అయిన ఇంకా అక్కడ అధికారంలోకి రాకపోవడంతో.. ఈసారి ఎలాగైనా అధికారం చేపట్టాలనే లక్ష్యంతో కాంగ్రెస్ నాయకత్వం ఉంది. ఇందులో భాగంగా జాతీయనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ), ప్రియాంక గాంధీ, రేవంత్ రెడ్డిలు రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి.. కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఓటర్లలోకి తీసుకొని వెళుతున్నారు. ఈక్రమంలో ఓటర్లను ఆకర్షించడానికి ప్రియాంక గాంధీ ఆదివారం రాష్ట్రానికి వచ్చి రెండు నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. రాష్ట్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రియాంక గాంధీ.. ఆదివారం ఖానాపూర్, ఆసిఫాబాద్‌లో ప్రచారం చేయనున్నారు. అదేరోజు నాందేడ్ నుంచి హెలికాప్టర్‌లో ఖానాపూర్ రానున్న ప్రియాంక గాంధీ.. అక్కడ గంటసేపు ప్రచార కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఆ తర్వాత మధ్యాహ్నం 12 గంటలకు ఆసిఫాబాద్ చేరుకోనున్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి 1 గంట వరకు ఆసిఫాబాద్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. నాగోబా దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేయనున్నారు. అక్కడినుంచి లంబాడా తండాలో మహిళలతో కలసి కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలపై ప్రచారం చేయనున్నారు. అక్కడే గిరిజన మహిళలతో ప్రత్యేక వంటకాలు చేయడంలో పాల్గొనే అవకాశం ఉంది. అనంతరం మహిళలతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసే అవకాశం కూడా ఉందని కాంగ్రెస్ నేతలు తెలిపారు.

# కాంగ్రెసోళ్లు మళ్లీ వస్తే కష్టాలే, కన్నీళ్లే

### ధరణి ఎత్తేస్తే మళ్లీ రైతులు గోస పడతారు : మంత్రి కేటీఆర్

**కామారెడ్డి,నవంబర్18 :** కాంగ్రెసోళ్లు ధరణి ఎత్తేసి, పట్వారీ వ్యవస్థను తీసుకురావాలని అంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ తెలిపారు. పట్వారీ వ్యవస్థ వద్దు.. ధరణి ముద్దు అనేటోళ్లు తమకు ఓటేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. కామారెడ్డి నియోజకవర్గం పెద్దమల్లారెడ్డిలో నిర్వహించిన రోడ్ షోలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ధరణి పోర్టల్‌ను ఎత్తేసి పట్వారీ వ్యవస్థ తీసుకురావాలని కాంగ్రెసోళ్లు అంటున్నారు. పట్వారీలను తీసుకొచ్చి మళ్లీ మన జీవితాలను ఆగం చేస్తారట..? రైతులను చావగొట్టి దళారుల రాజ్యం తెస్తామని అంటున్నారు. 24 గంటల కరెంట్ కావాలంటే కేసీఆర్‌కు ఓటేయండి. పట్వారీ వ్యవస్థ వద్దు.. ధరణి ముద్దు అనేటోళ్లు మాకు ఓటేయండి. ధరణిలో కూడా ఇబ్బందులు ఉండొచ్చు. ఏమన్నా చిన్న చిన్న ఇబ్బందులు ఉంటే మంచిగా చేసుకుందాం. ఎలుకలు ఉన్నాయని చెప్పి ఇల్లును కాలబెట్టుకోం కదా..? ధరణి కూడా 90 శాతం మంచిగా ఉన్నది. ఆ పది శాతం కూడా సరి చేసుకుందాం. పాత పట్వారీ వ్యవస్థ వద్దు అని కేటీఆర్ స్పష్టం చేశారు. ఎన్నటికైనా మనోడు మనోడు అయితడు.. మందోడు మందోడు అయితడు. తెలంగాణపై కేసీఆర్‌కు ఉండే ప్రేమ రాహుల్, మోదీకి ఉంటదా..? మరి మనోడిని గెలిపించుకుందామా..? లేకపోతే ఢిల్లీ వాళ్లను నెత్తి మీద పెట్టుకుందామా..? ఆలోచించండి. కామారెడ్డికి వస్తున్న కేసీఆర్‌ను ఆశీర్వదించండి. ఈ ప్రాంతం రూపురేఖలు మారిపోతాయి. కేసీఆర్ వచ్చిండు అంటే బ్రహ్మాండమైన అభివృద్ధి ప్రతి గ్రామంలో జరుగుతుంది. మీ పొలాలకు కాళేశ్వరం నీళ్లు వస్తాయి. ఇప్పటికే కాళేశ్వరం జలాలు మంచిప్ప దాకా వచ్చాయి. రాబోయే ఏడాదిలో మీదాకా తీసుకొచ్చే బాధ్యత నాది. మీ అందరి ఆశీర్వాదం కేసీఆర్‌కు ఇచ్చి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలి అని కేటీఆర్ పిలుపునిచ్చారు. పెద్దమల్లారెడ్డికి వస్తుంటే వడ్ల కుప్పలు కుప్పలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ హయాంలో ఇట్ల వడ్ల రాశులు కనిపించాయా..? గతంలో కరెంట్ కష్టాలు ఉండే. అన్ని మంచిగా చేసుకుంటుంటే ఇవాళ కాంగ్రెసోళ్లకు మనసున పడుతలేదు. మళ్లా ఆగం చేసేందుకు యత్నిస్తున్నారు. ఈ రెండు టర్మ్‌ల్లో మంచి పనులు చేసుకున్నాం. సంక్షేమ పథకాలతో అన్ని వర్గాలకు న్యాయం చేశాం. కాంగ్రెస్ పార్టీ బీడీ కార్మికులను పట్టించుకోలేదు. గతంలో పెన్షన్లు ఇవ్వకపోతే కాంగ్రెసోడిని అడిగినోడు లేడు. చేసింది లేదు. ఇవాళ ఇచ్చేతోని



తిడుతున్నారు. నడిచే ఎద్దునే పొడుస్తం కానీ దున్నుపోతును పొడవం కదా అంటున్నారు. మీకు కూడా వస్తాయి పెన్షన్లు, తెల్ల కార్డులు వస్తాయి. మళ్లీ ముఖ్యమంత్రి అయ్యేది కేసీఆర్. కలిసోచ్చే కాలానికి నడిచిచొచ్చే కొడుకు వస్తడట. అట్ల కేసీఆరే మీ దగ్గరికి వచ్చిండు కామారెడ్డికి. అన్నీ మీకు సౌలత్‌లు అవుతాయి. కాని పనేమీ ఉండదు. కాంగ్రెస్‌ను నమ్మి ఆగం కావొద్దు అని కేటీఆర్ సూచించారు.

# నేడే ప్రపంచ కప్ తుది పోరు

### భారత్ గెలిస్తే ఉద్యోగులకు వందకోట్ల నజరానా

### ప్రకటించిన ఆస్ట్రోట్రాక్ సీఈవో పునీత్ గుప్తా

**అహ్మదాబాద్,నవంబర్18 :** వన్డే ప్రపంచకప్ తుది దశకు చేరుకుంది. ఆదివారం గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా భారత్-ఆస్ట్రేలియా మధ్య ఫైనల్ మ్యాచ్ కోసం ప్రపంచమంతా కళ్లల్లో వత్తులు వేసుకుని ఎదురు చూస్తోంది. మరికొద్ది గంటల్లో మొదలయ్యే ఈ మ్యాచ్ కోసం భారీగా ఏర్పాట్లు చేశారు.అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో ఈ తుది సమరం అంగరంగ వైభవంగా జరగనుంది. కల్చరల్ ఈవెంట్లు, డ్యాన్సులు, పటాకుల మోతతో స్టేడియం మార్మోగనుంది. టీమిండియా గెలవాలని అభిమానులు ప్రత్యేకంగా పూజలు చేయిస్తున్నారు. మరోవైపు టీమిండియా కచ్చితంగా విశ్వవిజేతగా నిలుస్తుందని విశ్వసిస్తున్నారు. జ్యోతిష్యులు కూడా గ్రహాలు టీమిండియాకు అనుకూలంగా ఉన్నాయని అంటున్నారు. ఈ క్రమంలో ఇరు జట్లు వ్యూహాల్లో మునిగి ఉన్నాయి. టాస్ గెలిస్తే ఏం చేయాలి....ఓడితే ఏం చేయాలన్న దానిపై ఇప్పటికే ఇరు జట్లు చర్చించి నిర్ణయం తీసుకున్నాయి. దీనికితోడు అహ్మదాబాద్ స్టేడియం క్రిక్కిరిసి పోగలదని భావిస్తున్నారు. లక్షకు పైగా ప్రేక్షకులు హాజరు కానున్నారు. కోట్లాదిమంది టీవీలకు అతుక్కుపోనున్నారు. పలు పెద్ద కంపెనీలు, హోటళ్లు పెద్దపెత్త స్క్రీన్లు ఏర్పాటు చేసి ఆకట్టుకునే ప్రయత్నాల్లో ఉన్నాయి. 2003 తర్వాత ఈ రెండు జట్లు వన్డే ప్రపంచకప్ ఫైనల్లో ఆడటం ఇది రెండోసారి. దీంతో ఆస్ట్రేలియాపై ప్రతీకారం తీర్చుకోవాలని టీమిండియా అభిమానులు ఆకాంక్షిస్తున్నారు. 2003లో ఆస్ట్రేలియా 10 మ్యాచ్‌లలో గెలిచి ఫైనల్‌కు రాగా.. టీమిండియా 8 మ్యాచ్‌లలో గెలిచి ఫైనల్ చేరింది. అప్పుడు ఆస్ట్రేలియా మూడోసారి ప్రపంచకప్ గెలిచింది. ఇప్పుడు రివర్స్‌లో టీమిండియా 10 మ్యాచ్‌లు గెలిచి ఫైనల్ సమరానికి రాగా.. ఆస్ట్రేలియా 8 మ్యాచ్‌లు గెలిచి ఫైనల్‌లోకి అడుగుపెట్టింది. ఇప్పుడు టీమిండియా గెలిస్తే మూడోసారి విశ్వవిజేత కానుంది. దీంతో ఇండియాదే ప్రపంచకప్ అని అభిమానులు విశ్వసిస్తున్నారు. ఈ క్రమంలో వన్డే ప్రపంచకప్ తుది సమరానికి మరికొన్ని గంటల సమయం మాత్రమే ఉంది. ఇటు భారత్, అటు ఆస్ట్రేలియా మరోసారి విశ్వవిజేతగా నిలవాలని ఉవ్విళ్లూరుతున్నాయి. ఈ రెండు జట్లలో ఏ టీమ్ గెలుస్తుందోనని అభిమానులు కూడా టెన్షన్ పడుతున్నారు. అయితే టీమిండియాదే ప్రపంచకప్ అని ఓ ప్రముఖ జ్యోతిష్యుడు స్పష్టం చేయడంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రముఖ జ్యోతిష్యుడు సుమిత్ బజాజ్ టీమిండియానే ప్రపంచకప్ గెలుస్తుందని.. అయితే ఈ మ్యాచ్ అత్యంత కఠినంగా ఉండబోతుందని తెలిపారు. ఆదివారం అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ




స్టేడియంలో మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమయ్యే ఈ మ్యాచ్ టీమిండియాకు కఠినంగా ఉన్నప్పటికీ గెలుపు మాత్రం దక్కుతుందని సుమిత్ బజాజ్ పేర్కొన్నారు. మరోవైపు ప్యాట్ కమిన్స్ తీసుకున్న నిర్ణయం ఆస్ట్రేలియా ఓటమికి దారితీస్తుందని ప్రముఖ జ్యోతిష్యుడు సుమిత్ బజాజ్ అంచనా వేశారు. ఈ నిర్ణయం తీసుకున్నందుకు మ్యాచ్ తర్వాత ప్యాట్ కమిన్స్ కూడా చింతిస్తాడని ఆయన స్పష్టం చేశారు. ఒకవేళ టాస్ గెలిస్తే ప్యాట్ కమిన్స్ ఫీల్డింగ్ తీసుకునే అవకాశం ఉందని సోషల్ మీడియాలో నెటిజన్‌లు అభిప్రాయ పడుతున్నారు. కాగా ఇప్పటికే భారత్, ఆస్ట్రేలియా జట్లు అహ్మదాబాద్ చేరుకుని ముమ్మరంగా ప్రాక్టీస్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆస్ట్రోట్రాక్ సీఈవో పునీత్ గుప్తా సంచలన ప్రకటన చేశారు. ఆస్ట్రేలియాతో జరిగే ప్రతిష్టాత్మక ÷నైల్ పోరులో భారత్ గెలవాలని తాను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. ఒకవేళ భారత్ గెలిస్తే తమ కంపెనీ వినియోగదారులకు రూ.100 కోట్లు పంపిణీ చేస్తానని ఆయన స్పష్టం చేశారు. కాగా 2011లో టీమిండియా ప్రపంచకప్ గెలిచిన సమయంలో తాను కాలేజీలో చదువుకుంటున్నానని.. తన జీవితంలో అత్యంత ఆనందక్షణాల్లో అదొకటి అని ఆస్ట్రోట్రాక్ సీఈవో పునీత్ గుప్తా అన్నారు. ఆ రోజు రాత్రంతా మ్యాచ్ గురించే మాట్లాడుకున్నామని.. మ్యాచ్‌లో మన జట్టు వ్యూహం గురించే చర్చించుకున్నామని ఆయన గుర్తుచేసుకున్నారు. మ్యాచ్ ముందు రోజు అయితే ఎవరు గెలుస్తారా అంటూ సరిగ్గా నిద్ర కూడా పోలేదన్నారు. అలాంటి ఆనందం మరోసారి దక్కాలని కోరుకుంటున్నానని పునీత్ పేర్కొన్నారు. అందుకే ఈసారి మన దేశం ప్రపంచకప్ గెలిస్తే ఆ ఆనందాన్ని తమ యూజర్లతో కలిసి పంచుకోవాలనే తాను రూ.100 కోట్లు పంపిణీ చేస్తానని ప్రకటించినట్లు పునీత్ వివరించారు. దేశ ప్రజలు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. పలు కంపెనీలు పెద్ద తెరలు ఏర్పాటు చేసి ప్రజలు మ్యాచ్ వీక్షించేందుకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నాయి.

## బీఆర్ఎస్‌తోనే తెలంగాణకు బంగారు భవిష్యత్తు

**(మొదటిపేజీ తరువాయి)**

ఓటేయాలని పిలుపునిచ్చారు. రుణమాఫీ నిధులు విడుదల కానివ్వకుండా ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి ఫిర్యాదు చేశారని విమర్శించారు. తెలంగాణ రాక ముందు పరిస్థితి ఎలా ఉండేది, ఇప్పుడు ఎలా ఉందో గమనించాలని కోరారు. పదేండ్ల సీఎం కేసీఆర్ పాలనలో పుష్కలమైన సాగునీటి వనరుల వల్ల రాష్ట్రంలో ధాన్యపు భాండాగారంగా మారిందని చెప్పారు. దేశంలో తెలంగాణను సీఎం కేసీఆర్ నంబర్ వన్‌గా తీర్చిదిద్దారని, గతంలో పనుల కోసం తెలంగాణ వాసులు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లేవారని, ఇప్పుడు పనుల కోసం ఇతర రాష్ట్రాల వాళ్లు తెలంగాణకు వలస వచ్చే పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. టీడీపీ, కాంగ్రెస్ హయాంలో బీడీ కార్మికులను కనీసం గుర్తించలేదని, దేశంలో ఎక్కడా లేని విధంగా బీడీ కార్మికులకు పెన్షన్లు ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని స్పష్టం చేశారు. కటాఫ్ డేట్‌తో సంబంధం లేకుండా ఎన్నికల తర్వాత బీడీ కార్మికులందరికీ రూ.5 వేల పెన్షన్ వస్తుందని తెలిపారు. సౌభాగ్య లక్ష్మీ పథకం కింద పేద మహిళలకు నెలకు రూ.3 వేల పెన్షన్ ఇవ్వాలని, రాష్ట్రంలో 93 లక్షల కుటుంబాలకు కేసీఆర్ రక్ష బీమా సౌకర్యం కల్పించాలని సీఎం కేసీఆర్ సంకల్పించారని వివరించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విపరీతంగా పెంచిన గ్యాస్ సిలిండర్‌ను సబ్సిడీ కింద రూ.400కే అందించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారని పేర్కొన్నారు. రైతు బీమా మొత్తం పెంపు, సన్న బియ్యం పంపిణీ గురించి వివరించారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇన్వెర్టర్లు, జనరేటర్లకు పని

**(మొదటిపేజీ తరువాయి)**

రెండువేల పెన్షన్ 5000 చేస్తా అంటున్నాడు. కేసీఆర్ వచ్చిన తర్వాత మంచినీళ్ల కష్టాలు తీరాయి. ప్రభుత్వ ఆస్పత్రిని కేసీఆర్ వచ్చిన తర్వాత అభివృద్ధి చేశారు. కేసీఆర్ కిట్ ఇచ్చి తల్లి బిడ్డను ఇంటికాడ దించారు. నిజామాబాద్‌లో మోకాలు చిప్ప ఆపరేషన్లు చేశారు. కరోనా వచ్చిన తర్వాత అందరినీ కడుపులో పెట్టి కాపాడుకున్నాం. కరోనా ఉన్నప్పుడు గణేష్ బిగాలా కాకుండా ఇంకా ఎవరు కనబడ్డారు. ఆస్పత్రిని బాగు చేయడానికి నాతో కొట్లాడి బాగు చేశాడు. నీ కష్టం వచ్చినప్పుడు ఎవరు నీ తరఫున నిలబడ్డాడు అనేది ఆలోచించాలి. దొడ్డు బియ్యం కాకుండా.. ఇప్పటినుంచి సన్నబియ్యమే ఇస్తున్నామన్నారు. మహిళల కోసం కళ్యాణలక్ష్మి, గృహలక్ష్మి కేసీఆర్ కిట్టు న్యూట్రిషన్ కిట్లు వచ్చాయి. ప్రస్తుతం సౌభాగ్య లక్ష్మి పథకం తెచ్చాడు.ఒక్క మంచి పని అన్న బీసేపీ నేతలు చేశారా.

# పదేళ్ల తెలంగాణ అభివృద్ధిపై చర్చించండి

### ఎవరికి ఓటేస్తే బాగుపడతమో ఆలోచన చేయాలి

### ఐదేళ్ల భవిష్యత్‌కు ఓటు వజ్రాయుధం లాంటిది

### చేర్యాల సభలో సిఎం కెసిఆర్ పిలుపు

**సిద్దిపేట,నవంబర్18 :** ఎన్నికల్లో ఆషామాషీగా, అలవోకగా.. చిన్నాయన చెప్పిండని.. బామ్మర్ది చెప్పిండని ఓటు వేయొద్దని.. సొంత విచక్షణతో ఓటుహక్కును వినియోగించాలని ముఖ్యమంత్రి కెసిఆర్ పిలుపునిచ్చారు. పదేళ్లకు ముందు తెలంగాణ..పదేళ్ల తరవాత తెలంగాణ ఎలా ఉందో గుర్తించి ఓటేయాలన్నారు. తెలంగాణ కోసం గత పదేళ్లుగా ఎంతో కృషి చేస్తున్నామని, దానిని తిరిగి నిలబెట్టాల్సిన బాధ్యత ప్రజలదేనని అన్నారు. జనగామ నియోజకవర్గంలోని చేర్యాలలో జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. '75 సంవత్సరాల స్వతంత్ర భారతావనిలో ప్రజాస్వామ్య పక్రియలో రావాల్సినంత పరిణితి రాలేదన్నారు. ఎక్కడైతే వచ్చిందో ఆ దేశాలు బ్రహ్మాండంగా దూసుకుపోతున్నాయి. మనదగ్గర ఎలక్షన్లు వచ్చినయంటే అన్నీ అబద్ధాలు, అభాండాలు, బద్నాంలు, బట్టకాల్చిమీదేసుడు, లొల్లులు, కొట్లాడుకునడు.. కత్తులుపట్టి పొడుసుడు ఇవన్నీ కళ్లారా చూశాం. అమెరికాలాంటి దేశాల్లో సభలు కూడా జరుగవ్. టీవీల్లోనే మాట్లాడుతరు. పార్టీ పాలసీ చెబుతరు. దానిపైనే ప్రజలు ఓటేస్తరు. ఆ పరిణితి కొంచెం కొంచెం వస్తున్నప్పటికీ ఇంకా రావాల్సిన అవసరం ఉంది. మన దేశంలో అది బాగా రావాలని మనసారా కోరుకుంటున్నానన్నారు.ఎన్నికల్లో పార్టీకొకరు నిలబడుతరు. ఎట్లయిన 30వ తారీఖున ఓట్లు పడుతయ్. 3 తారీఖున లెక్కబడుతరు. ఆడికి దుకాణం అయిపోతది. ఇది జనరల్‌గా మనకు తెలిసిన లెక్క. అసలు లెక్క అది కాదు. ఎన్నిక వస్తే ఏం జరగాలంటే.. నిలబడ్డ వ్యక్తి గుణం, గణం చూడాల్సిందే. ఎలాంటి వ్యక్తి ? ఏం చేస్తడో చూడాలి. ముఖ్యంగా అభ్యర్థుల వెనుక పార్టీల చరిత్రను చూడాలి. ఆ పార్టీల నడవడిక, దృక్పథాన్ని పరిశీలించాలి. రాష్ట్ర ఆర్థిక స్థితి గురించి వాళ్ల అవగాహన ఏంది. వాళ్లకు రాష్ట్రాన్ని అప్పగిస్తే ఎటు తీసుకుపోతరు? ఈ విషయంపై ప్రతి గ్రామంలో చర్చ జరిగితే అది నిజమైన ప్రజాస్వామ్యం. అప్పుడు తెలివితోని ఓటు వేసినట్లవుతుంది. తప్పకుండా తెలివికల్ల ప్రభుత్వం వస్తుందన్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు నేను చెప్పే నాలుగు మాటలను గ్రామాల్లో చర్చ పెట్టాలి. నిజానిజాలు తేల్చాలని కోరుతున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రజల దగ్గర ఉండే ఒకేఒక వజ్రాయుధం ఓటు. అది సామాన్యమైటువంటిది కాదు. ఆషామాషీగా అలవోకగా.. మా చిన్నాయన చెప్పిండు.. బామ్మర్ది చెప్పిండని ఓటు వేయాల్సింది కాదు. సొంత విచక్షణతో ఓటుహక్కును వినియోగించాలి. ఐదుసంవత్సరాలు రాష్ట్రం తలరాతను, తద్వారా మనందరి తలరాతను ఓటు మారుస్తుంది. చైతన్యం లేని ప్రజలను చైతన్యవంతం చేయాలి. చైతన్యం ఉన్న యువత వాస్తవాలపై చర్చ పెట్టాలి. అప్పుడు నిజమైన ప్రజాస్వామిక పరిణితి వచ్చే అవకాశం ఉంటుంది.

# బిజెపిలో కెసిఆర్ కోవర్టులు

తీసుకుంటామని, అరెస్టు చేస్తామని చెప్పిన బిజెపి మాట తప్పిందని అన్నారు. అయితే ఈ కారణంతోనే తాను బీజేపీలో చేరానని కానీ ఇప్పుడు బీజేపీ , బీఆర్ఎస్ ఒక్కటేనని తెలిపోవడంతో మళ్లీ కాంగ్రెస్ లోకి రాలేక తప్పలేదన్నారు. రెండు రోజుల కిందటి వరకూ బీజేపీలో ఉన్న ఆమె ఆమె.. రాజీనామా చేసి మల్లిఖార్జున్ ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం గాంధీ భవన్ లో మీడియాతో మాట్లారు. ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ లో చేరానని పాత మిత్రులను కలుసుకోవడం చాలా ఆనం దంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి కారణం బీజేపీ పెద్ద తప్పు చేయడమేన్నారు. ఉద్యమ నాయకురాలుగా , పార్లమెంట్ లో కొట్లాడిన తెలంగాణ నాయకురాలుగా ఉన్నానని.. రాష్ట్రమే ముఖ్యమని 25 సంవత్సరాలు పనిచేశానని గుర్తు చేశారు. కాంగ్రెస్ విడిచి బీజేపీ కి వెళ్ళడానికి కారణం.. కేసీఆర్ అవినీతిప రుడిని అరెస్టు చేసి చర్యలు తీసుకుంటా మని ఉద్యమకారులకు బీజేపీ అధిష్టానం మాట ఇచ్చిందన్నారు. కేసీఆర్ పై చర్యలు తీసుకుంటారన్న నమ్మకం తో బీజేపీ లో చేరామన్నారు. నెలలు ,సంవత్సరాలు గడిచిన కేసీఆర్ పై చర్యలు తీసుకోలేదన న్నారు.మోడీ ,అమిత్ షా, నడ్డా ని అడుగు తున్నానని ఆధారాలన్నీ ఉన్నప్పుడు ఎందు కు చర్యలు తీసుకోరని విజయశాంతి ప్రశ్ని ంచారు. తెలంగాణకి ఎప్పుడు వచ్చినా కేసీఆర్ అవినీతిపరుడు ,కుటుంబ పాలన అని విమర్శిస్తారన్నారు. కేసీఆర్ అవినీతి పై ఆధారాలతో సహా వారి దగ్గర ఉన్నా యని.. ఏటీఎం ,



కుటుంబ పాలన ,దొంగ అని వచ్చి చెప్తారని కానీ ఎందుకు చర్యలు తీసుకోరని విజయశాంతి ప్రశ్నించారు.

# నిధులను దుర్వినియోగం చేస్తున్న సిఎం కెసిఆర్

## బిజెపితోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

## ఎన్నికల హామీలు అమలు చేయడంలో కెసిఆర్ విఫలం : అమిత్‌షా



**గద్వాల:నవంబర్18 :** జోగులాంబ శక్తి పీఠం కోసం మోదీ సర్కార్ 70 కోట్లు ఇస్తే కేసీఆర్ ప్రభుత్వం ఆ నిధులను ఖర్చు చేయలేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. శనివారం అమిత్ షా గద్వాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ..“కేసీఆర్ ఇచ్చిన హామీలు ఏవి నెరవేర్చలేదు. గుర్రం గడ్డ వంతెన, గట్టులిఫ్ట్, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయలేదు.వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చే అంశం కేసీఆర్ కేంద్రం దృష్టికి తీసుకు రాలేదు. బీజేపీ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తక్షణమే అమలు చేస్తాం. 52 శాతం బీసీ ఓటర్లు 130 కులాలున్న బీసీలను కేసీఆర్ ప్రభుత్వం విస్మరిస్తోంది. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బీసీని సీఎం చేస్తాం. బీసీలకు బడ్జెట్‌లో బీజేపీ ప్రభుత్వం 3,300 కేటాయిస్తే.. కేసీఆర్ 77 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. టీఎస్పీఎస్సీ పరీక్షల రద్దు, పేపర్ లీక్‌లతో నిరుద్యోగ యువత తీవ్రంగా నష్టపోయారు. ప్రవల్లిక ఆత్మహత్యకు ప్రభుత్వమే కారణం. బీజేపీ ప్రభుత్వం ఏర్పడగానే రెండున్నర లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. తెలంగాణ విమోచన దినోత్సవం జరుపుతాం. ముస్లిం మతపర రిజర్వేషన్లు రద్దు చేస్తాం. దేశంలో, రాష్ట్రంలో 2జీ, 3జీ, 4జీ కుటుంబ పాలన నడుస్తోంది. 2జీ కేసీఆర్ – కేటీఆర్, 3జీ ఓవైసీ మూడు తరాలు, 4జీ గాంధీ 4 తరాలు దేశాన్ని, రాష్ట్రాన్ని ఎలాయి. తెలంగాణలో బీఆర్ఎస్‌కు విముక్తి కల్పించండి. రాష్ట్రంలో బీఆర్ఎస్ అవినీతి మయంగా మారింది. కాంగ్రెస్ పార్టీ అయోధ్యలో రామ మందిర నిర్మాణాన్ని 70ఏళ్లు నాన్చింది. జనవరి 22వ తేదీన అయోధ్య రామ మందిర ప్రతిష్ఠ జరగనుంది. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే ప్రజలందరికీ అయోధ్య దర్శనం ఉచితంగా కల్పిస్తాం” అని అమిత్ షా స్పష్టం చేశారు.

# అహంకారంకు, ఆత్మభిమానానికి మధ్య ఇప్పుడు పోటీ : తుమ్మల



**ఖమ్మం జిల్లా,నవంబర్18 :** జల శక్తి ముందు వందల కోట్లు లెక్క కాదని ఖమ్మం కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం పెనుబల్లి మండలం కుప్పెనకుంట్లలో కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో తుమ్మల పాల్గొని మాట్లాడుతూ..“చారిత్రక ఘట్టం సత్తుపల్లితో మొదలవుతుంది. సొంతంగా ఖర్చు పెట్టి అభ్యర్థులను గెలిపించే ఓటర్లు ఉన్న ఏకైక నియోజకవర్గం సత్తుపల్లి మాత్రమే. నేను, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వేర్వేరు కాదు ఒక్కటే. అహంకారంకు, ఆత్మభిమానానికి మధ్య ఇప్పుడు పోటీ జరుగుతుంది. ప్రజల కోసం చిత్తశుద్ధితో యజ్ఞంలా రాజకీయం చేశా. సీతారామ ఇస్తానంటేనే బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేరాను. నా చిన్నప్పుడే దివంగత నేత నందమూరి తారక రామారావు నాకు మంత్రి పదవి ఇచ్చారు. నాకు మంత్రి పదవి అవసరం లేదు.. మంత్రి పదవి కోసం నేను కాంగ్రెస్ పార్టీలో చేరలేదు. ముఖ్య మంత్రులు ఉన్న నియోజకవర్గాలతో పోలిస్తే సత్తుపల్లి నెంబర్ వన్. 80, 90 ఏళ్లలో కూడా కాంగ్రెస్ పార్టీ జెండాను మోసేందుకు వస్తున్నారు. సత్తుపల్లి అభ్యర్థి మట్టా రాగమయిని గెలిపిస్తే మేం గెలిచినంత సంతోష పడతాం. ప్రజల శక్తి ముందు వందల కోట్లు లెక్క కాదు. పది రోజులు మీరు కష్టపడాలి.. ఆ తర్వాత మేం కష్టపడతాం. ప్రజా అభిమానంతో 40 ఏళ్లుగా ప్రజల ముందు ఉంటున్నాను. డిసెంబర్ 9వ తేదీన కాంగ్రెస్ పార్టీ ఏర్పడుతుంది. దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరిస్తాం” అని తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# కాంగ్రెస్ ఎక్కడ ఉంటే అక్కడ ఉగ్రవాదం

## నేరాల్లో రాజస్థాన్‌కు అగ్రస్థానం

## ప్రధాని నరేంద్ర మోదీ విమర్శలు



**భరత్‌పుర్,నవంబర్18 :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ ఉంటుందో అక్కడ.. ఉగ్రవాదం, మహిళలపై దౌర్జన్యాలు, పేట్రేగిపోతాయని ప్రధాని నరేంద్ర మోదీ మండిపడ్డారు. రాజస్థాన్‌లోని భరత్‌పుర్‌లో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని పాల్గొన్నారు. బుజ్జగింపు విధానాలతో కాంగ్రెస్ పార్టీ.. సంఘ వ్యతిరేక శక్తులను పెంచిపోషించి రాజస్థాన్‌ను నేరాలు, అల్లర్లలో దేశంలోనే అగ్రస్థానానికి పంపిందని ఆరోపించారు. మహిళలు తప్పుడు అత్యాచారం కేసులు పెడతారని సీఎం అశోక్ గహ్లోత్ అన్నారనీ.. అలాంటి వారు మహిళలను కాపాడతారా అని మోదీ ప్రశ్నించారు. రాజస్థాన్ అంటే పురుషుల భూమి కాబట్టి అత్యాచారాలు తప్పక జరుగుతాయని కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యలను ప్రధాని గుర్తు చేశారు. రాష్ట్రంలో ప్రతీ పండగ సమయంలో అల్లర్లు, రాళ్ల దాడులు జరుగుతున్నాయని మోదీ ఆరోపించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడటం, మహిళలకు సురక్షిత వాతావరణాన్ని కల్పించడం.. “మోదీ ఇచ్చే గ్యారెంటీల”ని ప్రధాని స్పష్టం చేశారు. మహిళల నమ్మకాన్ని కాంగ్రెస్ వమ్ము చేసిందని.. ఇటువంటి కారణాల వల్లే సీఎం అశోక్ గహ్లోత్‌కు ఓట్లు పడవని చెప్పారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ‘మాంత్రికుడి (సీఎం గహ్లోత్)’కి ఓట్లు వేయొద్దని ప్రజలు నిర్ణయించుకున్నారని వ్యాఖ్యానించారు. దీంతో డిసెంబరు 3న రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మాయమైపోతుందని అన్నారు. రాళ్లదాడులు, కర్ఫ్యూలు రాజస్థా న్‌లో నిత్యకృత్యంగా మారాయి. కాంగ్రెస్ ఎక్కడెక్కడ గెలుపొందుతుందో అక్కడక్కడ ఉగ్రవాదులు, నేరగాళ్లు ఉంటారు. కాంగ్రెస్‌కు బుజ్జగింపులే సర్వస్వం. దాని కోసం ఎంతకైనా దిగజారుతుంది. ఒకవైపు భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఎదుగుతోంది. మరోవైపు గత ఐదేళ్లలో రాజస్థాన్.. అవినీతి, అల్లర్లు, నేరాల్లో మొదటి స్థానంలో నిలిచింది. కాంగ్రెస్ పార్టీ తన బుజ్జగింపు విధానాలతో నేరస్థులకు స్వేచ్ఛనిస్తోంది. ఇందుకోసం ప్రజల ప్రాణాలను పణంగా పెట్టేందుకూ వెనుకాడదని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న చోట అవినీతి, దోపిడీ.. బీజేపీ పాలనలో అభివృద్ధి జరుగుతోందన్నారు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా. రాజస్థాన్‌లోని జోధ్‌పుర్‌లో ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న నడ్డా.. కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. రాజస్థాన్‌ను అవినీతి, మహిళలపై వేధింపులలో అగ్రస్థానంలో నిలబెట్టారని ఆరోపించారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మహిళలు, రైతులకు న్యాయం చేస్తామని చెప్పారు. గహ్లోత్? ఐదేళ్లు రాష్ట్రాన్ని పాలించకుండా.. ముఖ్యమంత్రి కుర్చీని కాపాడుకునే పనిలోనే పడ్డారని తెలిపారు.

# పది బిల్లులను తమిళనాడు అసెంబ్లీ మరోసారి ఆమోదం

**తమిళనాడు,నవంబర్18 :** గవర్నర్ వెనక్కి పంపిన బిల్లులపై కీలక నిర్ణయం తీసుకుంది తమిళనాడు ప్రభుత్వం. వెనక్కి పంపిన పది బిల్లులను తమిళనాడు శాసనసభ శనివారం మళ్లీ ఆమోదించి.. తిరిగి గవర్నర్ వద్దకు పంపించింది. బిల్లుల ఆమోదం విషయంలో గవర్నర్ ఆర్ఎన్ రవి డ్రామాలు ఆడుతున్నారని తమిళనాడు సీఎం స్టాలిన్ విమర్శించారు. సుప్రీం కోర్టు జోక్యంతో రవి వెనక్కి పంపిన పది బిల్లులను తమిళనాడు శాసనసభ శనివారం మళ్లీ ఆమోదించింది. దీంతో మరోసారి ఆ బిల్లులు గవర్నర్? వద్దకు వెళ్లనున్నాయి. ఈ బిల్లులను మళ్లీ ఆమోదించేందుకు అసెంబ్లీ శనివారం ప్రత్యేకంగా సమావేశమైంది. ఎలాంటి కారణాలు చెప్పకుండా గవర్నర్ వెనక్కి పంపిన బిల్లులను తిరిగి ఆమోదం కోసం ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఆమోదిస్తూ సభ నిర్ణయం తీసుకుంది. ఈ సమయంలో ప్రతిపక్ష పార్టీలు అన్నాడీఎంకే, బీజేపీ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు. గతంలో సభ ఆమోదం పొందిన 10 బిల్లులను గవర్నర్?.. నవంబర్? 13న తిరిగి వెనక్కి పంపిచారు. బీజేపీయేతర రాష్ట్రాలను కేంద్రం కావాలనే టార్గెట్ చేస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఒకవేళ బిల్లుల విషయంలో ఏమైనా అనుమానాలు ఉంటే ప్రభుత్వం నుంచి వివరణను కోరవచ్చు. గతంలో కూడా ఇటువంటి జరిగాయి. అలాంటివి ఏమి చేయకుండా అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను వెనక్కి తిరిగి పంపడం రాష్ట్ర అసెంబ్లీని గవర్నర్ అవమానించటమే తప్ప మరొకటి లేదు. గవర్నర్.. రాష్ట్ర ప్రజలకు, ప్రజాస్వామ్యానికి, చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.

# కమీషన్ల కేసీఆర్..



- నల్గొండ విజయ సంకల్ప సభలో అమిత్? షా
- నిధులను దుర్వినియోగం చేస్తున్న సిఎం కేసీఆర్
- బిజెపితోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిసాధ్యం
- ఎన్నికల హామీలు అమలు చేయడంలో కేసీఆర్ విఫలం
- కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**నల్గొండ/గద్వాల:నవంబర్18 :** బీజేపీకి మీరు వేసే ఓటు తెలంగాణ.. దేశ భవిష్యత్తును మారుస్తుందని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి పేర్కొన్నారు. అవినీతితో నిండిన కారును మోదీ సంక్షేమ గ్యారేజీలో పడేసే సమయం వచ్చిందని వ్యాఖ్యానించారు. కమీషన్ల కేసీఆర్ ప్రభుత్వాన్ని కూల్చాల్సిన సమయం ఇదేనని స్పష్టం చేశారు. నల్గొండలో ఏర్పాటు చేసిన బీజేపీ సకల జనుల విజయ సంకల్ప సభలో పాల్గొన్న ఆయన.. బీఆర్?ఎస్? లక్ష్యంగా విరుచుకుపడ్డారు. స్మార్ట్ సిటీ కింద నల్గొండ అభివృద్ధికి మోదీ సర్కార్ రూ.400 కోట్లు ఇచ్చిందని అమిత్? షా తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను కేసీఆర్ దుర్వినియోగం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్?ఎస్? రెండూ కుటుంబ పార్టీలే అని విమర్శించారు. తమ వారసులను పదవుల్లో కూర్చోబెట్టడమే ఆ పార్టీల లక్ష్యమని ధ్వజమెత్తారు. ఈ క్రమంలోనే భారతీయ జనతా పార్టీ గెలిస్తే.. సీఎం అయ్యేది తమ వారసులు కాదని.. బీసీ నేత ముఖ్యమంత్రి అవుతారని పునరుద్ఘాటించారు. మిషన్ భగీరథ పేరుతో బీఆర్?ఎస్? నేతలు రూ.వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని అమిత్? షా ఆరోపించారు. మియాపూర్ భూ కుంభకోణంలో వేల కోట్లు దోచుకున్నారని ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టులో వేల కోట్ల



కమీషన్లు తీసుకున్నారని.. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రాగానే కేసీఆర్ అవినీతిపై విచారణ జరిపిస్తామని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి కావాలంటే.. డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలని స్పష్టం చేశారు. బీజేపీకి మీరు వేసే ఓటు తెలంగాణ.. దేశ భవిష్యత్‌ను మారుస్తుంది. అవినీతితో నిండిన కారును మోదీ సంక్షేమ గ్యారేజీలో పడేసే సమయం వచ్చింది. కమీషన్ల కేసీఆర్ ప్రభుత్వాన్ని కూల్చాల్సిన సమయం ఇదే. కాంగ్రెస్, బీఆర్?ఎస్? రెండు కూడా కుటుంబ పార్టీలే. తమ వారసులను పదవుల్లో కూర్చోబెట్టడమే కుటుంబ పార్టీల లక్ష్యం. భారతీయ జనతా పార్టీ గెలిస్తే.. సీఎం అయ్యేది మా వారసులు కాదు. బీసీ నేత ముఖ్యమంత్రి అవుతారు. తెలంగాణ అభివృద్ధి కావాలంటే డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలని అన్నారు. జోగులాంబ శక్తి పీఠం కోసం మోదీ సర్కార్ 70 కోట్లు ఇస్తే కేసీఆర్ ప్రభుత్వం ఆ నిధులను ఖర్చు చేయలేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. శనివారం అమిత్ షా గద్వాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ..“కేసీఆర్ ఇచ్చిన హామీలు ఏవి నెరవేర్చలేదు. గుర్రం గడ్డ వంతెన, గట్టులిఫ్ట్, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయలేదు.వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చే అంశం కేసీఆర్ కేంద్రం దృష్టికి తీసుకు రాలేదు. బీజేపీ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తక్షణమే అమలు చేస్తాం. 52 శాతం బీసీ ఓటర్లు 130 కులాలున్న బీసీలను కేసీఆర్ ప్రభుత్వం విస్మరిస్తోంది. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బీసీని సీఎం చేస్తాం. బీసీలకు బడ్జెట్‌లో బీజేపీ ప్రభుత్వం 3,300 కేటాయిస్తే.. కేసీఆర్ 77 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. టీఎస్పీఎస్సీ పరీక్షల రద్దు, పేపర్ లీక్‌లతో నిరుద్యోగ యువత తీవ్రంగా నష్టపోయారు. ప్రవల్లిక ఆత్మహత్యకు ప్రభుత్వమే కారణం. బీజేపీ ప్రభుత్వం ఏర్పడగానే రెండున్నర లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. తెలంగాణ విమోచన దినోత్సవం జరుపుతాం. ముస్లిం మతపర రిజర్వేషన్లు రద్దు చేస్తాం. దేశంలో, రాష్ట్రంలో 2జీ, 3జీ, 4జీ కుటుంబ పాలన నడుస్తోంది. 2జీ కేసీఆర్ – కేటీఆర్, 3జీ ఓవైసీ మూడు తరాలు, 4జీ గాంధీ 4 తరాలు దేశాన్ని, రాష్ట్రాన్ని ఎలాయి. తెలంగాణలో బీఆర్ఎస్‌కు విముక్తి కల్పించండి. రాష్ట్రంలో బీఆర్ఎస్ అవినీతి మయంగా మారింది. కాంగ్రెస్ పార్టీ అయోధ్యలో రామ మందిర నిర్మాణాన్ని 70ఏళ్లు నాన్చింది. జనవరి 22వ తేదీన అయోధ్య రామ మందిర ప్రతిష్ఠ జరగనుంది. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే ప్రజలందరికీ అయోధ్య దర్శనం ఉచితంగా కల్పిస్తాం” అని అమిత్ షా స్పష్టం చేశారు.

# ముధోల్ నియోజకవర్గంలో బీజేపీని గెలిపించండి

- ముధోల్ లో దత్తత తీసుకుంటాను
- బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం వేర్వేరు కాదు
- మరోసారి అధికారంలోకి వస్తే ప్రజల బతుకులు దుర్భరమే
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్



**హైదరాబాద్,నవంబర్18 :** రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం వేర్వేరు కాదని.. అవన్నీ ఒకటేననీ.. ఆ కూటమి తెలంగాణలో మరో సారి అధికారంలోకి వస్తే ప్రజల బతుకులు దుర్భరమవుతాయని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ఆరోపించారు.ముధోల్ నియోజకవర్గంలో బీజేపీను గెలిపిస్తే.. దత్తత తీసుకుంటానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే అవినీతికి పాల్పడుతుందని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో అవినీతి ఎక్కువ అయిపోయిందని అన్నారు. నిర్మల్ జిల్లాలోని భైంసా పట్టణంలో బీజేపీ నాయకులు ఏర్పాటు చేసిన బహిరంగ సభలో బండి సంజయ్ పాల్గొన్నారు. స్థానిక అభ్యర్థిని గెలిపించాలని ప్రజలను కోరారు. యువతకు ఆవేశం ఉండాలని.. ఓటును ఆలోచించి వేయాలని సూచించారు. బీజేపీ భైంసాను మైసాగా మార్చే ప్రయత్నం చేస్తుంటే, కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం కలిసి మతవిద్వేశాలు రెచ్చగొడుతూ తెలంగాణ రాష్ట్రాన్నే భైంసా ప్రాంతంగా మార్చాలని కుట్ర చేస్తున్నాయని బండి సంజయ్ ఆరోపించారు. ముధోల్?కు రైల్వే లైన్ తీసుకువస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేసిన నగదు మొత్తం కేంద్ర ప్రభుత్వ నిధులతోనేనని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుటుంబ పాలనను ప్రోత్సహిస్తున్నాయని.. బీజేపీ దానికి వ్యతిరేకమని తెలిపారు. రాష్ట్రంలో అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని మళ్లీ గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం ప్రధాని మోదీ మద్దతు ప్రకటించారని తెలిపారు. రాష్ట్రంలో బీజేపీకు పెరుగుతున్న ఆదరణ చూసి బీఆర్ఎస్ భయపడుతోందని పేర్కొన్నారు. ప్రజల పక్షాన పోరాటం చేసినందుకు తనని జైల్లో ఉంచారని గుర్తు చేశారు. కేసీఆర్ కుటుంబం వల్ల తెలంగాణ రాలేదని.. ప్రజలందరి పోరాటం వల్ల వచ్చిందని వెల్లడించారు. సీఎం కేసీఆర్ రూ.5 లక్షల కోట్లు అప్పులు చేశారని.. తల ఒక్కరి మీద సుమారు రూ.లక్షా ఇరవై వేలు అప్పు పెట్టారని బండి సంజయ్ అన్నారు. కేంద్రం నిధులు ఇస్తే.. ప్రచారం మాత్రం సీఎం కేసీఆర్ చేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ 9 ఏళ్లల్లో అభివృద్ధి పనులు చేశామని కేసీఆర్ ఎక్కడైనా చెప్పారా అని నిలదీశారు. కేసీఆర్ చెప్పుకునేందుకు ఏమీ లేక కేవలం విపక్షాలను తిడుతున్నారని ధ్వజమెత్తారు. నిరుద్యోగుల విషయంలో కేసీఆర్ అన్యాయం చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పరిస్థితి ఖతం అయిందని చెప్పారు. ముధోల్ నియోజకవర్గంలో బీజేపీను గెలిపిస్తే.. దత్తత తీసుకుంటానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే అవినీతి చేస్తారు. ముధోల్ నియోజకవర్గంలో బీజేపీని గెలిపించండి... దత్తత తీసుకుంటాను. ప్రజల పక్షాన పోరాటం చేసినందుకు నన్ను జైల్లో ఉంచారు. కేసీఆర్ కుటుంబం వల్ల తెలంగాణ రాలేదు.. ప్రజలందరి పోరాటం వల్ల వచ్చిందని అన్నారు. కర్ణాటకలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చలేదని బండి సంజయ్ ఆరోపించారు. కాంగ్రెస్‌కు ఆరు స్కీమ్‌లు, అరడజను ముఖ్యమంత్రులు ఉన్నారని ఎద్దేవా చేశారు. ఆ పార్టీలో గెలిచిన ఎమ్మెల్యేలు బీఆర్ఎస్?లోకి వెళ్లిపోతారాని.. అలా వెళ్లకుండా ఉండగలరా అని ప్రశ్నించారు. దీనివల్ల కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేసినా వృథా అవుతుందని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మళ్లీ అవినీతి పెరుగుపోతుందని మండిపడ్డారు.

# ఎన్నికల ఓటింగ్‌శాతం పెంచడమే లక్ష్యం..

## అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్న చేస్తున్న ఎన్నికల కమిషన్

## పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి సర్వం సిద్ధం

**హైదరాబాద్,నవంబర్18 :** రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల కమిషన్ అన్ని ఏర్పాట్లను చేస్తుంది. ఎన్నికల ఓటింగ్ శాతం పెంచడమే లక్ష్యంగా.. ఓటర్లకు మరిన్ని సదుపాయాలను కల్పిస్తుంది. ఈ క్రమంలో పోస్టల్ బ్యాలెట్, హెూం ఓటింగ్, ఈవీఎం కేటాయింపు వంటి పనుల్లో నిమగ్నమైంది. ఇందులో భాగంగా పోస్టల్ బ్యాలెట్, హెూం ఓటింగ్ కోసం వచ్చిన దరఖాస్తుల్లో సగం మాత్రమే ఆమోదం అయ్యాయని ఎన్నికల సంఘం తెలిపింది. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల్లో ఇంటి నుంచి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు 28,057 మందికి అనుమతించినట్లు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. 80 ఏళ్లు దాటిన వృద్ధులతో పాటు గుర్తింపు పొందిన జర్నలిస్టులు, ఎన్నికల విధుల్లో ఉన్న భద్రతా సిబ్బంది, ఎన్నికల విధుల్లో ఉండే ఉద్యోగులు, దివ్యాంగులు తదితరులకు కలిపి మొత్తం 13 విభాగాల వారికి పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని ఈసీ కల్పించింది. 44,097 మంది 12డీ ఫారం ద్వారా దరఖాస్తు చేసినప్పటికీ వాటిని పరిశీలించి 28,057 మందిని అర్హులుగా గుర్తించారు. వీరిలో అత్యధికంగా సిద్ధిపేటలో 752 మంది ఉండగా, 36 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 100 లోపు మంది ఉన్నారు. నవంబర్ 30న పోలింగ్ ఉండటంతో అంతకు ముందుగానే వీరు ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించనున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్ ఉపసంహరణ గడువు ముగియటం.. పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ఖరారు కావడంతో అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు ఫారం 7ఏలు సిద్ధం చేసినట్లు డిప్యూటీ సీఈఓ సత్యవాణి తెలిపారు. అందుకు అనుగుణంగా ఇంటి నుంచి ఓటు హక్కు వినియోగించుకునే వారి కోసం పోస్టల్ బ్యాలెట్ పత్రాలను సిద్ధం చేస్తున్నామని వివరించారు. శనివారం సాయంత్రం నాటికి ముద్రణ పూర్తవుతుందని.. గురువారం సాయంత్రం నుంచి చంచల్‌గూడ ప్రభుత్వ ముద్రణాలయంలో ప్రింటింగ్ ప్రారంభమైనట్లు సత్యవాణి తెలిపారు. సీఈవో వికాస్‌రాజ్, పోలీసు ఉన్నతాధికారులు ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారు. వృద్ధులు, దివ్యాంగులతో పాటు ఈసీ కేటాయించిన 13 విభాగాల వారు ఇంటి నుంచి ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. అర్హులకు ముందస్తుగానే సమాచారం అందజేసి పోస్టల్ బ్యాలెట్ ద్వారా వారు ఓటు హక్కు వినియోగించుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. పెరిగిన ఓటర్లకు అనుగుణంగా 299 అదనపు పోలింగ్ కేంద్రాలకు కేంద్రం ఎన్నికల సంఘం అనుమతి ఇచ్చిందని.. దీంతో రాష్ట్రంలో మొత్తం పోలింగ్ కేంద్రాల సంఖ్య 35,655కు చేరుకొందని ఎన్నికల సంఘం డిప్యూటీ సీఈవో సత్యవాణి వివరించారు. ఎన్నికల సమయంలో విధుల్లో పాల్గొనే పోలింగ్ అధికారులు, ప్రిసైడింగ్ అధికారులు, పోలీసులు, ఇతర సిబ్బంది చాలా కీలకం. వారిలో చాలా మందికి సొంత ప్రాంతంలో ఎన్నికల విధులు నిర్వహించే అవకాశం ఉండదు. దీంతో వారు తమ ఓటుహక్కు వినియోగించుకోవడం సాధ్యం కాదు. కాబట్టి వారి సౌలభ్యం కోసం కేంద్ర ఎన్నికల సంఘంపోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పిస్తుంది. తమ నియోజకవర్గానికి సంబంధించిన బ్యాలెట్?ను తీసుకొని ఓటు వేసి పోస్టులో పంపాల్సి ఉంటుంది.

# తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతోంది

## ఏపీ పీసీసీ చీఫ్ గిడుగు రుద్రరాజు

**అమరావతి,నవంబర్18 :** ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ప్రచారంలో ఏపీ, మహారాష్ట్ర కాంగ్రెస్ ముఖ్య నేతలు పాల్గొన్నారు. భట్టి విక్రమార్క ప్రచారంలో ఏపీ పీసీసీ చీఫ్ గిడుగు రుద్రరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతోందని ఏపీ పీసీసీ చీఫ్ గిడుగు రుద్రరాజు తెలిపారు. ఏపీ బోర్డర్ నియోజకవర్గం కాబట్టి మేం మధిరలో ప్రచారానికి వచ్చామన్నారు. వివిధ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని చెప్పారు. తెలంగాణ సీఎం కేసీఆర్ క్రెడిబులిటీ కోల్పోయారని.. ఇంటికో ఉద్యోగం అని హామీ ఇచ్చిన కేసీఆర్.. తన ఇంటిలో ఉన్న వారికే ఉద్యోగాలిచ్చుకున్నారని విమర్శించారు. కీలక పదవులు కేసీఆర్ ఇంట్లోనే ఉన్నాయన్నారు. కేసీఆర్ ఇక పేలని తుపాకినే.. తెలంగాణ ప్రజలు మార్పును కోరుకుంటున్నారన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ.. కేసీఆర్ కుటుంబ సభ్యులు అవినీతికి పాల్పడ్డారని ఏఐసీసీ అబ్జర్వర్, మహారాష్ట్ర మాజీ మంత్రి గౌడ పేర్కొన్నారు. ప్రజల్లో ఉండే నేతలకే కాంగ్రెస్ టిక్కెట్లు కేటాయించిందన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ మంచి జోష్ లో ఉందని ఏపీ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ అన్నారు. మహిళలు కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో ఉన్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావాలని ప్రజలు చాలా బలంగా కోరుకుంటున్నారని పద్మశ్రీ చెప్పారు.

# పర్యాటకాభివృద్ధి సంస్థ ఎండీ సస్పెండ్

## ఫిర్యాదు ఆధారంగా ఈసీ చర్యలు

**హైదరాబాద్,నవంబర్18 :** రాష్ట్రంలో పక్కా ప్రణాళికతో.. పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిఁచేలా.. కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు ముమ్మరం చేస్తోంది. ఇందులో భాగంగా ఎన్నికల పవర్తనా నియామళి అతిక్రమణపై వచ్చిన ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటోంది. తాజాగా తెలంగాణ పర్యాటకాభివృద్ధి సంస్థ ఎండీపై.. వచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఈసీ ఆయన్ను సస్పెండ్ చేసింది. ఎండీకి ఓఎస్డీగా పనిచేస్తున్న విశ్రాంత అధికారి సత్యనారాయణపై కూడా చర్యలు తీసుకున్నారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మంత్రి శ్రీనివాస్ గౌడ్ అక్టోబర్ 15, 16 తేదీల్లో తిరుమల వెళ్లారు. మంత్రితో పాటు టూరిజం కార్పొరేషన్ ఎండీ మనోహర్ రావు, ఆయనకు ఓఎస్డీగా పనిచేస్తున్న సత్యనారాయణ కూడా తిరుమలలో కనిపించారు. ఇరువురిపై వచ్చిన ఫిర్యాదు ఆధారంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి.. సీఈసీకి నివేదిక పంపారు. ఆ నివేదిక ఆధారంగా కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంది. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉండగా.. ఇద్దరు అధికారులు నిబంధనలను ఉల్లంఘించినట్లు గుర్తించింది. ఇద్దరు అధికారుల ఉల్లంఘనపై వివరణ ఇవ్వాలని పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శిని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. మొత్తం వ్యవహారంపై తీసుకున్న చర్యలను ఈ నెల 19న మధ్యాహ్నం మూడు గంటల్లోపు నివేదించాలని స్పష్టం చేసింది. అంతే కాకుండా పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీగా ఉన్న మనోహర్‌రావుపై .. ఎంసీసీ నిబంధనల ఉల్లంఘన కింద శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ముఖ్య అధికారి వికాస్ రాజ్?కు లేఖ రాసింది. సీఈసీ లేఖ అందుకున్న వికాస్ రాజ్ మనోహర్ రావును సస్పెండ్ చేయడంతోపాటు ఆయన ఓఎస్డీగా పని చేస్తున్న సత్యనారాయణను విధుల నుంచి తప్పించారు. ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర మంత్రులకు.. ఎలాంటి ప్రొటోకాల్ నిబంధనలు వర్తించవని ఎన్నికల సంఘం పేర్కొంది. మంత్రులు జిల్లాలకు వచ్చిన సందర్భాల్లో అధికారులు స్వాగతం పలకడం లేదా వెళ్లి కలవడం, వారు వెళ్లేటప్పుడు వీడ్కోలు చెప్పడం ఎన్నికల ప్రవర్తనా నియమావళికి విరుద్ధమని తెలిపింది. అధికారులు ఎవరూ అలా వెళ్లి మంత్రులను కలవాల్సిన అవసరం లేదని ఈసీ స్పష్టం చేసింది. మరోవైపు శుక్రవారం రోజున మంత్రి సత్యవతి రాథోడ్‌పై పోలీసు కేసు నమోదైంది. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం కొంగరగిద్దలో బీఆర్ఎస్? అభ్యర్థి శంకర్‌నాయక్‌కు మద్దతుగా ఆమె ప్రచారం నిర్వహించారు. ఈ క్రమంలో కొంతమంది మహిళలు సత్యవతి రాథోడ్?కు మంగళహారతి ఇవ్వగా.. హారతి పళ్లెంలో రూ.4000 వేశారు. ఈ విషయాన్ని గమనించిన ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం.. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు సత్యవతి రాథోడ్ రూ.4,000 మహిళలకు ఇచ్చారంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు గూడూరు పోలీసులు మంత్రిపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.



# తెలంగాణలో దొరహంకారంపై చర్చ !

ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరవాత....తొమ్మిదన్నరేళ్ల కెసిఆర్ పాలన తరవాత మూడోమారు వస్తున్న అసెంబ్లీ ఎన్నికలు కావడంతో ఇప్పుడు అనేక అంశాలు ప్రచారంలో చర్చకు వస్తున్నాయి. అనేకానేక హామీలు..చేసిన అభివృద్ది.. బంగారు తెలంగాణ, ధరణి, కరెంట్ ఇలా ప్రచారంలో ఈ అంశాలు ఏ మేరకు ప్రభావితం చేస్తాయన్నది పక్కన పెడితే.. ఇవే ఇప్పుడు ప్రధాన ప్రచారాంశాలుగా మారాయి. కెసిఆర్ గడీల పాలన, నిరంకుశ పాలన, అవినీతి, కుటుంబ పాలన అన్నవి ఇప్పుడు ప్రధాన ప్రచారాంశాలుగా తెలంగాణ ఎన్నికల సమరంలో శరాల్లా దూసుకు వస్తున్నాయి. ఈ అంశాలపైనే విమర్శలు ఎక్కుపెడుతున్నారు. తెలంగాణ రక్తంలో ఆత్మాభిమానం అన్నది చాలా ఎక్కువపాళ్లు ఉంటుంది. దేన్నయినా సహిస్తారు కానీ.. ఆత్మాభిమానం దెబ్బతింటే సహించరు. తెలంగాణ ఉద్యమానికి అదే పునాది. అదే ఇప్పుడు ప్రధాన ప్రచారాంశంగా మారుతోంది. ఆత్మగౌరవ నినాదం ప్రధానంగా ముందుకు వస్తోంది. కెసిఆర్ ఎన్ని అభివృద్ది పనులు చేసినా ప్రజల్లో ఆత్మాభిమానం అన్నది చర్చగా మారింది. కుటుంబ పాలన, అహంకారం అన్నవి ప్రజల్లో చర్చగా మారాయి. కెసిఆర్ చేస్తున్న సంక్షేమపథకాలు ఆయన ఇంట్లోనుంచి డబ్బు ఖర్చు పెట్టి చేస్తున్నవి కాదు. దీనికితోడు అప్పలు తెచ్చి అభివృద్ది పేరుతో దుబారా చేస్తున్నారు. కాళేశ్వరం లక్ష్యం నెరవేరలేదు. ఇలా చెప్పుకుంటూ పోతే నిరుద్యోగుల సమస్య తీవ్రంగా ఉంది. ప్రత్యేక రాష్ట్రంలో తెలంగాణ ప్రజల కష్టాలు తీరకపోగా మరింత పెరిగినాయి. యువతకు ఉపాధి దొరకడం కష్టంగా మారింది. ప్రభుత్వం ఆధ్వర్యంలో విద్య నిర్లక్ష్యానికి గురికావడంతో స్కూళ్లు మూతపడ్డాయి. ఓ రకంగా చెప్పాలంటే మూతపడేశారు. విశ్వవిద్యాలయాలకు నిధులు లేవు. చదువు చెప్పే ఆచార్యులు లేరు. సర్కారు ప్రైవేటు విద్యను ప్రోత్సహిస్తున్నది. ప్రభుత్వ వైద్యం కూడా అధ్వానంగా మారి ప్రైవేటు ఆసుపత్రుల్లో దోపిడీ విపరీతంగా పెరిగింది. ప్రైవేట్ స్కూళ్లు కావచ్చు.. ఆస్పత్రులు కావచ్చు ..వాటి మీద సర్కారు నియంత్రణ లేదు. చెరువుల ఆక్రమణలు పెరిగాయి. మిషన్ కాకతీయ పేరు చెప్పి కోట్లు వృధా చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఛోటా మోటా లీడర్ల భూ ఆక్రమణలు, దందాలకు అంతే లేకుండా పోయింది. మిషన్ కాకతీయ అధికార పార్టీ ఎమ్మెల్యేలకు ఆదాయ వనరుగా మారగా భూకబ్జాలకు దగ్గర దారిగా మారింది. రియల్ ఎస్టేట్ మీద ప్రభుత్వ పెద్దల దృష్టి ఉండడంతో సామాన్యుల భూములు చేతులు మారుతున్నాయి. భూమిలేని పేదల సంఖ్య రాష్ట్రంలో పెరుగుతున్నది. భూమిని నమ్ముకున్న వారిని మోసం చేస్తున్న ఈ ప్రభుత్వం ఉమ్మడి ఆస్తులుగా భావించే భూములను ప్రైవేటు పరం చేస్తున్నది. మైనింగ్ పేరిట గుట్టలు నామరూపాలు లేకుండా పోతున్నాయి. ఉపాధి లేకపోవడంతో ముఖ్యంగా పట్టణాలకు వలసలు పెరిగాయి. ఇస్తాంబుల్, డల్లాస్ చేస్తానంటూ ఆర్భాటాలు ప్రకటించిన కెసిఆర్ వాటి మాట ఎత్తడం లేదు. బంగారు తెలంగాణ కేవలం నినాదంగానే మిగిలింది. ప్రభుత్వ పెద్దలు ఈ నినాదం చేస్తున్నపుడల్లా, సామాన్యులు ముక్కుమీద వేసేలసుకుని చూస్తున్నారు. ప్రత్యేక రాష్ట్రంలో మెరుగైన పాలన ఉంటుందని ప్రజలు ఆశించారు. అయినా నిరంతరం మభ్య పెట్టడమే లక్ష్యంగా పాలన సాగుతోంది తప్ప మార్పు కానరావడం లేదు. సరికదా కాంగ్రెస్ వస్తే అంతా ఆగం అవుతుందని కెసిఆర్ కుటుంబ ప్రచారంలో దుష్ప్రచారం చేస్తోంది. ప్రభుత్వ పనితీరు మెరుగుపరచడంలో, అవినీతికి దూరంగా ఉండడంలో కెసిఆర్ నాయకత్వం విఫలం అయ్యిందన్న ప్రచారం విపరీతంగా ఉంది. ఏటా దాదాపు 3 శాతం ప్రభుత్వ ఉద్యోగులు ఉద్యోగ విరమణ చేస్తున్నారు. అయినా కూడా ఉద్యోగాల భర్తీ జరగలేదు. కానీ లక్షన్నర ఉద్యోగాల భర్తీ చేశామని చెప్పుకుంటున్నారు. ఇలా కూడా గోబెల్స్ ప్రచారం చేయడం నిరుద్యోగ యువత జీర్ణించుకోలేక పోతున్నది. ఇకపోతే పబ్లిక్‌సర్వీస్ కమిషన్ వ్యవహారంలో డొంకతిరుగుడు సమాధానాలతో నిరుద్యోగులను నిండా ముంచారు. జిల్లాలు, మండలాలు, రెవెన్యూ డివిజన్లు పెరిగినా..ఒక సాధారణ పౌరుడికి కావాల్సిన సేవలు అందించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలం అయ్యింది. క్షేత్రస్థాయిలో గతంలో ఎప్పుడూ లేనంతగా అవినీతి పెరిగింది. లంచం లేనిదే ఏ పనీ కావడం లేదు. ధరణి పేరుతో ఇప్పుడు రైతులు జిల్లాలు లేదా రాజధానికి రావాల్సి వస్తున్నది. క్షేత్రస్థాయిలో పనిచేసేవారు లేరు, కనీసం చెప్పేవారు లేరు. తెలంగాణలో కొత్తగా 60 దాక మండలాలు ఏర్పడ్డాయి. మొత్తానికి ఇప్పుడు 620 వరకు ఉన్నాయి. కానీ, మండల ఆఫీసులకు భవనాలు లేవు. ఆఫీసులు ఉన్నా ఉద్యోగులు లేరు. ఉద్యోగులు ఉన్నా వారికి తగిన పని లేదు. పథకాల అమలు ఎమ్మెల్యేలే నిర్ణయిస్తుంటే ఇక ఉద్యోగులు చేసేది ఏమీ ఉండదు. కొత్తగా జిల్లాలు ఏర్పాటు అయినా జిల్లా స్థాయి అధికారులు అన్ని శాఖలలో లేరు. ప్రజలతో నేరుగా పని చేయాల్సిన రెవెన్యూ, వ్యవసాయం, విద్య, వైద్య శాఖల పరిస్థితి మరింత ఘోరంగా ఉన్నది. ఇదివరకు జిల్లా కలెక్టరు కేంద్రంగా ప్రభుత్వ పాలన ప్రజలకు అందుబాటులో ఉండేది. సామాన్యులకు ప్రభుత్వ ఆఫీసులు దూరం అయినాయి. పాలనలో పారదర్శకత లోపించింది. పథకాలలో లబ్ధిదారుల ఎంపికలో అనుసరించిన విధానాలు కూడా పారదర్శకం గా లేవు. ప్రజలకు దూరంగా తెలంగాణ ప్రభుత్వ పాలన ఉండడం అన్నది గతంలో ఎప్పుడూ జరగలేదు. ప్రజల ఆకాంక్షల మేరకు ప్రభుత్వ పాలన అందిస్తే ఇవన్నీ చర్చకు వచ్చేవి కావు. అందుకే కెసిఆర్ ఏం చేశారన్నదానికన్నా.. కెసిఆర్ పాలనలో అవినీతి, అహంకార పూరిత నిర్ణయాలే ప్రధాన చర్చనీయాంశంగా మారాయి. వీటినే కాంగ్రెస్ తమకు అనుకూలంగా మార్చుకుని ప్రచారంలో దూసుకుని పోతోంది.అయితే ప్రజలు ఎవరిని ఆదరిస్తారన్నది 30న జరిగే ఎన్నికల తరవాత వచ్చే ఫలితాలను బట్టి తెలుసుకోవచ్చు.

## స్త్రీ, పురుషులు ఇద్దరూ సమాజంలో సమానులే

### నవంబర్ 19...అంతర్జాతీయ పురుషుల దినోత్సవం


(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494

అంతర్జాతీయ పురుషుల దినోత్సవం ప్రతి సంవత్సరం నవంబరు 19 న అంతర్జాతీయా స్థాయిలో జరుపబడే ఉత్సవం. ఇది ఐక్య రాజ్య సమితి ఆమోదంతో మొదటగా ట్రినిడాడ్ , టొబాగోలో 1999 లో మొదట ప్రారంభించబడి, 70కి పైగా దేశాలు ఈ దినోత్సవాన్ని జరుపు కొంటు న్నాయి.1960 ల నుండే రష్యాలో పురుషుల దినోత్సవ ప్రతిపాదన ఉంది. 60వ దశకం నుండి 90వ దశకం వరకూ అసమానత పై అనేక చర్చలు చోటు చేసుకున్నాయి. పాశ్చాత్య దేశాలలో పురుషులు, వారి హక్కులు, అవసరాలు, ఆరోగ్యం, సుఖ సంతోషాల గురించిన ఆలోచన తొంభయవ దశకంలోనే ప్రారంభమైనది. స్త్రీ ఆకాంక్షల ప్రకారం పురుషులు రెక్కలు ముక్కలు చేసు కొంటున్ననూ వారి కృషిని గుర్తించటానికి ఒక్క రోజు కూడా లేదు అని, అప్పటికే అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుప బడుతుండటం పితృ దినోత్సవం జరుపుబడు తున్ననూ, పురుషుల కంటూ ఒక దినోత్సవం లేకపోవటం, ఈ దినోత్సవ ఆలోచన కు దారి తీశాయి. 7 ఫిబ్రవరి 1992న ఇదే ఆలోచనను అమ లులోకి తెచ్చారు. పురుషులే కాక స్త్రీలు సైతం ఒక చిన్న సమూహంగా ఏర్పడి మొట్ట మొదటి అంతర్జా తీయ పురుషుల దినోత్సవాన్ని జరిపారు. 1991-92 సమయంలో థామస్ అంత ర్జాతీయ పురుషుల దినోత్సవం పై ఒక పుస్తకాన్ని కూడా రచించారు.1994లో మాల్టాలో 7 ఫిబ్రవరిలో అంతర్జాతీయ పురుషుల దినోత్సవం తొలిసారిగా నిర్వహించ బడింది. వైవాహిక జీవితంలో ఒడిదుడుకులు ఎదుర్కొంటూన్న పురుష లెవరూ విదేశాలకు వెళ్ళకుండా అక్కడి చట్టాలుండేవి. కోర్టులో కేసులు విచారణ దశలో ఉన్ననూ, భర్తను కారాగారంలోనే ఉంచేవారు. అతి సుదీర్ఘంగా ఈ దినోత్సవాన్ని జరుపుతూ వస్తోన్న దేశాలలో మాల్టానే మొదట నిలచింది. 2009 లో అక్కడి పురుషుల హక్కుల సంఘాలు మిగతా దేశాలోలాగానే 19 నవంబరుకు ఈ దినోత్సవాన్ని మార్చటానికి ఏకగ్రీవంగా అంగీకరించాయి. తర్వాత ట్రినిడాడ్ , టొబాగో, జమైకా, హంగేరి, కెనడా, ఇటలీ, క్యూబా,ఆస్ట్రేలియా, చైనా, హాంగ్‌కాంగ్, డెన్మార్క్, అమెరికా సంయుక్త రాష్ట్రాలు, ఫ్రాన్స్, పాకిస్తాన్, గ్రెనడా ఆంటిగ్వా , బార్బుడా, సెయింటి కిట్స్ , కివిస్ లలో మొదటి అంతర్జాతీయ పురుషుల దినోత్సవం జరుప బడింది. ప్రస్తుతం అధిక సంఖ్యాక దేశాలు పాటిస్తున్నాయి. అంతర్జాతీయ పురుషుల దినోత్సవం చరిత్ర, ప్రత్యేకించి బాలురు/పురుషులు ఎదుర్కొనే సమస్యలను అధిగమిస్తూ, వారి అనుభవాలను పంచుకొంటూ, ప్రాముఖ్యతను వివరిస్తూ వస్తోన్నది. అంతర్జాతీయ పురుషుల దినోత్సవం జరుపటం నేపథ్యంలో గల ప్రాథమిక లక్ష్యాలు..సంఘానికి, వర్గానికి, కుటుంబానికి, వైవాహిక వ్యవస్థకు, శిశు సంరక్షణకు , పర్యావరణకు పురుషులు ఒనగూర్చిన ప్రయోజ నాలను గుర్తించటం, పురుషుల సాంఘిక, భావోద్వేగ, శారీరక , ఆధ్యాత్మిక ఆరోగ్యంపై దృష్టి సారించటంబీ సాంఘిక సేవలలో, విలువలలో, అంచనాలలో , చట్టాలలో పురుషులు ఎదుర్కొం టూన్న వివక్షను చాటటం, స్త్రీ-పురుషుల మధ్యన సఖ్యత, సరైన సంబంధాలను నెలకొల్పటంబీ లింగ సమానత్వాన్ని వ్యాపింప జేయటం, సంఘంలో పురుషులు/బాలురు ఎదుర్కొనే వివక్షనుపురుష జాతికి...సంఘం పట్ల, కుటుంబం పట్ల,




వివాహం పట్ల, శిశు సంరక్షణ పట్ల గల సత్సం కల్పము, ఆయా దిశలలో పురుష జాతి సల్పే కృషి, వీటి వలన పురుష జాతికి కలిగే సాధక బాధకాలను విశదీకరించే సందర్భమే అంతర్జాతీయ పురుషుల దినోత్సవము. స్థూలంగా ఈ దినోత్సవం యొక్క విశాల , అంతిమ ధ్యేయం ప్రాథమిక మానవీయ విలువలను పెంపొందిం చటం.నిరాధార వరకట్న వేధింపు, గృహ హింస వ్యాజ్యాలతో పురుషుల వ్యక్తిగత, వృత్తి సంబంధిత, వైవాహిక జీవితం చిన్నాభిన్న కావటంబీ ఏ నేరము చేయకనే పురుషులు, వారు తోబుట్టువులు, వృద్ధ తల్లిదండ్రులు జైలుపాలు కావటంబీ సంఘం, వ్యవస్థ, చట్టాలు, ప్రసార మాధ్యమాలు, స్త్రీ వాదులు, స్త్రీ వాద సంస్థలు, తల్లి, ఆడ పడుచు స్థానాలలో ఉన్న స్త్రీలను విస్మరించి కేవలం భార్య స్థానంలో ఉన్న స్త్రీలను మాత్రమే స్త్రీలుగా పరిగణించటంతో ఈ వైఖరిని ఖండిస్తూ, ఈ దృక్పథంలో మార్పును ఆశిస్తూ భారతీయ స్త్రీలు సైతం అంతర్జాతీయ పురుషుల దినోత్సవంలో పాలుపంచు కోవటం ప్రారంభించారు. చట్టపరమైన తీవ్రవాదాన్ని ఆపమని, అకారణంగా బనాయించబడే 498ఏ/గృహహింస వ్యాజ్యాలకు అడ్డుకట్ట వేయమని అంతర్జాతీయ పురుషుల దినోత్సవం సందర్భంగా 2007 లో కలకత్తా నగరంలో భారతీయ మహిళలు ప్లేకార్డులు ప్రదర్శిస్తూ కవాతును నిర్వ హించారు.అలాగే పురుష హక్కుల సంస్థ సేవ్ ఇండియన్ ఫ్యామిలీ అంతర్జాతీయ పురుషుల దినోత్సవాన్ని జరపటానికి పిలుపు నిచ్చింది. పురుషులకు కూడా సంక్షేమ శాఖ నెలకొల్పాలన్నది సంస్థ ప్రధాన డిమాండు. భారత దేశంలో పన్ను కట్టేవారిలో 82% శాతం పురుషులేనని, కానీ గడచిన 60 సంవత్సరాలలో పురుషుల సంక్షేమానికి ఒక్క రూపాయి కూడా వెచ్చించ బడలేదని పేర్కొన్నారు. వివక్ష లేని గృహహింస చట్టాలు కావాలని, పురుషుల సమస్యలు పరిగణలోకి తీసుకోవాలని ఈ దినోత్సవాన్ని ఇతర పురుషుల హక్కుల సంస్థలు సమర్థించాయి.నిత్య జీవితంలో పురుషుడు ఎన్నో కష్టాలను పడుతుంటాడని అతనికి ఇది కేవలం ఒక చిన్ని కృతజ్ఞత తెలిపే సందర్భంగా సంఘాలు పేర్కొన్నాయి. తనకేం కావాలో, తనకు ఇష్టమైనదేదో, తన మనస్తత్వ మేమిటో తెలుసుకొనే లోపే పురుషుడు యాంత్రిక జీవితాన్ని అంది పుచ్చు కొంటాడని, పురుషుని త్యాగం అక్కడే మొదలవు తుందన్నాయి. స్త్రీ విమోచనకు కృషి చేసిన పురుషులను గుర్తు చేసుకొంటూ, వారు లేనిదే స్త్రీ జాతి ఈ రోజున ఇంత ముందుకు పోలేక పోయేదన్నాయి. పురుషులు కూడా మానవులేనని, ఒక స్త్రీకి ప్రేమాభి మానాలు ఎంత అవసరమో, పురుషుడికి కూడా అంతే అవసరం అని, సృష్టిలో స్త్రీ - పురుషులిరువురూ భాగస్థులేనని, పురుషులు గ్రహాంతర వాసుల నుండి రాలేదని అని వివరించాయి.ప్రస్తుత సాంఘిక దృక్పథంలో పురుషుడిని దురుసుగా ప్రవర్తించే ప్రతిబింబాలుగానే చూపటం జరుగుతోందని దీనిని మార్చ వలసిన అవసరం ఎంతైనా ఉన్నదని ఈ దినోత్సవాన్ని జరిపే వారి అభిప్రాయం.

## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం




'ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుట కు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు...

-ఎడిటర్

# కొంటె కోతి- డుం.. డుం.. పాట



కొంటె కోతికి నది ఒడ్డున,శంఖం, బంగారు ముక్కు పుడక దొరికింది .ఆ శంఖాన్ని ఊదడానికి చేతకాలేదు. శంఖం ఊదడం నేర్చుకోవాలన్న కొరిక కలిగింది. శంఖం తీసుకొని పాతసామాన్లు కొనే పాపయ్య దగ్గరకు వెళ్ళింది. ఆ సమయంలో పాపయ్య పాత రేడియోలో పాటలు వింటున్నాడు."శంఖం ఎలా ఊదాలో నేర్పిస్తే ఈ ముక్కుపుడక ఇస్తాను" అంది పాపయ్య శంఖం ఊదటానికి ప్రయత్నిస్తున్నప్పుడు చేయిజారి కిందవున్న ఇనుప కాంబీ మీద పడి పగిలిపోయింది.'పాపయ్యా , నా శంఖం ఇస్తావా లేకుంటే నీ రేడియో ఇస్తావా "అంటూ కొంటె కోతి అడిగింది. వేరే దారిలేక తన రేడియో ఇచ్చాడు. కొంటె కోతి వేరే ఊరికెళ్ళి ఒక చెట్టుమీద కూర్చొని రేడియో పాటలు వినసాగింది. రేడియో గర గర మంటూ శబ్దం వస్తుంటే రేడియో మెకానిక్ రంగయ్య దగ్గరకెళ్ళి" సరి చేస్తే ముక్కుపుడక ఇస్తాను "అంది రేడియో లోని భాగాలు తీసి సరిచేస్తూ చేస్తున్న సమయాన కొన్ని భాగాలు పొరపాటున కాలిపోయింది. "నా రేడియో ఇస్తావా లేక నీ దగ్గరున్న టేప్ రికార్డర్ ఇస్తావా" అంటూ అడిగింది. వేరేదారిలేక తన దగ్గరున్న టాప్ రికార్డర్ ఇస్తాడు. మరో ఊరికి పోయి చెట్టుమీద కూర్చొని టేప్ రికార్డర్ వింటూ ఆనందించసాగింది .ఒకే కాసెట్ ఉండటం వలన తిప్పి తిప్పి అదే వేయడం వలన కేసెట్ లోపల చిక్కుకొని పాడటం నిలిచి పోయింది. ఆ ఊరిలో సెల్ ఫోన్ రిపేర్ చేసే శేఖరయ్య దగ్గరకు వెళ్లి "బాగు చేస్తే చేస్తే ముక్కు పుడక ఇస్తాను "అంది. అలవాటు లేకున్నా ముక్కు పుడకకు ఆశపడి సరేనన్నాడు. కేసెట్ తీస్తున్నప్పుడు రిబ్బన్ తెగిపోవడంతో పాటు పైనున్న స్విచ్ విరిగింది. " నా టేప్ రికార్డర్ ఇస్తావా లేక నీ సెల్ ఫోన్ ఇస్తావా " అంటూ అడిగింది. వేరే దారిలేక సెల్ ఫోన్ ఇచ్చాడు. కొంటె కోతి మరో ఊరికి వెళ్లి చెట్టుమీద కూర్చొని సెల్ ఫోను నందు వచ్చే ఎఫ్ ఎం కార్యక్రమాలు వింటూ గడపసాగింది.

మరలా సెల్ ఫోన్ పని చేయక పోవడంతో ఆ ఊరిలో స్మార్ట్ ఫోన్ సముద్రయ్య అంగడికెళ్ళి "సరిచేస్తే ముక్కుపుడక ఇస్తాను " అని చెప్పింది. రెండు మూడు గంటలు ఛార్జ్ వేస్తే సరిపోతుంది అని తెలుసుకొని, కాస్సేపు తరువాత రమ్మని చెప్పాడు. కొంటె కోతి వెళ్ళాక, ఛార్జ్ లో వేసాడు సముద్రయ్య. కొంటె కోతి మార్కెట్ వైపు వెళ్లి పళ్ళు దొంగలించి కడుపునిండా తిన్న తరువాత సముద్రయ్య అంగడికి వచ్చింది . "ఎవరో దొంగలించుకెళ్ళారు "అన్నాడు సముద్రయ్య"నా సెల్ ఫోన్ ఇస్తావా లేక ఆ స్మార్ట్ ఫోన్ ఇస్తావా "అంటూ అడిగితే వేరే దారిలేక స్మార్ట్ ఫోన్ ఇచ్చాడు. స్మార్ట్ ఫోన్ తీసుకొని వేరొక ఊరికెళ్ళి చెట్టుమీద కూర్చొంది .అందులో వీడియో గేమ్స్ ఆడసాగింది .సాయంత్రం నుండి ఉదయం వరకు ఏక బిగిన ఎక్కడకూ వెళ్లకుండా కదలకుండా తెల్లవారే వరకు వీడియో గేమ్స్ ఆడసాగింది. ఉదయం తెల్లవారగానే తన కళ్ళు కనబడటం లేదని గుర్తించింది. కొంటె కోతి తన కథను పాటగా పాడసాగింది

శంఖం పోయి రేడియో వచ్చే డుం డుం డుం
రేడియో పోయి టేపురికార్డర్ వచ్చే
డుం డుం డుం
టేప్ రికార్డర్ పోయి సెల్ ఫోను వచ్చే
డుం డుం డుం
సెల్ ఫోన్ పోయి స్మార్ట్ ఫోన్ వచ్చే
డుం డుం డుం
స్మార్ట్ ఫోన్ పోయి గుడ్డి తనం వచ్చే
డుం డుం డుం
పిల్లల్లారా వీడియో గేమ్స్ చూడద్దు
డుం డుం డుం "

-ఓట్ర ప్రకాష్ రావు
తిరుత్తణి,,09787446026

## ప్రచారంలో కాంగ్రెస్ దూకుడు

### మేనిఫెస్టోతో అన్ని వర్గాలను ఆకట్టుకునే యత్నం

### ప్రచార బాధ్యతలను భుజానపై వేసుకున్న రేవంత్

**హైదరాబాద్,నవంబర్18 :** కాంగ్రెస్ ప్రమాణస్వీకర ముహూర్తం కూడా పెట్టేసింది. మేనిఫెస్టోలో ఆకర్షణీయమైన పథకాలు ప్రకటించారు. ముందుగా ప్రకటించిన 6 గ్యారెంటీలు సహా మొత్తం 36 అంశాలను ఇందులో పొందుపర్చారు. ప్రధానంగా విద్య, వైద్యం, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, వ్యవసాయం, విద్యుత్, రిజర్వేషన్లు, పెన్షన్లు, ఇళ్ల నిర్మాణం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమానికి సంబంధించిన హామీ లను మేనిఫెస్టోలో చేర్చారు. పేదల కష్టాలను అర్థం చేసుకున్నామని, వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకునే కాంగ్రెస్ మేనిఫెస్టో రూపొందించినట్లు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి తెలిపారు. అటు, అధికార బీఆర్ఎస్ సైతం అన్ని వర్గాలను ఆకర్షించేలా మేనిఫెస్టోలో హామీలను పొందు పరిచింది. పలు పథకాలతో ప్రజలను ఆకట్టుకునేలా మేనిఫెస్టోలో హామీలు చేర్చా రు. ఇందులో ఉన్న అంశాలన్నీ ప్రజలందరినీ ఆకట్టుకునేలా చేశారు. ఈ క్రమంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రచారం జోరుగా సాగుతున్నది. అభ్యర్థు లంతా ఎవరి నియోజకవర్గాల్లో వాళ్లు ప్రచారం చేసేసుకుంటున్నారు. లీడర్లంతా వారి వారి నియోజకవర్గాల్లోనే మోహరించారు. అయితే, పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మాత్రం అభ్యర్థులందరి ప్రచార సరళిని చూసుకు ంటూనే..వారికి సూచనలు ఇస్తూనే..ప్రచారంలో రాకెట్లఆ దూసుకు పోతున్నారు. బిఆర్ఎస్ నుంచి కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావు, కవితలు ఉంటే..కాంగ్రెస్ నుంచి రాష్ట్రంలో రేవంత్ ఒక్కడే ఢీకొంటున్నారు. ప్రధాన ప్రచార బాధ్యతను తానే భుజాలపై వేసుకున్నారు. ఆయనొక్కడే సుడిగాలి పర్యటనలు చేస్తూ వివిధ నియోజకవర్గాల్లో అభ్యర్థుల తరఫున ప్రచారం చేస్తున్నారు. ఆయన బరిలో నిలిచిన కొడంగల్, కామారెడ్డి నియోజకవర్గాల్లో ఒకట్రెండు రోజులు ప్రచారం చేసిన రేవంత్.. మిగతా సమయాన్నంతా ఇతర నియోజకవర్గాల్లో ప్రచారానికే వాడుతున్నారు. వారం రోజుల్లోనే దాదాపు 20 సెగ్మెంట్లలో ప్రచారం చేశారు. మరో వైపు మిగతా నియోజకవర్గాల అభ్యర్థులూ తమ నియోజకవర్గాల్లోనూ ప్రచారం చేయాల్సిందిగా రేవంత్‌కు విజ్ఞప్తి చేస్తున్నారు. సమయం తక్కువగా ఉండడంతో ప్రచార భారమంతా ఒక్క రేవంత్‌పైనే పడిందన్న చర్చ రాజకీయ వర్గాల్లో జరుగుతున్నది. కాంగ్రెస్ పార్టీలోని పెద్ద లీడర్లు, తామే సిఎం పదవికి అర్హులమని చుప్పుకుంటున్న వారంతా కేవలం తమ నియోజకవర్గాలకే పరిమితమవుతున్నారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఎంపీలు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీలు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, మధుయాష్కీ, మాజీ మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, జూపల్లి కృష్ణా రావు, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వంటి లీడర్లు తమ సొంత నియోజక వర్గాల్లో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. నామినేషన్ల ప్రక్రియ మొదలైన దగ్గర్నుంచి సొంత నియోజకవర్గాల్లోనే తిరుగుతున్నారు.అనుకూల పవనాలు వీస్తుండడంతో ఈసారి ఎలాగైనా గెలవాలన్న పట్టుదలతో ప్రచారంలో తలమునకల య్యారు. వాళ్లంతా వారి గెలుపు కోసమే శ్రమిస్తుండడంతో మిగతా నియో జక వర్గాల్లో రేవంత్ ఒక్కరే ప్రచారం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక పార్టీ జాతీయ నేతలు రాహుల్, ఖర్గే, ప్రియాంక గాంధీ, చిదంబరం లాంటి నేతలు కూడా అభ్యర్థుల తరఫున వివిధ నియోజకవర్గాల్లో తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు. మొత్తంగా ఈ ఎన్నికల్లో ప్రధాన ప్రచార కర్తగా మాత్రం రేవంత్ అనే చెప్పాలి. కెసిఆర్‌కు, బిఆర్ఎస్ నేతలకు దిమ్మతిరిగేలా విమర్శలకు ప్రతి విమర్శలు చేస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు.

## పక్కాగా ఎన్నికల నిర్వహణకు కసరత్తు

### ముందస్తు ఏర్పాట్లలో జిల్లా అధికార యంత్రాంగం

### బైండోవర్ కేసులు.. పాత రౌడీల గుర్తింపు

**ఆదిలాబాద్,నవంబర్18 :** అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు మరికొన్ని రోజులు మాత్రమే ఉండడంతో ఉమ్మడి జిల్లాలో బందోబస్తుపై పోలీసులు దృష్టి సారించారు. జిల్లా అధికార యంత్రాంగం పోలింగ్ ఏర్పాట్లో నిమగ్నమయ్యింది. పోలింగ్ సందర్భంగా ఎలాంటి ఘర్షణలు, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఓటర్లు తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో నిర్భయంగా వినియోగించుకునేలా ఇప్పటి నుంచి పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. జిల్లా వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాలను సందర్శిస్తూ ఆయా కేంద్రాల వద్ద పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ప్రత్యేకంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శిస్తూ ఆయా ప్రాంతాల ప్రజలతో మాట్లాడుతూ పోలింగ్ సందర్భంగా ఘర్షణలు, గొడవలకు దారి తీసే విధంగా ప్రవర్తిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. జిల్లాలో గుర్తించిన సమస్యాత్మక, మావోయిస్టు ప్రభావిత పోలింగ్ కేంద్రాలపై ఇప్పటి నుంచే ప్రత్యేక నిఘా కొనసాగేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఆ బాధ్యతను సంబంధిత సీఐ, సెక్టార్ అధికారులకు అప్పగించారు. ఈ కేంద్రాలను డయల్ 100 సిబ్బంది తరచూ సందర్శిస్తూ ముందస్తు సమాచారం సేకరిస్తూ ఘర్షణ, గొడవలు సృష్టించేవారి వివరాలను సేకరించేలా ఆదేశించారు. పోలింగ్ సందర్భంగా గొడవలు, ఘర్షణలకు పాల్పడే వారే జాబితాను తయారు చేయటానికి పోలీసు శాఖ కసరత్తు ప్రారంభించింది. గత ఎన్నికల్లో ఇలాంటి వాటికి పాల్పడిన వారిని గుర్తించి,. వారందరిని బైండోవర్ చేయాలని ఆదేశించారు. ఆ బాధ్యతను ఆయా పోలింగ్ కేంద్రాల బాధ్యులుగా ఉన్న పోలీసు అధికారులకు అప్పగించారు. జిల్లాలో ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నుంచి పోలీసులు బైండోవర్ కేసులు నమోదు చేశారు. ఆయా కేంద్రాల్లోని ఓటర్లకు ఎన్నికల నియమావళి పై అవగాహన కల్పించారు. కోడ్ ఉల్లంఘనకు పాల్పడి పోలింగ్ సందర్భంగా ఘర్షణలు, గొడవలకు పాల్పడితే ఎదుర్కొనే పర్యవసానాలను వివరిస్తున్నారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగేలా సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. పోలింగ్ తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో అంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంపై పూర్తి స్థాయిలో పట్టు పెంచుకోవాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా నిబంధనలు కఠినంగా అమలు చేయాలన్నారు. పోలింగ్‌కు ముందురోజు నుంచి ఫలితాలు వెలువడే వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. సమస్యాత్మక, మావోయిస్టుల ప్రభావిత ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల్లో క్షేత్ర స్థాయిలోని పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించా లన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రౌడీ షీటర్లు, పాత నేరస్థులపై నిఘా పెంచారు. ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శాంతిభద్రతల సమస్యలు సృష్టించే అవకాశమున్న సామాజిక మాధ్యమ సందేశాలు, వీడియోల వైరల్ వంటి ఏ చిన్న విషయమైనా అధికారులకు సమాచారం అందించాలన్నారు.

## జనసేన, టీడీపీ సారధ్యంలో 'గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది'..

### రాష్ట్రంలోని రోడ్ల దుస్థితిపై రెండ్రోజులపాటు ఆందోళన

### ట్విట్టర్ వేదికగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు

**అమరావతి,నవంబర్18 :** తెలుగుదేశం పార్టీ-జనసేన పార్టీలు ఐక్యంగా ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటానికి సిద్ధం అవు తున్నాయి. అందులో భాగంగా టీడీపీ, జనసేన పార్టీల ఉమ్మడి పోరాటానికి దిగాయి. తొలిగా రాష్ట్రంలోని రోడ్ల దుస్థితిపై శని, ఆదివారాల్లో రెండ్రోజులపాటు ఆందోళన చేపట్టాలని నిర్ణయించాయి.. ఇందులో భాగంగా ధ్వంసమైన రోడ్ల వద్దకు వెళ్లి నిరసనలు తెలపడం, ధర్నాలు, ప్రదర్శనలు నిర్వహించడం, అధికారులకు రోడ్ల దుస్థితిపై వినతి పత్రాలు అందించాలని ఉభయపార్టీలు నిర్ణయించాయి. 18,19 తేదీలలో రోడ్ల దుస్థితిపై ఆందోళనలు చేపట్టనున్న టీడీపీ - జనసేన జేఏసీ.. 'గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేదీ' పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తోంది.. రెండు పార్టీల శ్రేణులు ఐకమత్యంతో కలిసి పనిచేసేలా ఉమ్మడి ఆందోళనలకు నాయకత్వాలు నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ప్రజా సమస్యలపై ఉమ్మడిగా కదిలితే ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతుందని ఈ ఆలోచన చేశామని, వరుస క్రమంలో వివిధ సమస్యలపై ఆందోళనలు చేపడతామని ఆయా పార్టీల వర్గాలు తెలిపాయి.

prajamantalau daily pages (19-11)_times of varha main (13-2).qxd 11/19/2023 5:45 AM Page 4



## ది లీడ్ ఏస్సార్కే స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు.. విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ**





**భీమదేవరపల్లి నవంబర్ 18 (ప్రజామంటలు):** నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని అన్న చాచా నెహ్రూ వాఖ్యలను ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు. శుక్రవారం భారతదేశ మొదటి ప్రధాని జవహార్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా మండలంలోని ముల్కనూర్ ది లీడ్ ఏస్సార్కే పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. అంతకుముందు పాఠశాల చైర్మన్, ప్రిన్సిపల్ కాశిరెడ్డి ఆదిరెడ్డి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పాల్గొని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులతోపాటు అధ్యాపక బృందం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం కవిత, శ్రీవిద్య, కృష్ణ, అభిలాష్, కవిత, మానస, స్వాతి, సంధ్యారాణి, ఉమా మహేశ్వరి, పద్మ, శిరీష, రవళి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బిఎల్ఓ లకు డబ్బులు వచ్చేలా చూడాలి



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 18 (ప్రజామంటలు):** చేసిన పనికి బిఎల్ఓ లకు డబ్బులు వచ్చేలా చూడాలని ఇబ్రహీంపట్నం ఆర్ఐ గంగాధర్ కు బిఎల్వోలు శనివారం వినతిపత్రాన్ని అందజేశారు. జూన్ మాసంలో బిఎల్వోలు అందరూ కలిసి పనులు చేశారు. కాగా అందులో కొందరికి డబ్బులు రాగా. 8 మందికి మాత్రం డబ్బులు రాలేవు. తక్షణమే డబ్బులు రాకపోతే దీంతో ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చిన ఈ సమస్య పరిష్కరించకపోతే విధులు నిర్వహించమని వారు అన్నారు,ఈరోజు రెవెన్యూ ఇన్స్పెక్టర్ కు వినతిపత్రం అందజేయడం జరిగిందని బిఎల్ఓ లు వివరించారు. ఈ కార్యక్రమంలో సమీ, సుల్తానా, సుందరగిరి, గంగమని, జాలిగామ రమాదేవి, గిరిజ, ఇందిరా, విజయలక్ష్మి, పద్మ, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాలలో ఇటీవల మరణించిన తెలంగాణ ఉద్యమకారులు చిర్ర గంగారాం (తెలంగాణ అమరవీరుడు చిర్ర జీవన్ తండ్రి ) కుటుంబ సభ్యులను శనివారం టి.జె.ఎస్. రాష్ట్ర అధ్యక్షులు ప్రొ. కోదండరాం, జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి తదితరులు పరామర్శించారు. కీ.శే. చిర్ర గంగారాం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# వరద కాలువ ద్వారా నీళ్లు తెచ్చిన ఘనత కాంగ్రెస్‌ది

**వేములవాడ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్**

**కథలపూర్ మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం**

**కాంగ్రెస్ పార్టీలో చేరిన వివిధ పార్టీల నాయకులు**





**కోరుట్ల /కథలా పూర్ నవంబర్ 18 (ప్రజామంటలు):** వరద కాలువ ద్వారా నీళ్లు తెచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వనిధి అని వేములవాడ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం కథలపూర్ మండలంలోని చింతకుంటా, భూషణ్ రావు పేట, పెగ్గేర్ల, ఊటుపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వివిధ పార్టీల నుండి ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ చింతకుంటా పరిధిలో ప్రభుత్వ పథకాలు కేవలం అధికార పార్టీలో ఉన్నా వల్ల అనుచరులకు ఇచ్చారని అన్నారు. అధికార పార్టీ వారు గ్రామాల్లో అధికార పార్టీలోకి వస్తే బీసీ బంధు ,దళిత బంధు ఇస్తామని మభ్యపెడుతున్నారని కానీ ప్రజలు అధికార పార్టీ ప్రలోభాలకు లొంగకుండా ఆది శ్రీనివాస్ కు అండగా ఉంటారని తెలిపారు. ఎన్నికల ముందు లక్కకుల చెరువు నింపుతాం అని దొంగ హామీతో ఓట్లు దండుకున్నారని, రాళ్ళవాగు ప్రాజెక్టు ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టిస్తే పది ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో దానిపై తట్టెడు మన్నుకూడా తీయలేదని తెలిపారు. కనీసం ఇప్పుడు ఉన్న ఎమ్మెల్యే ఒక్కసారి అయిన రాళ్ళ వాగు వచ్చి చూసారా అని ప్రశ్నించారు. ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ... బిఆర్ఎస్ వారు ఒడిపోతున్నామని వాళ్ళ నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని వారికి ఓటు వేయకుంటే పెన్షన్లు, రైతు బంధు, ప్రభుత్వ పథకాలు రావని దొంగ ప్రచారం చేస్తున్నారని ప్రజలు గమనించాలని కోరారు..పార్లమెంట్ ఎన్నికల్లో కవిత, వినోద్ కుమార్ ఓడిపోతే పెన్షన్లు ఆగాయా? కావున ప్రజలు అధికార పార్టీ వారు చెప్పే మాయమాటలు నమ్మొద్దని అన్నారు. ఆనాడు కొమిరెడ్డి రాములు ఇక్కడి ప్రాంత ప్రజల కోసం ఆలోచించి రాళ్ళవాగు ప్రోజెక్టు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో పూర్తి చేసారని గుర్తు చేశారు..మొన్నటి రోజున కథలపూర్ లో కేటీఆర్ మాట్లాడుతూ.... అమ్మ,అక్క,బావ అంటూ వస్తారని ఎద్దేవా చేశారు. పట్నంలో పుట్టి అమెరికాలో పని చేసిన నీకు పల్లెలో ఉండే అనురాగం, ఆప్యాయతలు ఎలా తెలుస్తాయి కేటీఆర్ అని ప్రశ్నించారు. పేదలకు భూములు ఇవ్వాలన్న, ఇండ్లు కట్టించలన్న, మన పొలాలకు నీళ్ళు రావాలన్న, మన బిడ్డలకు ఉద్యోగాలు రావాలన్న, పరిశ్రమలు ఏర్పాటు జరగాలన్న రావాల్సింది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. 9 సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వానికి అవకాశం ఇచ్చారు, తెలంగాణ రాష్ట్ర ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వండన్నారు. దళిత బందు ఇయ్యలే, బీసీ బందు ఇయ్యలే, గిరిజన బందు ఇయ్యలే, డబల్ బెడ్ రూమ్ ఇయ్యలే, గృహలక్ష్మి ఇయ్యలే... అన్నీ బంద్ చేసిన బిఆర్ఎస్ సర్కారును కూడా నవంబర్ 30 తేదీన బంద్ చేద్దాం అని కాంగ్రెస్ పార్ట అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ లను అమలు చేస్తామని అన్నారు. రాబోయే 12 రోజులు మీరు నాకోసం కష్టపడండి, వచ్చే ఐదేళ్లు మీ అభివృద్ధి కోసం నేను కష్టపడతా అన్నారు.

## ఘనంగా ఫకీర్ చంద్ జయంతి వేడుకలు



**జగిత్యాల నవంబర్ 18 (ప్రజామంటలు):** స్థానిక పోచమ్మ వాడలోని రాధా స్వామి సత్సంగ భవనంలో భగవధాంశ సంబూతులు, ఆత్మజ్ఞానులు, శ్రీశ్రీశ్రీ పరమ దయాళ్ పండిత్ పకీర్ చంద్ మహారాజ్ ల వారి పావన జయంతిని పురస్కరించుకుని, ప్రతి సంవత్సరము వలేనే సత్సంగ సమావేశం ఏర్పాటచేశారు. ఈ కార్యక్రమానికి, ముఖ్య అతిథులుగా శ్రీశ్రీ కృష్ణయ్య మహారాజ్, బాచేపల్లి ఆశ్రమాచార్య లు, మాతా జయశ్రీ, మరియు గంగాధర్ మహరాజ్, బాచేపల్లి హాజరయ్యారు. వక్తల ప్రవచనాలు ఆకట్టుకున్నాయి. భోజనం సగం మాత్రమే చేయాలనీ, మిగతా సగం నీరు, గాలి, పట్టేలా కాళీ ఉంచాలని అన్నారు. జీవితంలో 3అంశాలు గర్తు పెట్టుకోవాలని,ఆరోగ్యం, సంబంధాలు, ఆర్థిక స్థితగతులను బేరీజు వేసుకోవాలి అని, నామ స్మరణ, భజన, ధ్యానం వీటిని మరువ వద్దనీ, హితవు చెప్పారు. ఈనాటి కార్య క్రమంలో ఆద్యాత్మిక వేత్తలు, సత్సంగ సభ్యులు, కార్యక్రమ నిర్వాహకులు యెన్నాకుల సత్తయ్య బ్రదర్స్ ఎన్నాకుల పరివారము, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

## ఏకెవిఆర్ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**భీమదేవరపల్లి నవంబర్ 18 (ప్రజామంటలు):** మండలం లోని మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ ఏకెవిర్ డిగ్రీ అండ్ జూనియర్ కళాశాలలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ శ్రీకాంత్ మాట్లాడుతూ గురువుకు సమాజంలో ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. విద్యార్థుల అభ్యున్నతే ధ్యేయంగా గురువులు పనిచేస్తారని అన్నారు. భారతీయ సంస్కృతిలో గురువుకు ప్రథమ స్థానం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాలకులు మారాలి.. పాలనా తీరు మారాలి..

**ఇంతటి దౌర్భాగ్య పాలన ఎక్కడా చూడలే.....!**

**కెసిఆర్ ను గద్దె దించడమే తెలంగాణ జన సమితి లక్ష్యం**

**ప్రొఫెసర్ యం. కోదండరాం**



**జగిత్యాల నవంబర్ 18 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్రంలో నేడు పాలకులు మారాలి - పాలనా తీరు మారాలి అని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు, ఉద్యమాల రథసారథి ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. శనివారం జగిత్యాల పట్టణంలోని దేవిశ్రీ గార్డెన్స్ లో జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి అధ్యక్షతన తెలంగాణ జన సమితి కార్యకర్తల, అభిమానుల, ఉద్యమ కారుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ యావత్ భారత్ దేశ చరిత్రలో ఇంతటి దౌర్భాగ్య పాలన ఎక్కడా చూడలే.....! అని ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ ను గద్దె దించడమే తెలంగాణ జన సమితి లక్ష్యం అని ఆయన నొక్కి వ్యాఖ్యానించారు. కెసిఆర్ ను ఒడిస్తే తప్పా ఆయన అహంకారం అంగదని, రాష్ట్రంలో విచ్చల విడి దోపిడీ నిలిచిపోదు అని రాష్ట్ర ప్రజలు కోరుతున్నారని ఆయన పలు సదర్భాలను వివరించారు. తెలంగాణ ప్రజలకు సరైన న్యాయం జరుగాలన్నా, నిరుద్యోగ సమస్య తీరాలన్నా, ఇతర ఏ సమస్య పరిష్కారం కావాలన్నా కెసిఆర్ ఓటమి పాలైతే తప్పా సాధ్యం కాదు అన్నారు. అందరం పోటీ చేస్తే ఓట్లు చీలి తెలంగాణ దోపిడీ దారులే మళ్లీ గెలువద్దని మేము జన సమితి ద్వారా ఈ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయకుండా కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు వారితో పూర్తి స్థాయిలో కలిసి మద్దతు తెలుపడం, కాంగ్రెస్ గెలుపు కు కృషి చేయడం జరుగుతుందని వివరించారు. ఉద్యమ ఆకాంక్షలు, తెలంగాణ అమరవీరుల ఆశయాల సాధన కోసమే కృషి చేస్తామని తెలిపారు. పదేండ్ల పాలన వైఫల్యాలు, దోపిడీ, ప్రభుత్వ - పాలకుల నిర్లక్ష్యం, నిర్బంధాలు, అక్రమాలు, అవినీతి, అరాచకాలు తెలంగాణ ప్రజలకు పూర్తిగా అర్థమైపోయాయని తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ జన సమితి కోరుట్ల, ధర్మపురి నియోజక వర్గాల ఇంచార్జ్ లు కంతి మోహన్ రెడ్డి రెడ్డి, రామగిరి సంతోష్, జగిత్యాల పట్టణ ఇంచార్జి అల్లెంకి శ్రీనివాస్, సిరిసిల్ల జిల్లా నాయకులు బొజ్జ కనకయ్య, సందేశ్, జహంగీర్, తరుణ్, ప్రముఖ న్యాయవాదులు, ఉద్యమ నాయకులు బండ భాస్కర్ రెడ్డి, రాచకొండ శ్రీరాములు, గోవిందుల రాజన్న, ముద్దం ప్రభాకర్, డాక్టర్ ముస్కు గంగారెడ్డి, బండ శంకర్, పేట భాస్కర్, పోగుల రాజేశం, రాజన్న, చాంద్ పాషా, కొండ్ర జగన్, మైనార్టీ నాయకులు ఖాజా మీర్ అలీ, శరీఫోద్దిన్, విశాల్, పడకంటి లక్ష్మి నారాయణ, పొన్నం రాజమల్లు, కడ రాజన్నలతో పాటు ఉద్యమకారులు, నిరుద్యోగులు, తెలంగాణ జన సమితి కార్యకర్తలు తదితులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ పదవికి, ప్రాథమిక సభ్యత్వంకు సాంబారి ప్రభాకర్ రాజీనామా



**మెట్ పల్లి నవంబర్ 18 (ప్రజామంటలు):** మెట్ పల్లి బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి కి బిజెపి రాష్ట్ర కార్యవర్గ పదవికి, ప్రాథమిక సభ్యత్వంకు సాంబారి ప్రభాకర్ స్వగృహంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో రాజీనామా. రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకుడివి అయినటువంటి సాంబారి ప్రభాకర్ అను నేను గత 40 సం? లుగా టిడిపిలో ఉంటూ ఎమ్మెల్యే చేసే పోటీ అవకాశం వచ్చిన పోత్తులో భాగంగా బిజెపి కి పూర్తి సహకారం చేసిన నేను గత ఎంపీ ఎన్నికల్లో ఇప్పటి ఎంపీ దర్మపురి అరవింద్ నా సహకారం కోసం ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పిస్తా అని మాట ఇచ్చారు. పార్టీ ని నమ్మి ఎంపీ గా గెలవడం కోసం అహర్నిశలు శ్రమించి గెలుపించుకోవడం జరిగింది. తర్వాత పద్మశాలి యుద్ధ బీరి కోరుట్లను నా భుజ స్కంధాలపై వేసుకోని విజయవంతం చేయడం జరిగింది. దానితో నియోజకవర్గ స్థాయిలో బిజెపి కి వచ్చిన చక్కటి వాతావరణంను ఘననీయమైన ఆదరణను తన స్వలాభం కోసం నన్ను వంచించి అరవింద్ ఇక్కడి నుండి పోటీ చేస్తున్నారు ఇలాంటి మోసపూరిత వ్యక్తితో కలిసి పనిచేయడం ఇష్టంలేక బిజెపి రాష్ట్ర కార్యవర్గ పదవికి, ప్రాథమిక సభ్యత్వంనకు రాష్ట్ర పద్మశాలి సంఘ నాయకులు కోరుట్ల నియోజక వర్గం, సాంబారి ప్రబాకర్ రాజీనామా చేస్తున్నానని ఒక ప్రకటనలో తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా

**పార్టీ అభ్యర్థి నచ్చక జిల్లా మహిళా అధ్యక్షురాలు సొగ్రాబి, రాష్ట్ర మైనారిటీ సెల్ సెక్రటరీ అక్బరుద్దీన్ రాజీనామా**



**కోరుట్ల నవంబర్ 18 (ప్రజామంటలు):** కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నచ్చక పోవడంతో జగిత్యాల జిల్లా మహిళ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సోగ్రబి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ జనరల్ సెక్రెటరీ ఏ ఆర్ అక్బర్ లు రాజీనామా చేశారు వారు మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఎంపిక చేయడంలో విఫలం అయ్యిందని కోరుట్ల నియోజకవర్గంలో ప్రజల కోసం పని చేసే వ్యక్తులకు కాకుండా స్వార్థం కోసం పార్టీలో ఉండే వారికి టికెట్ కేటాయించిందని అభ్యర్థి నచ్చకపోవడం కాంగ్రెస్ పార్టీ స్టేట్ మైనారిటీ జనరల్ సెక్రెటరీ పదవితో పాటు పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు సోగ్రబీ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి ఏఆర్ అక్బర్ తెలిపారు. త్వరలో నిరంతరం ప్రజల కోసం పని చేసే నాయకులతో కలిసి పని చేయనున్నట్లు తెలిపారు. తన రాజీనామా పత్రాన్ని కొరియర్ ద్వారా పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి పంపుతున్నట్లు తెలిపారు.

## కోరుట్లలో త్రిశక్తి మాత అమ్మవారికి 10 గ్రాముల నెక్లెస్ విరాళం





**కోరుట్ల నవంబర్ 18 (ప్రజామంటలు):** నిజామాబాద్ గ్రామానికి చెందిన శ్రీరామ్ బాల్ కిషన్ - లత దంపతుల కుమారుడు ఆదిత్య విశ్వనాథ్ - ప్రసూన దంపతులు కోరుట్ల పట్టణంలో గణేశ నవదుర్గా మండలి ఆధ్వర్యంలో నిర్వహించే త్రిశక్తిమాత దేవాలయంలో సంఘ అధ్యక్షులు కటుకం గణేష్ చేతులమీదుగా అమ్మవారికి పది గ్రాముల బంగారు నక్లెస్ ను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొద్ది రోజుల క్రితం త్రిశక్తి మాత అమ్మవారు చాలా మహిమగలదని విని ఇక్కడికి వచ్చి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు మొక్కగా కోరిన కోరికలు తీర్చి కొంగుబంగారమైన త్రిశక్తిమాత అమ్మవారికి తన వంతు చిరు కానుకగా పది గ్రాముల బంగారు నక్లెస్ ను విరాళంగా అందిస్తున్నామన్నారు. ఇలాంటి మహిమగల అమ్మవారు కోరుట్ల పట్టణంలో ఉండడం కోరుట్ల పట్టణ ప్రజల అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గా మండలి గౌరవఅధ్యక్షులు కట్ట నారాయణ సంఘ అధ్యక్షులు కటుకం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## బేటి బచావో, బేటి పడావో అవగాహన సదస్సు



**ఎల్కతుర్తి నవంబర్ 18 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐసిపిఎస్ సునీత సమక్షంలో బాలింతలకు లింగ వివక్ష లింగ సమానత్వంపై అవగాహన కల్పించారు. బాలల హక్కుల పరిరక్షణలో భాగంగా 1098 బాల్యవివాహాల వంటి అంశాలపై బాలబాలి కలకు వివరించడం జరిగినది. ఈ సమావేశా నికి ఐసిడిఎస్ సిడిపిఓ స్వరూప హాజర య్యారు. ఐసిపిఎస్ సునీత డిహెచ్ ఈడబ్ల్యూ కళ్యాణి శిరీష సూపర్వైజర్ సుజాత, అంగ న్వాడీ టీచర్స్ అంబాల విజయ, శోభారాణి ఉ మ, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

## బిజెపికి ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరిన ధర్మపురి అరవింద్



**మెట్ పల్లి నవంబర్ 18 (ప్రజామంటలు):** మెట్ పల్లి బిజెపి పార్టీ కార్యాలయంలో జిల్లా ఎంపీ బిజెపి కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మపురి అరవింద్ పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ.... సోమవారం 20వ తేదీ మెట్ పల్లి పట్టణం స్టేడియంలో అమీషా బహిరంగ సభకు పెద్ద ఎత్తున వివిధ మండలాల గ్రామాల పట్టణ ప్రజలు రైతులు తరలి రావాలని నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అమిత్ షా మాట్లాడే మాటలు వినాలని బిజెపికి ఓటు వేసి నన్ను ఎమ్మెల్యే గెలిపించాలని కోరారు. అదేవిధంగా ఇతర రాష్ట్రాల్లో ఫ్యాక్టరీలు తెరిచారని ఇక్కడ కూడా షుగర్ ఫ్యాక్టరీని తెరుస్తానని ఇక్కడ వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని భరోసా ఇస్తున్నానని అన్నారు. నేను సొంతంగా పసుపు బోర్డు తెస్తానని హామీ ఇచ్చానని దానిని తెచ్చానని దీని ద్వారా ఎందరో పసుపు పంట వేసిన రైతులు ఆనందంతో ఉన్నారని అలాగే చెరుకు ఫ్యాక్టరీ తెరిపించిన తర్వాత చెరుకు రైతులు అందులో చేరే ఉద్యోగస్తులు వారి కుటుంబ సభ్యులు చెరుకు ఫ్యాక్టరీ పని చేసే కూలి కుటుంబ సభ్యులు కూడా సంతోషంతో ఉంటారని అన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ పాత కాంగ్రెస్ కాదని గెలిచిన తర్వాత పార్టీలు మారే వారు ఉన్నారని ప్రజలు గ్రహించాలని గ్రహించి బిజెపికి ఓటు వేసి గెలిపించాలని అన్నారు. అలాగే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి పార్టీలోకి తెచ్చింది నేనేనని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మొరంపల్లి సత్యనారాయణ రావు, పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్, డాక్టర్ రఘు, అసెంబ్లీ కన్వీనర్ చెట్ల పెల్లి సుఖేందర్ గౌడ్, జెఎన్ సునీత వెంకట్, రుద్ర శ్రీనివాస్, ధోనికెళ్ళ నవీన్, ఆకుల లింగారెడ్డి, గంగారెడ్డి, మర్రి పోచయ్య, శంకరన్న బిజెపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

prajamantalau daily pages (19-11)_times of varha main (13-2).qxd 11/19/2023 5:45 AM Page 5



# మట్టితల్లికి అడవి బిడ్డల ఆదరణ

గ్రామ గ్రామాన ఘన స్వాగతం

పదేండ్లు పని చేసే ప్రజల ముందుకు వస్తున్నం

ఏమీ చేయనోల్లు ఓట్ల కోసమే ఊర్లల్లకు వస్తాండ్రు

అబద్దాలతో అధికారం కోసం ఆరాటపడుతున్నరు

రోజుకో వేషం వేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నరు

మా సర్కార్‌లో చెప్పేవాటికన్నా చేసే పనులే ఎక్కువ

గృహలక్ష్మి ఇంటి నిర్మాణంలో నాసాయం ఉంటది

ఆదరించి ఆశీర్వదిస్తే మీ సేవకుడిలా పనిచేస్తా

బీఆర్ఎస్ పార్టీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్





**భూపాలపల్లి ప్రతినిధి నవంబర్ 18 (ప్రజామంటలు):** మంథని మట్టి తల్లి బిఅరెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మదుకర్ కు నియోజకవర్గంలోని మహాముత్తారం మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మంగళ హారతులు బజాబజంత్రీలతో స్వాగతం పలికారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బాగంగా శనివారం మహాముత్తారం మండలం నిమ్మగుడెం, యత్నారం, సింగంపల్లి, రెడ్డిపల్లి, సింగారం, స్తంభంపల్లి (పీకే), రేగుల గూడెం, జిల్లపల్లి, మాదారం, వజినపల్లి, స్తంభం పల్లి(పిపి), ములుగుపల్లి, పోలారం, ఉ ట్లపల్లి గ్రామాల్లో ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు., ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ నాయకత్వం లో మహాముత్తారం మండలంలోని ప్రతి గ్రామానికి అభివృద్దిబాటలు వేశామ న్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో మా రుమూల గ్రామాల అభివృద్దిని పట్టిం చుకోలేదని, కనీసం రోడ్ల సౌకర్యం కూ డా కల్పించలేని దుస్థితి ఉండేదన్నారు. తాను ఓడిపోయినా అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు ఆగలేదని, ప్రజల అ వసరాలను గుర్తించి అభివృద్ది చేశామ ని అన్నారు. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ప్రస్తుత ఎమ్మెల్యే అభ్యర్థి, నా లుగేండ్లు అవకాశం వస్తే తాను చేసిన అభివృద్ధిపై ఆలోచన చేయాల న్నారు. ఐదేండ్లుఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే ఏమీ చేయకుండానే మళ్లీ ఓట్ల కోసం గ్రామాలకు వస్తున్నారని, ఓట్లు వేస్తే మళ్లీ ఏం చేస్తారని ఈప్రాంత ప్రజలు ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. అసెంబ్లీ ఎన్నికలు రాంగానే ప్రజలకు అబద్దాలు చెప్పి అధికారం చేజిక్కించుకోవాలని ఆరాటపడుతున్నారని ఆయన విమర్శించారు. గతంలో అనేక హామీలు, అబద్దాలుచెప్పి ఓట్లు వేయించుకుని అదికారంలోకి రాగానే మా ప్రభుత్వం లేదన్నోళు మళ్లీ ఏం చేస్తారని ఆయన ఎద్దేవా చేశారు. గ్యారెంటీ లేని పథకాలతో ముందుకు వచ్చిన కాంగ్రెస్ నాయకులు రోజుకో వేషం వేస్తున్నారని, ఈనాడు మళ్లీ 413పేజీల బుక్‌ను తీసుకువచ్చి అన్నీ మేమే చేస్తామంటూ మభ్యపెడు తున్నారని, 413పేజీల బుక్‌ను ఎవరు చదువుతారని ఆయన అన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ అనేక పథకాలను చెప్పకుం డానే అమలు చేశారని, చెప్పేవి తక్కువ చేసేవి ఎక్కువగా మా సర్కార్‌తోనే సాధ్యమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ అదికారంలోకి రాంగానే మళ్లీ కొత్త పథకాలను అమలు చేస్తామ న్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిన ప్రతీ పథకం పేద కుటుంబానికి భరోసా ఇస్తుందని, కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి దీమా ఇస్తుందని, వృద్ధులు, వికలాంగుల పెంచన్‌ల పెంపు, రైతుబ ంధు పెట్టుబడి సాయం పెంపు, సౌభాగ్యలక్ష్మి పేరున ప్రతి గృహిణీకి ఇంటి అవసరాల కోసం రూ.3వేల చెల్లింపులాంటి గొప్ప పథకాలు అమలు అవుతాయన్నారు. ఒకవైపు ప్రభుత్వ పథకాలతో పాటు తాను సొంతంగా కొన్ని సేవా కార్య క్రమాలు చేపట్టనున్నట్లు తెలిపా రు.తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయం లో పేదింటి ఆడబిడ్డలకు పెండ్లి ఎలా చేశానో అదే తరహాలో మళ్లీ కాటారం, మంథని కేంద్రాలుగా ఏడాదికోసారి పేదింటి ఆడబిడ్డలకు పెండ్లి చేస్తాన న్నారు. అంతేకాకుండా హైదరాబాద్‌లో రెండు హస్టల్‌లుఏర్పాటు చేసి ఉన్నత చదువులు చదువుకునే పేద విద్యార్థు లకు పైసా ఖర్చు లేకుండా చదువుకునే ఏర్పాట్లు చేస్తానన్నారు. మహా ముత్తా రంలాంటి మారుమూల గ్రామాల్లో గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఎంతో మంది పేదల పేరుతో బిల్లులు స్వాహ చేశారని, ఎంతో మంది ఇప్పటి వరకు పూరిగుడిసెల్లోనే ఉంటు న్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశా రు. అలాంటి పరిస్థితులు ఇక ఉం డవని, తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ప్రభుత్వం ద్వారా గృహలక్ష్మి ఇండ్లు మంజూరీ చేయించి ప్రభుత్వం ఇచ్చే మూడు లక్షలతో పాటు తాను కొంత సాయం చేసి ఇండ్లు కట్టిస్తానని ఆయన హమీ ఇచ్చారు. ఇలా పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగాలంటే రాష్ట్రంలో, మంథనిలో బీఆర్ఎస్ జెండా ఎగురాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న ఐదేండ్లలో గుడిసే లేని గ్రామంలా తీర్చిదిద్దుతానని, తాను ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేస్తానే తప్ప ప్రజలను మోసం చేసే మాటలు మాట్లాడనని స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో గొప్పగా ఆలోచన చేసి ఓటు వేయాలని, ఈసారి వేసే ఓటు మన బిడ్డల భవిష్యత్‌కు బం గారు బాటలు వేసేలా ఉండాలని పిలు పునిచ్చారు. నాలుగేండ్లు ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే అభివృద్ధితో పాటు అనేక సేవలు అందించానని, మళ్లీ ఆదరించి ఆశీర్వదిస్తే మీ సేవకుడిలా పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.

## యువత దారెటు?

### బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి డా. గోలి మోహన్



**కోరుట్ల /కథలాపూర్ నవంబర్ 18 (ప్రజామంటలు):** కథలాపూర్ మండల యువత దారెటు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి డా. గోలి మోహన్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.... యువత ఊర్లో కాదు ఉద్యోగాల్లో ఉండాలి. యువతకి ఏ రకంగానైన తోడుంటా. నేనొచ్చిందే రాజకీయాల్లోకి యువత కోసమని డా. గోలి మోహన్ అన్నారు. అదే విధంగా ఈ కార్యక్రమంలో మేడిపల్లి,బీమారం,కథలాపూర్ మండల యువకులు ఐటీ ఉద్యోగులు పాల్గొన్నారు. ఐటీ ఉద్యోగులు మాట్లాడుతూ..... ఇలాంటి నాయకుడు రావడం యువకుల అదృష్టమని అన్నారు. అలాగే మేడిపల్లి బీమారం మండలాల యువకులు మాట్లాడుతూ ఇపుడున్న నాయకుల్లో ఏ నాయకుడు కూడా విద్య వైద్యం ఉద్యోగం గురించి మాట్లాడలేదు. కానీ ఈ రోజూ డా. గోలి మోహన్ మా గురించి పట్టించుకోవడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి, కథలాపూర్ మండల యువకులు పాల్గొన్నారు.

## "శ్రీనివాస్ రామానుజన్" విద్యార్థికి రాష్ట్ర స్థాయి కాంస్య పథకం



**హనుమకొండ నవంబర్ 18 (ప్రజా మంటలు):** ఉనికిచర్ల గ్రామంలోని శ్రీనివాస రామానుజన్ కాన్సెప్ట్ స్కూలుకు చెందిన విద్యార్థి బి. కిరణ్ కుమార్ కు రాష్ట్ర స్థాయి ఖో-ఖో క్రీడలో కాంస్య పతకం వచ్చినట్లు పాఠశాల డైరెక్టర్ ముచ్చ రాజిరెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళితే జాతీయ స్థాయి క్రీడాకారుల కోసం మెదక్ డిస్ట్రిక్ట్ తుఫ్రాన్ లో 17-11-2023 జరిగిన రాష్ట్రస్థాయి క్రీడలలో ఖో- ఖో విభాగంలో శ్రీనివాస రామానుజన్ కాన్సెప్ట్ స్కూల్ కి చెందిన విద్యార్థి బి.కిరణ్ కుమార్ ఉత్తమ ప్రతిభ కనబరిచి కాంస్య పతకం సాధించాడు. ఈ విద్యార్థిని పాఠ శాల డైరెక్టర్ ముచ్చ రాజిరెడ్డి అభినందించి కాంస్య పతకం, ప్రశంస పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెట్, ప్రిన్సిపల్, ఉపాద్యాయులు తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో వ్యక్తి ఆత్మహత్య



**మల్లాపూర్ నవంబర్ 18 (ప్రజామంటలు):** మొగిలిపేట గ్రామానికి చెందిన దండవేని ధర్మరాజు (తండ్రి: వెంకన్న, వయసు: 43 కులం తెనుగు) అనునతను గత కొంతకాలంగా షుగర్ వ్యాధితో బాధపడుతూ పలు హాస్పిటల్లో తిరిగిన అట్టి వ్యాధి న్యాయం కాకపోవడం వలన జీవితంపై విరక్తి చెంది నిన్న రాత్రి సమయంలో అతని ఇంటి పక్కన ఉన్న కొట్టంలో లుంగితో ఉరి పెట్టుకుని చనిపోయినాడు అని మృతుని భార్య దండవేని పుష్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు అయినది. అని ఎస్ఐ నవీన్ తెలిపారు.



భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో శనివారం ముల్కనూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అందించే ఆరు గ్యారంటీలను గడపగడపకు వివరిస్తూ ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ వరంగల్ పార్లమెంట్ సభ్యులు సిరిసిల్ల రాజయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టంపల్లి ఐలయ్య, యువజన కాంగ్రెస్ చిదురాల సురేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## రంగాపురం ప్రభుత్వ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు



**మొగుళ్ళపల్లి నవంబర్ 18 (ప్రజా మంటలు):** మండలంలోని రంగాపురం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా చక్కగా రాణించారు. వారి అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా వ్యవహరించిన ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి మాట్లాడుతూ.. ఉ పాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైందని, ఆ వృత్తి ఎంత ఆనందంగా ఉంటుందో విద్యార్థులకు తెలియజేశారు. నేడు విద్యార్థులు ఆ వృత్తి పట్ల ఉన్న నిబద్ధతను తెలుసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సిహెచ్ శర్మ, రఘు, మాధవి, అనిత, పద్మ, మార్కండేయ, లక్ష్మి, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఆర్. యూనివర్సిటీ వ్యవసాయ కళాశాల విద్యార్థులచే అవగాహన సదస్సు



**ఎల్కతుర్తి నవంబర్ 18 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలం ఆరెపల్లి గ్రామంలో గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగం గా శనివారం ఎస్ఆర్ విశ్వ విద్యాలయం వ్యవసాయ విద్యా ర్థులు ఆరెపల్లి గ్రామ పంచా యతీ వద్ద రైతులకు వ్యవసాయ పనిముట్లను ప్రదర్శన చేశారు. దీనిలో భాగంగా రైతులకు వాటిపై అవగాహన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బూరుగుల రామారావు, డి. భూపాల్ రాజు, డెన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో నందిత, వైష్ణవి, సంజన, రక్షిత, ఆఫ్రిన్, సృష్టి, ఇందులో భాగంగా డాక్టర్ రాథోడ్ లాల్ సింగ్, మోహన, కీర్తి తదితరులు పాల్గొన్నారు.

## లెక్కింపు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష



**జగిత్యాల నవంబర్ 18 (ప్రజామంటలు):** లెక్కింపు కేంద్రంలో ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. శనివారం నూకపల్లి లోని డా. వి.ఆర్.కే. కళాశాలను అదనపు కలెక్టర్ తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు సందర్భంగా విఆర్కె కళాశాలలో ఏర్పాట్లను ఈ నెల 28 లోగా పూర్తిచేయాలని, పోలింగ్ తర్వాత ఈవిఎం లెక్కింపు కేంద్రాలలో భద్రపరచడం జరుగుతుందని, ఆ లోపల లెక్కింపు కేంద్రాలలో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా పనులు సకాలంలో పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత, అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు, డి.ఎస్.పి. వెంకట స్వామి, పంచాయతీ రాజ్ ఈఈ రహమాన్, మునిసిపల్ కమిషనర్ అనీల్ కుమార్ బాబు, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ జెఏసి మానిఫెస్టో ఆవిష్కరించిన కోదండరాం




**జగిత్యాల నవంబర్ 18 (ప్రజామంటలు):** తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం చేతుల మీదుగా శనివారం తెలంగాణ నిరుద్యోగ జెఏసి అధ్వర్యంలో తెలంగాణ నిరుద్యోగ మేనిఫెస్టో ను జగిత్యాల జిల్లా కేంద్రంలోని దేవీశ్రీ గార్డెన్ లో ఆవిష్కరణ చేశారు. ఇట్టి కార్యక్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జన సమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, నిరుద్యోగ జేఏసి కన్వీనర్ లంక నవీన్, కో కన్వనర్ లు కిషోర్, అశోక్, నగేశ్, కార్యదర్శులు : మహమ్మద్ యునిస్, శ్రీకాంత్, ప్రశాంత్, గంగాధర్ సభ్యులు పవిత్ర, అనూష, జె. నవీన్, విజయ్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ చౌరస్తాలో చర్చకు సిద్ధమా ?

### ధర్మపురి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి యస్. కుమార్



**గొల్లపల్లి నవంబర్ 18 (ప్రజామంటలు):** బిఆరెస్ పార్టీ మేనిఫెస్టో చూస్తే పొద్దుపొద్దున గ్రామాల్లోకి వచ్చే తుపాకీ రాముని మాటలను మైమరిపించే విదంగా ఉన్నాయని ధర్మపురి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి యస్. కుమార్ విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గొల్లపెల్లి మండల కేంద్రంలో, గోవిందుపల్లిలో చిలువకోడూర్ ఆత్మకూరు గ్రామాలలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తూ, బిఆరెస్ నాయకులు కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవితకు నిజంగా దమ్ముంటే 2014, 2018 ఎన్నికల బిఆరెస్ మానిఫెస్టోలో ఇచ్చిన హామీలు ఏమేమి అమలు చేశారో ఏమేమి అమలు చేయలేదో ధర్మపురి నియోజకవర్గంలో గాంధీ చౌరస్తాలో చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. తొమ్మిదిన్నర ఏళ్లలో కొత్తగా ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని మల్లి అధికారంలోకి వస్తే రాష్ట్ర ప్రజలందరికి సన్నబియ్యం పెడుతా అంటే ప్రజలు ఎవరు నమ్మరు అని గత సంవత్సరం జూన్ 30 నాటికీ 10 లక్షలకొత్త పెన్షన్లు ఇస్తామని 6 లక్షలు పింఛన్లు మాత్రమే మంజూరు చేసి ఎమ్మెల్యేల, మంత్రుల చేత అర్హత పత్రాలు పంపిణి చేయించి ఇంతవరకు ఒక్క ఫించన్ కూడ ఇవ్వలేని బిఆరెస్ ప్రభుత్వం ఇపుడు ఎన్నికల్లో గెలిచిన తర్వాత 5000 ఇస్తా అంటే ఎవరు నమ్మరని అన్నారు.సంవత్సరానికి రెండు లక్షల డబుల బెడ్రూమ్ ఇండ్లు కట్టిస్తానని చెప్పి గ్రామాల్లో ఒక్క ఇల్లు కూడ కట్టించలేని ముఖ్యమంత్రి ఎన్నికలు రాగానే అందరికీ ఇల్లు ఇస్తా అని గారడీ మాటలు చెప్పేది నిజం కాదా అని ప్రశ్నించారు.ఐదేళ్ల క్రితం ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేస్తానని చేయకపోవడంతో 36 లక్షల మంది రైతులు బ్యాంకులకు డిఫాల్టర్లుగా మారారని అన్నారు. ఇప్పటికీ రుణమాఫీ పూర్తిగా చేయలేక వడ్డీ భారం రైతులపై వేసి మళ్ళీ చేస్తా అంటే ఎవరు నమ్మరని అన్నారు.తెలంగాణా రైతాంగానికి సరిపడే 24 లక్షల నుండి 26 లక్షల వరకు ఉచితంగా ఎరువులు ఇస్తామని 2017 లో అసెంబ్లీ సాక్షిగా ప్రకటించి ఇంతవరకు ఎందుకు ఇవ్వలేదన్నారు.నిరుద్యోగ యువతకు 3,016/- రూపాయలు భృతి ఇస్తా అని మోసం చేసి,ఉద్యోగ నోటిఫికెషన్స్ లేక ఇచ్చిన నోటిఫికెషన్ల ఉద్యోగాలు భర్తీ చేయలేక ప్యాకేజిలు తీసుకొని ప్రశ్నపత్రాలు లీకేజి చేసి నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్న బిఆరెస్ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు.గత నెల రోజుల క్రితం పరీక్షలు వాయిదా పడడంతో విద్యార్థులు ఆత్మ హత్యలు చేసుకుంటున్నారన్నారు. గతంలో మీ మేనిఫెస్టోలు చూసి ప్రజలు నమ్మి ఓటేస్తే నమ్మి నానబెడితె పుచ్చి బుర్రలయినట్లుందని అందుకే కల్వకుంట్ల కుటుంబం చెప్పే మాటలు నమ్మి తెలంగాణా ప్రజలు మోసపోయి ఓటేస్తే గోసపడుతామన్నారు.దళితబందు, రైతుబందు, బీసీ బందు, మైనారిటీ బందు అంటూ రాబందులుగా మారి ప్రజలను పీక్కుతింటున్నారని అన్నారు. మోదీ గారు రైతును రాజును చేయాలని రైతులు పండించిన పంటలకు ప్రతి పంటకు మద్దతుధర పెంచితే బిఆరెస్ ప్రభుత్వం ప్రతి సంవత్సరం తరుగు తాలు పేరిట 6 నుండి 12 కిలోలు కట్ చేసి మిలర్లకు దోచిపెడుతుందని అన్నారు. ఒక పేద కుటుంబం నుండి ప్రధానమంత్రి అయిన మోదీ పేద ప్రజల ఆకలి తీర్చడానికి గరీబు కళ్యాణ్ అన్న యోజన పథకం కింద కరోనా సమయంలో ప్రారంభించిన ఉచిత బియ్యం పంపిణి పథకాన్ని మరో అయిదు సంవత్సరాలపాటు పొడిగించి పేదల పొట్ట నింపుతున్నారని అన్నారు.కానీ గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఒక కిలో బియ్యం ఇవ్వకుండ పేదవాడి నోటికాడి ముద్దను లాక్కుందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో మోడీగారి నాయక త్వాన్ని బలపరిచి ధర్మపురి ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గ సమస్యలు తీరుస్తానని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో ధర్మపురి అసెంబ్లీ కన్వీనర్ కస్తూరి సత్యం మండల పార్టీ అధ్యక్షుడు కట్ట మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు పాదం మహేష్ పటేల్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఏలేటి స్వామిరెడ్డి, అసెంబ్లీ కో కన్వినర్ బండారి లక్ష్మణ్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ కొక్కు లక్ష్మణ్, మహిళా మోర్చా కన్వీనర్ సింగు అంజలి, ఓబీసీ మోర్చాజిల్లా కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, బీజేవై ఎం మండల అధ్యక్షుడు లక్కాకుల వెంకటేష్, సీనియర్ నాయ కులు సిలివేరి సత్యం, సాయిని రాజు, సంకటి గంగరాజం, జంగిలి ఎల్లయ్య, చెవులమద్ది శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

prajamantalau daily pages (19-11)_times of varha main (13-2).qxd 11/19/2023 5:45 AM Page 6



# గోల్ హనుమాన్ ప్రాంతంలో జువ్వాడి కృష్ణారావు ఎన్నికల ప్రచారం



**మెట్ పల్లి నవంబర్ 18 (ప్రజామంటలు):** ఈనెల 30న జరగనున్న శాసనసభ ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జువ్వాడి నరసింగ రావు చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ ని అఖండ మెజారిటీతో గెలిపించాల్సిందిగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరారు. మెట్ పల్లి పట్టణంలోని గోల్ హనుమాన్ ప్రాంతంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రింటర్ అసోసియేషన్ సంఘం వారితో సమావేశం అయ్యారు. మరియు కాంగ్రెస్ పార్టీ చెందిన షేక్ హమ్మద్ తండ్రికి అనారోగ్య శాస్త్ర చికిత్స జరిగిన హాస్పిటల్లో ఆయనను పరామర్శించారు. జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినటువంటి ఆరు గ్యారెంటీ లతో పాటు నిన్న కాంగ్రెస్ పార్టీ అఖిల భారత అధ్యక్షుడు మల్లికార్జున కార్గే ప్రకటించినటువంటి ఉద్యోగ నియామకాలు కానీ గృహలక్ష్మి కానీ తదితర కార్యక్రమాలను కూడా తూ.చ. తప్పకుండా అమలు చేస్తామని రానున్న ఎన్నికల్లో తెలంగాణ ప్రజలను మోసం చేసిన కేసీఆర్ ను అవినీతిపరుడు అసమర్థుడైన ప్రస్తుత ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కొడుకును ఓడించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జట్టిలింగం, మాజీ సర్పంచ్ నరస గౌడ్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుంట్ల సంజయ్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని తల్లి సరోజినమ్మ ప్రచారం



**మెట్ పల్లి నవంబర్ 18 (ప్రజామంటలు):** మెట్ పల్లి లో 6వ వార్డులో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సతీమణి కల్వకుంట్ల సరోజినమ్మ తనయుడు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ ని ఎమ్మెల్యే గా గెలిపించాలని ప్రచారం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.... గతంలో 60 ఏండ్ల కాంగ్రెస్ పరిపాలనలో చేయనిది ఒక్క ఛాన్స్ ఇస్తే చేస్తామని అంటూ వచ్చి వారి మాటలు నమ్మవద్దని 9. సంవత్సరాలలో కెసిఆర్ అభివృద్ధి చేశారని అలాగే కోరుట్ల నియోజకవర్గంలో కల్వకుంట విద్యాసాగర్ రావు అభివృద్ధి పనులు చేశారని మరోసారి ఓటు వేసి తన కుమారుడిని కల్వకుంట్ల సంజయ్ ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రానావేణి సుజాత సత్యనారాయణ, కౌన్సిలర్ బంగారు కాళ్ళ కిషోర్, అంగడి పురుషోత్తం, మన్నేఖాన్, ఏనుగందుల వనజ, కో ఆప్షన్ గైని లావణ్య నాయకులు ధ్యావతి అరుణ నారాయణ, భారతి, గజం లక్ష్మి రవి, ఆకుల లక్ష్మి, ఓజల శ్రీనివాస్, రంగన్న, రాయల్ , శ్రీనివాస్ గౌడ్ టిఆర్ఎస్ నాయకులు మహిళలు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తిలో కొనసాగుతున్న కారు జోరు...

## ఇంటింట ప్రచారం చేస్తున్న గులాబీ దండు...



**ఎల్కతుర్తి నవంబర్ 18 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండల కేంద్రంలో గులాబీ దండు జోరుగా హుషారుగా ఇంటింటా ప్రచారం చేస్తూ అభివృద్ధి పనులు తెలియపరుస్తూ చేసిన పనులు చెప్పుకుంటూ రైతుబంధు గాని, కళ్యాణ లక్ష్మి గాని, షాదీ ముబారక్ మహిళలకు ఇన్సూరెన్స్ గాని, గ్యాస్ రేటు తగ్గింపు గాని, 24 గంటల కరెంటు ఉచితంగా రైతులకు రైతుబంధు రుణమాఫీ ఇలాంటి అభివృద్ధి పనులే కాక ఇంకా కొన్ని చేసుకుందామని వివరిస్తూ మూడోసారి కూడా వోడితెల సతీష్ కుమారు ను గెలిపించుకోవాలని ఇంటింటా ప్రచారం చేస్తూ ఒక్కొక్కరికి అవగాహన కల్పిస్తూ ఈసారి కారు గుర్తుకే ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి సర్పంచ్ నిరంజన్ రెడ్డి ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కడారి రాజు సొసైటీ వైస్ చైర్మన్ శేషగిరి సొసైటీ డైరెక్టర్ లోకిని సూరయ్య మండల పార్టీ అధ్యక్షులు గొడిశాల సమ్మయ్య గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు జంగం రాజు, బిఆర్ఎస్వి నియోజకవర్గ ఇన్చార్జి వినయ్ గౌడ్, జాగృతి అధ్యక్షులు విక్రమ్ గౌడ్, శివ, లక్కీ, పైడిపల్లి కిరణ్, కోరే రాజకుమార్, రవి, సాయి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# తుల ఉమ వర్గం బిఆర్ఎస్‌లో చేరిక



**వేములవాడ నవంబర్ 18 (ప్రజామంటలు):** భీమారం మండలం గోవిందారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జంగిలి రవీందర్, ఎస్ఎంసి చైర్మన్ భాసోజీ శోభన్, విశ్వకర్మ సంఘం అధ్యక్షులు శివానూరి శ్రీనివాస్, బిటుకు నవీన్, మొగిల్లా గంగా నర్సయ్య, చిపిరిచేట్టి జలంధర్, కుంట నరేష్ లు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయిని పల్లి వినోద్ కుమార్ సమక్షంలో, మాజీ జడ్పీ ఛైర్పర్సన్ తుల ఉమక్క ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు.

# రావి ఆకు మీద క్రికెట్ వరల్డ్ కప్




**గొల్లపల్లి నవంబర్ 18 (ప్రజా మంటలు):** గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామానికి చెందిన ప్రముఖ సూక్ష్మ కళాకారుడు, కవి గాలిపెల్లి చోళేశ్వర్ చారి రావి ఆకు మీద వరల్డ్ కప్ నీ అద్భుతంగా మలిచాడు. ఆదివారం జరిగే వరల్డ్ కప్ పోటీల్లో భారతదేశం టీం గెలిచి ప్రపంచ ఛాంపియన్గా ఎదగాలని ఆశిస్తూ అభిమానం కొద్దీ రావి ఆకు మీద చిత్రించినట్టు చారి తెలిపాడు. ఈ ఆకుపైన భారత జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ చిత్రం మరియు ఐసీసీ వరల్డ్ కప్ 2003 ఇండియా అని చిత్రించడం విశేషం. ప్రస్తుతం చారి వేములవాడలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో ఆర్ట్ టీచర్ గా పని చేస్తున్నారు. ఇంతకుముందు కూడా చారి ఇలాంటి ఎన్నో చిత్రాలను అకులమీద, ప్రముఖమైన రోజుల్లో చిత్రిస్తూ సుద్ద ముక్కల మీద వెయ్యికి పైగా శిల్పాలని చెక్కే ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్, తెలుగు బుక్ ఆఫ్ రికార్డు లాంటి ఎన్నో వరల్డ్ రికార్డ్ సాధించాడు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చే 2018 లో ఉత్తమ శిల్పకారునిగా అవార్డు అందుకున్నాడు. ఈ సందర్భంగా క్రికెట్ అభిమానులు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# బీడు భూములను సాగు భూములుగా తీర్చిదిద్దిన ఘనత బిఆర్ఎస్‌ది

## ఎత్తిపోతల పథకంతో కథలపూర్ మండలాన్ని సశ్యశ్యామలం చేసి చూపిస్తాం

## గెలిచిన 9 నెలల్లోపు మండలంలోని అన్ని గ్రామాల్లో సమస్యలన్నింటినీ పరిష్కరిస్తాను



**కోరుట్ల /కథలా పూర్ నవంబర్ 18 (ప్రజామంటలు):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వివక్షకు గురై, బీడు భూములుగా మారిన భూములను తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత కాళేశ్వరం జలాలతో సశ్యశ్యామలం చేసి కోటి ఎకరాలకు సాగునీరు అందిస్తున్న ఘనత బి.ఆర్.ఎస్ పార్టీ ప్రభుత్వానిదని బి.ఆర్.ఎస్. పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు అన్నారు. గడపగడపకు గులాబీ జెండా కార్యక్రమంలో భాగంగా శనివారం మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డితో కలిసి కథలపూర్ మండలంలోని పోసానిపేట, కథలపూర్, సిరికొండ, పెగ్గేర్ల, ఊట్ పల్లి, భూషణ్ రావుపేట, చింతకుంట, రాజారాం తండాలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో 65 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ హయాంలో తెలంగాణ ప్రాంతం ఎట్లా ఉండే, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో గడిచిన తొమ్మిదన్నరెండ్లలో ఇప్పుడు ఎట్లా ఉందో ప్రజలు గమనించాలని సూచించారు. వరద కాలువతో కథలపూర్ మండలంలో 365 రోజులు నీళు నిల్వ ఉండేలా చేసి, ప్రతి ఎకరానికి నీళ్లు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందని, ఎక్కడో దిగువన పారుతున్న గోదావరి జలాలను 135 అంతస్థుల బంగ్లా ఎత్తు పైకి తీసుకువచ్చి తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఎకరానికి నీరు అందిస్తున్న ఏకైక పార్టీ బి.ఆర్.ఎస్ పార్టీ అని, ఇప్పుడు జరిగే ఎన్నికలు కేవలం వ్యక్తుల మధ్య జరుగుతున్నవి కాదు, తెలంగాణ భవిష్యత్ ఎట్లా ఉండాలని నిర్ణయించేవని అన్నారు. ఆలోచించి ఓటు వేసి సీఎం కేసీఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రిని చేసుకుంటే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు వస్తున్న తనకు ఒక్కసారి అవకాశం ఇస్తే గెలిచిన 9 నెలల్లోపు సిరికొండ-తక్కళ్ళపల్లి రోడ్డు నిర్మాణంతో పాటు మండలంలోని మిగిలి ఉన్న అన్ని సమస్యలను పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు ప్రచారంలో భాగంగా ఆయా గ్రామాల్లోకి వెళ్లిన చల్మెడకు స్థానిక మహిళలు, నాయకులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. గొల్ల, కురమ సోదరులు మేకపిల్లలను అందించి అభిమానాన్ని చాటుకున్నారు. పోసానిపేట గ్రామంలో పలువురు యువతులతో చల్మెడ ఆప్యాయంగా మాట్లాడి ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న పథకాలను వివరించి కారు గుర్తుకు ఓటు వేసేలా గ్రామస్తులను ప్రోత్సహించాలని కోరారు.

### ఏకగ్రీవ తీర్మానం చేసిన గంగపుత్ర సంఘం సభ్యులు:

ప్రచారంలో భాగంగా కథలపూర్ మండల కేంద్రానికి వెళ్లిన చల్మెడ సమక్షంలో స్థానిక గంగపుత్ర సంఘం సభ్యులు నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో తమ సంపూర్ణ మద్దతు చల్మెడకే అంటూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. అంతకుముందు పోతారం గ్రామానికి వెళ్లిన చల్మెడ స్థానిక అంబేద్కర్ మాల సంఘం, పద్మశాలి సంఘం సభ్యులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ క్రమంలో సంఘం సభ్యులు పలు విషయాలు చల్మెడ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన చల్మెడ మాట్లాడుతూ నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని, గెలిచిన వెంటనే సంఘం సభ్యుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

### స్థానిక నాయకులతో కలిసి తేనేటి విందు:

ప్రచారంలో భాగంగా కథలపూర్ మండల కేంద్రానికి వెళ్లిన చల్మెడ ప్రచారం ముగిసిన అనంతరం సమీపంలోని హోటల్ వద్ద స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో కలిసి చాయ్ త్రాగుతూ పలు విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమాల్లో జడ్పీటీసీ నాగం భూమయ్య, ఎంపీపీ జవ్వాజి రేవతి-గణేష్, వైస్ ఎంపీపీ కిరణ్ రావు, పార్టీ మండల అధ్యక్షుడు గడీల గంగ ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ గుండారపు సౌజన్య-గంగాధర్, వైస్ చైర్మన్ సోమ దేవేందర్ రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ చొక్కా దేవరాజం, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు కేతిరెడ్డి మహిపాల్ రెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు భూమా రెడ్డి, సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడు ఎం.జి రెడ్డి, ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షుడు బొడ్డు బాలు, సర్పంచులు గాండ్ల వీణ-స్వామి, తిరుపతి రెడ్డి, గజ్జెల స్వామి, లవుడ్యా సరిత-రవీందర్ నాయక్, ఎంపీటీసీలు మల్యాల రమేష్ గౌడ్, దొప్పల హైమవతి-జెలెందర్, కొండ ఆంజనేయులు, కో-అప్షన్ సభ్యుడు రఫీ, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ నాగేశ్వరరావు, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కల్లెడ శంకర్, సీనియర్ నాయకులు చీటి విద్యాసాగర్ రావు, మహేందర్, మామిడిపల్లి రవి, మహిళ నాయకురాలు స్వప్న, ఓసి సెల్ అధ్యక్షుడు హరీష్ రెడ్డి, యువజన విభాగం మండల అధ్యక్షుడు నల్ల గంగాధర్ తో పాటు ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డ్ సభ్యులు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లు, డైరెక్టర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నిరుద్యోగం పోవాలంటే కెసిఆర్ ను గద్దె దింపాలి

## ఓయూ జేఏసీ నిరుద్యోగ బస్సు యాత్ర కన్వీనర్ వెంకట్ రెడ్డి



**జమ్మికుంట నవంబర్ 19 (ప్రజామంటలు):** ఓయూ క్యాంపస్ నుండి ప్రారంభమైన నిరుద్యోగ బస్సు యాత్ర హుజురాబాద్ నియోజకవర్గంకు శనివారం సాయంత్రం చేరుకుంది. నిరుద్యోగులను యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గం ఉపాధ్యక్షుడు మొహమ్మద్ సజ్జు, ఎన్ ఎస్ యూ ఐ నియోజవర్గ ఇన్చార్జ్ థామస్ స్వాగతం పలికారు . ఈ సందర్భంగా నిరుద్యోగ బస్సు యాత్ర కన్వీనర్ వెంకట్ రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా నిరుద్యోగ యాత్ర కన్వీనర్ సురేష్ గండికోట మాట్లాడుతూ ఇవ్వాలా తెలంగాణ రాష్ట్రంలో 30 లక్షల మంది నిరుద్యోగులు రోడ్లపై తిరుగుతున్నారని, ఉపాధి లేక ఉద్యోగాలు లేక పెళ్లిళ్లు చేసుకోలేక పీజీలు పిహెచ్డీలు చదివి ఉపాధి హామీ కూలీలుగా తయారయ్యారని, బాధలో మద్యానికి బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని దీనంతటికీ కారకుడైన కేసీఆర్ అని,తెలంగాణ వస్తే మన ఉద్యోగాలు మనకు వస్తాయి ఇంటికొక ఉద్యోగం ఇస్తాం అని చెప్పినటువంటి ముఖ్యమంత్రి కేసీఆర్ తమ ఇంట్లో ఉన్నటువంటి సభ్యులకే ఉద్యోగాలు కల్పించుకొని ఇవాళ తెలంగాణను మొత్తం దోచుకుంటున్నారని ఉద్యోగాల ఊసే ఎత్తడం లేదని నోటిఫికేషన్లు వేసి పరీక్షలు పెట్టి పేపర్లు లీకు చేస్తూ నిరుద్యోగులతో ఆడుకుంటున్నాడని. కెసిఆర్ పాలనలో ఇటు ఉద్యోగాల పేపర్లు లీకు,అటు కట్టినటువంటి ప్రాజెక్టుల పిల్లర్లు వీకు ఉన్నాయని, తెలంగాణను సర్వనాశనం చేసిన కేసీఆర్ ను ఈసారి రాజకీయంగా బొంద పెట్టాలని, గద్దె దింపాలని కోరారు. అలాగే కాంగ్రెస్ మేనిఫెస్టోలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పినటువంటి కాంగ్రెస్ పార్టీకి మీరంతా మద్దతు ఇవ్వాలని నిరుద్యోగుల తల్లిదండ్రులను కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ కి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగులు స్వామి, ప్రసాద్, అరుణ్, అర్జున్, ఈశ్వర్, సాగర్, శివ, పరశురాం, పండు పాల్గొన్నారు.

# జగిత్యాల మున్సిపల్ గురించి కలెక్టర్ కు కాంప్లైంట్

## చేసిన 35 వ వార్డు కౌన్సిలర్, హనుమండ్ల జయశ్రీ



**జగిత్యాల నవంబర్ 19 (ప్రజామంటలు):** జగిత్యాల మున్సిపల్ గురించి కలెక్టర్ కు కాంప్లైంట్ చేసిన 35 వ వార్డు కౌన్సిలర్, హనుమండ్ల జయశ్రీ. ఆమె ఆ లేఖలో.... జగిత్యాల మున్సి పాలిటీ పని చేస్తుందా? లేదా? అని ఆయోమయ పరిస్థితులలో పట్టణ ప్రజలు అడుగుతున్న పరిస్థితీ. ఎందుకంటే మున్సిపల్ కమీషనర్ 09/10/2023 తెలంగాణ ఎలక్షన్ గురించి డిక్లరేషన్ ఎలక్షన్ కమీషన్ ఇచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు గౌరవ కౌన్సిల్ సభ్యుల ఫోన్లను లిఫ్ట్ చేయకుండా క్రింది స్థాయి ఉద్యోగులకు కూడా ఎలక్షన్ కోడ్ ఉంది కౌన్సిలర్ల ఫోన్ లిఫ్ట్ చేయ వద్దని వాళ్ళతో ఎటువంటి పనులు చెప్పిన చేయవద్దని ఆదేశాలు జారీ చేయడం వల్ల ఏ ఉద్యోగి కూడా మా ఫోన్ లిఫ్ట్ చేయడం లేదు. పోనీ మేము చెప్పిన పని చేయనప్పుడు కనీసం ప్రజల పనులు చేయాలి కదా?ఎలక్షన్ డ్యూటీలో ఉన్న అని కమీషనర్, క్రింది స్థాయి ఉద్యోగులు చెప్పుకుంటూ "ప్రజలను ఆఫీస్ చుట్టూ తిప్పుతూ" ఒక్క పని చేసిన దాఖలాలు లేవు. మున్సిపల్ ఆఫీస్ లో ముగ్గురు జూనియర్ అసిస్టెంట్లకు, టిపిఓ ఏఈ లకు ముగ్గురు కంప్యూటర్ ఆపరేటర్లకు డ్యూటీ (ఎలక్షన్) ఉంటే కమీషనర్ ఆఫీస్కు వచ్చిన తన ఛాంబర్లో కూర్చోని ప్రజలకు సమాదానం చెప్పాల్సి ఉండగా, మేనేజర్ చాంబర్లో, లేదా టౌన్ ప్లానింగ్ మిగతా సెక్ష న్లలో కూర్చొంటూ అయినకు కావాల్సిన పనిని చేసుకొని వెళ్ళిపోతున్న సందర్భం, జగిత్యాల పట్టణ ప్రజలకు సంబంధించిన పనులకొరకు వచ్చిన ప్రజలకు అధికారులు ఎలక్షన్ డ్యూటీలో ఉన్నా రు. వాళు వచ్చే దాకా పనికాదు అని తిప్పి పంపుతున్న అధికారులు, ఆఫీస్ చుట్టూ తిరిగి బేజా రు అవుతున్న ప్రజలు కావున మున్సిపల్ "ఆఫీస్ కు తాళం" వేసి అక్కడ అధికారులు అందరూ ఎలక్షన్ డ్యూటీలో ఉన్నారు కావున తాళం వేసామని ఒక్క ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని ప్రజలందరి పక్షాన జగిత్యాల మున్సిపల్ 35 వ వార్డు కౌన్సిలర్, హనుమండ్ల జయశ్రీ మనవి చేశారు.

# ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించాలి

## ఎన్నికల పరిశీలకులు హెచ్. బసవ రాజేంద్ర

**ధర్మపురి నవంబర్ 18 (ప్రజా మంటలు) :** జగిత్యాల, ధర్మపురి నియోజక వర్గాల పోలింగ్ సిబ్బంది సందేహాలను నివృత్తి చేసి ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని జగిత్యాల, ధర్మపురి నియోజక వర్గాల ఎన్నికల పరిశీలకులు హెచ్. బసవ రాజేంద్ర అన్నారు. శనివారం ధర్మపురి తహశీల్దార్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఇ వి ఎం ల రెండవ రాండమైజేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు విధులు నిర్వహించాలని, ఎలాంటి సమస్యలకు తావివ్వకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు. తొలుత రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమక్షంలో రాండ మైజేషన్ నిర్వహించారు. అనంతరం సెక్టోరల్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రతీ అంశం క్షుణ్ణంగా నేర్చుకొని పోలింగ్ సిబ్బందికి తెలియజేయవలసిందిగా ఆయన తెలిపారు. అనంతరం కల్లెడ సమీపంలోని చెక్ పోస్ట్ ను సందర్శించి, సిబ్బంది పనితీరును, వాహనాల పరిషీలనలను ఆయన పరిశీలించారు. అనుమానాస్పదంగా ఉన్న వాహనాలను, మాడిఫై అయిన వాహనాలను తప్పని సరిగా పరిశీలించాలని సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి రిటర్నింగ్ అధికారి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర, మాస్టర్ ట్రైనర్ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు షో లో పాల్గొన్న

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**జగిత్యాల,నవంబర్ 18 (ప్రజా మంటలు) :** జగిత్యాల, రాయగల్ పట్టణ మరియు మండలంలో జగిత్యాల నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్ కుమార్ కు మద్దతుగా పట్టణ మండలంలో పలు గ్రామాలలో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరిస్తూ కార్నర్ మీటింగ్,రోడ్డు షో లో పాల్గొన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్సీ రమణ ,జడ్పీ చైర్పర్సన్ దావవసంత సురేష్, మాజీ మంత్రివర్యులు రాజేశం గౌడ్, రాయికల్ పట్టణ, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు యువకులు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.




బీర్పూర్ మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి అభ్యర్థి డాక్టర్ సంజయ్ కుమార్ కి మద్దతుగా మండల కేంద్రంలో సమావేశంలో పాల్గొని సంజయ్ కుమార్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, కారు గుర్తుకు ఓటు వేయాలని, మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఓటు వేయాలని కోరిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత. పాల్గొన్న ఉమ్మడి కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమణ, జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత, మండల నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, తదితరులు



తుంగూరు యువ నాయకులు అజయ్ తమ్ముని వివాహ కార్యక్రమానికి హాజరై వధూవరులనం ఆశీర్వదించిన ఎమ్మెల్సీ లు కవిత, ఎల్. రమణ, ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.

prajamantalau daily pages (19-11)_times of varha main (13-2).qxd 11/19/2023 5:45 AM Page 7



# మున్సిపల్ ఆఫీస్ కు తాళం వేయండి

## జిల్లా కలెక్టర్‌కు హనుమండ్ల జయశ్రీ వినతి

**జగిత్యాల నవంబర్ 18 (ప్రజా మంటలు) :** ఎలక్షన్ డ్యూటీలో ఉన్న అని కమీషనర్, క్రింది స్థాయి ఉద్యోగులు చెప్పుకుంటూ "ప్రజలను ఆఫీస్ చుట్టూ తిప్పుతూ" ఒక్క పని చేసిన దాఖలాలు లేవని 35వ వార్డ్ కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ ఆరోపించారు. మున్సిపల్ ఆఫీస్ లో ముగ్గురు జూనియర్ అసిస్టెంట్లకు, టీపీవో, ఏ ఈ లకు ముగ్గురు కంప్యూటర్ ఆపరేటర్లకు ఎలక్షన్ డ్యూటీ ఉంటే కమీషనర్ ఆఫీస్కు వచ్చిన తన ఛాంబర్లో కూర్చోని ప్రజలకు సమాదానం చెప్పాల్సి ఉండగా, మేనేజర్ చాంబర్లో, లేదా టౌన్ ప్లానింగ్ మిగతా సెక్షన్లలో కూర్చొంటూ అయినకు కావాల్సిన పనిని చేసుకొని వెళ్ళిపోతున్నారని ఆమె విమర్శించారు. జగిత్యాల పట్టణ ప్రజలకు సంబంధించిన పనులకొరకు వచ్చిన ప్రజలకు అధికారులు ఎలక్షన్ డ్యూటీలో ఉన్నారని చెప్పి, వాళ్ళు వచ్చే దాకా పనికాదు అని తిప్పి పంపుతున్న అధికారులు, ఆఫీస్ చుట్టూ తిరిగి బేజారు అవుతున్న ప్రజలు మున్సిపల్ ఆఫీస్ కు రాకూడదని ఒక ప్రకటన చేయాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ " ఆఫీస్ కు తాళం " వేసి అక్కడ అధికారులు అందరూ ఎలక్షన్ డ్యూటీ లో ఉన్నారు కావున తాళం వేసామని ఒక్క ఫ్లెక్సీ ఏర్పాటు. చేయాలని హనుమండ్ల జయశ్రీ కలెక్టర్ ను కోరారు.

# కత్రీనాతో కలిసి డ్యాన్స్ చేసిన సల్మాన్

బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ టైగర్ ఫ్రాంఛైజీ సినిమాలకు క్రేజ్ ఎలా ఉంటుందో తెలిసిందే. ఇదే జోనర్‌లో వచ్చిన టైగర్ 3 మరోసారి ఈ క్రేజ్‌ను బాక్సాఫీస్‌ను రుచి చూపించింది. మనీశ్ శర్మ దర్శకత్వంలో సల్మాన్ ఖాన్ హీరోగా నటించిన చిత్రం టైగర్ 3 . కత్రినాకైఫ్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషించిన టైగర్ 3 దీపావళి కానుకగా నవంబర్ 12న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైంది. ఇక భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం ఆ అంచనాలకు ఏ మాత్రం తగ్గకుండా సక్సెస్‌ఫుల్‌గా స్క్రీనింగ్ అవుతూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిల్తుస్తోంది. ఇక సినిమాకు అద్భుతమైన రెస్పాన్స్ వస్తోన్న నేపథ్యంలో ప్రేక్షకులు, అభిమాన లోకానికి ధన్యవాదాలు తెలియజేశాడు సల్మాన్ ఖాన్. ఈ నేపథ్యంలోనే టైగర్ టీమ్ అంతా ముంబయిలోని ఓ థియేటర్‌కు వెళ్లి సందడి చేసింది. ఇక అభిమానుల కోరిక మేరకు టైగర్ 3 సినిమాలోని ఒక పాటకు సల్మాన్ ఖాన్ ? కత్రినాకైఫ్ కలిసి డ్యాన్స్ కూడా చేశారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. టైగర్ 3 ఇప్పటివరకు గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద రూ.30 కోట్లు వసూళ్లు రాబట్టింది. వీటిలో ఇండియా నుంచి రూ.220 కోట్లకు పైగా.. ఓవర్సీస్ నుంచి 80 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టింది. టైగర్ ఫ్రాంఛైజీలో ఏక్తా టైగర్, టైగర్ జిందా హై తర్వాత వచ్చిన సినిమా కావడం, అంచనాలకు టైగర్3 ఏ మాత్రం తగ్గకపోవడంతో అభిమానులు సంబురాలు చేసుకుంటున్నారు. యశ్ రాజ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఆదిత్యా చోప్రా తెరకెక్కించిన ఈ చిత్రానికి ప్రీతమ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించాడు.

# ఇప్పటి వరకు అలాంటి సీన్స్ చేయలేదు

'తమిళంలో నేను పోలీస్ క్యారెక్టర్స్ చాలా చేశాను. కానీ తెలుగులో మాత్రం ఇదే మొదటిసారి. నా దృష్టిలో కథే హీరో. ఈ సినిమాలో పాత్రపరంగా చాలా కొత్తగా కనిపించే ప్రయత్నం చేశా' అని చెప్పింది వరలక్ష్మి శరత్‌కుమార్. ఆమె ఓ కీలక పాత్రలో నటించిన చిత్రం 'కోట బొమ్మాళి పీఎస్'. రాహుల్ విజయ్, శివానీ రాజశేఖర్ జంటగా నటించిన ఈ చిత్రానికి తేజ మార్ని దర్శకుడు. ఈ నెల 24న విడుదలకానుంది.

ఈ సందర్భంగా వరలక్ష్మి శరత్‌కుమార్ మాట్లాడుతూ 'ఈ సినిమాలో నేను, శ్రీకాంత్ పోలీస్ ఆఫీసర్స్ పాత్రల్లో కనిపిస్తాం. ఇద్దరిలో ఒకరు క్రిమినల్ అయితే ఎలా ఉంటుంది? రాజకీయ ఒత్తిళ్లు ఎలా ఉంటాయి? అనే ఆంశాలు ఆసక్తికరంగా ఉంటాయి. మలయాళ 'నాయట్టు'కి రీమేక్ అయినా తెలుగులో చాలా మార్పులు చేశారు. ఈ సినిమాలో స్మోకింగ్ చేయడం కాస్త ఇబ్బందిగా అనిపించింది. ఇప్పటివరకు ఏ సినిమాలో అలాంటి సీన్స్ చేయలేదు. పాత్రపరంగా కంపల్సరీ కాబట్టి చేయాల్సి వచ్చింది.

# కాంగ్రెస్ అతి భరోసానే కొంప ముంచుతుందా ?

## నాయకులలో పెరుగుతున్న నిర్లక్ష్యం

## అయోమయంలో మునిగిన క్యాడర్ ?





సి హెచ్. వి ప్రభాకర్ రావు,
సీనియర్ జర్నలిస్ట్,
9391533339

దేశంలో సెమీ ఫైనల్ గా భావిస్తున్న ఐదు రాష్ట్రాల శాసన సభల ఎన్నికలలో మూడు రాష్ట్రాల ఎన్నికలు ముగిశాయి. ఈ రాష్ట్రాల ప్రజలు ప్రశాంతంగా వోటు వేసిన రోజున, తరువాత ఆయా రాష్ట్రాల ప్రజల అభిప్రాయాలను వివిధ పత్రికలు, సామాజిక మాధ్యమాలలో, యూట్యూబ్ చానల్ లో వస్తున్న వార్తలు, విశ్లేషణలు చూస్తుంటే, ముందుగా అనుకొన్నట్లుగా ఆయా రాష్ట్రాలలో ఏ పార్టీకి కూడా విజయం అంతా సులువుగా లభించేటట్లు లేదనే విషయం స్పష్టంగా కనబడుతుంది. తెలంగాణలో కూడా, నాయకులలోని విభేదాలు, కోరికలు, అతి నమ్మకం అన్నీ కలిసి మళ్ళీ కాంగ్రెస్ పార్టీని అధికారానికి దూరం చేస్తాయా అని పరిశీలకులు భావిస్తున్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన బిజేపి ప్రభుత్వం, ఛత్తీస్ ఘఢ్ లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని నడుపుతున్నాయి. ఛత్తీస్ ఘఢ్ లో కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి వస్తుందని, మధ్యప్రదేశ్ లో బిజేపి ని మళ్ళీ ఓడించి, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని మొన్నటి వరకు వార్తలు వచ్చాయి.


మధ్యప్రదేశ్ రాష్ట్రంలో గత 18 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిజేపి పట్ల అక్కడి ప్రజలు అసంతృప్తి తో ఉన్నారని, అది కాకుండా, ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చి, బిజేపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందనే కూడా అక్కడి ప్రజలలో ఉందనే విషయం పలు సర్వేలలో వెల్లడైంది. దీంతో తప్పని సరిగా మధ్యప్రదేశ్ లో కాంగ్రెస్ భారీ మెజారిటీతో గెలుస్తుందనే ప్రచారం జరిగింది. దాంతో మేల్కొన్న బిజేపి పార్టీ అధినాయకత్వం, టిక్కట్లు ఇవ్వడంలో చాలా జాగ్రత్తలు తీసుకోంది. అవసరం అయిన చోట కేంద్ర మంత్రులను, పార్లమెంట్ సభ్యులను రంగంలోకి దింపింది. 18 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా ఉన్న శివరాజ్ సింగ్ చౌహాన్ ను ప్రక్కన పెట్టి, ప్రధాని మోడి అంతా తానే అయి, ప్రచారం కొనసాగించారు. ముఖ్యమంత్రి ఎవరనే మాటను ప్రక్కన పెట్టి ఎన్నికల్లో గెలవడానికి బిజేపి నాయకత్వం కృషి చేసింది. కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి కమలనాథ్ నాయకత్వంలో ఎన్నికలకు వెళ్లాడమే కాకుండా, ఆయనే ముఖ్యమంత్రి అనే మాట స్పష్టంగా చెప్పడంతో, కాంగ్రెస్ క్యాడర్ లోనే కాదు ప్రజలలో కూడా కొంత స్పష్టత వచ్చి, ఉత్సాహంగా ఎన్నికల్లోకి వెళ్లారు. అలాగే ఛత్తీస్ ఘఢ్ లో కూడా అక్కడి మాజీ ముఖ్యమంత్రి రమణ సింగ్ ను ప్రక్కన పెట్టి, పార్టీ ప్రధానం అన్నట్లుగా మోడి ప్రచారం చేశాడు. ఎన్నికల చివరి రోజు వరకు ముఖ్యమంత్రి భూపేష్ భాగేల్ పై అనేక అవినీతి ఆరోపణలు చేస్తూ, ఎన్నో ఇబ్బందులకు గురి చేసినా, కాంగ్రెస్ నాయకత్వం ధైర్యంగా, నిబ్బరంతో ఎన్నికల ప్రచారం నిర్వహించింది.

ఈ రెండు రాష్ట్రాలలో ఎన్నికలకు ముందు నుండి ఎంతో ఉత్సాహంగా తిరిగి అధికారంలోకి వస్తామనే నమ్మకంతో ఎన్నికల్లోకి దిగినా, ఆ తరువాతి పరిణామాలతో అక్కడి ప్రజలలో కాంగ్రెస్ పట్ల కొంత నిరాశకు గురయ్యారు. ఎలాగూ బిజేపి పట్ల ప్రజలలో విరక్తి, విముఖత తో ఉన్నారనే అతి నమ్మకంతో, ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు నిర్లక్ష్యంగా ఉన్నట్లు, దానితో ఓటింగ్ సరళిలో ప్రజల తీరు మారినట్లు తెలుస్తుందని క్షేత్రస్థాయిలో తిరిగిన పాత్రికేయులు, పరిశీలకులు భావిస్తున్నారు. అత్యధిక మెజారిటీతో రెండు రాష్ట్రాలలో అధికారంలోకి వస్తుందనే ధీమాతో అక్కడి కాంగ్రెస్ నాయకులు చివరి రోజు వరకు పకడ్బందీగా ప్రచారం నిర్వహించలేదని, దాని ప్రభావం, కొన్ని నియోజక వర్గాలలోని ఓటింగ్ లో కనబడుతుందని పరిశీలకులు భావిస్తున్నారు. మధ్యప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కుప్పకూలిపోవడానికి కారణమైన జ్యోతిరయాధిత్య సింధియా లాంటి వారి ప్రాంతంలో, అధికంగా గిరిజనులు ఉన్న ప్రాంతాలలో కాంగ్రెస్ తిరిగి తన ఆధిపత్యాన్ని నిలుపుకోవడానికి చేయాల్సినంత గట్టి ప్రయత్నాలు చేయలేదనే ప్రచారం జరిగినది.

మధ్యప్రదేశ్, ఛత్తీస్ ఘఢ్ రాష్ట్రాలలో లాగే రాజస్థాన్, తెలంగాణ లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందనే సర్వేలతో ఊపులో ఉన్న పార్టీలో చాలా మంది ఇతర పార్టీల నాయకులు చేరిపోయారు. రాజస్థాన్ రాష్ట్రంలో ప్రతి ఎన్నికల్లో ప్రభుత్వం మారడం సహజంగా జరుగుతుంది. ఒక సారి బిజేపి, మరో సారి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటౌతుంది. కానీ ఈసారి మళ్ళీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే ఏర్పడుతుందనే సర్వేలతో, అక్కడి పార్టీ నాయకులు మంచి ఊపులో ఉంది. రాజస్థాన్ బిజేపి లో మాజీ ముఖ్యమంత్రి వసుంధరా రాజేను కాదని, కమలాన్ని చూసే బిజేపిని గెలిపించాలని, పార్టీకి నాయకులకన్నా, పార్టీయే ప్రధానం అని చెప్పిన మోడి, చివరికి ఆమెతో రాజి ధోరణిలో వ్యవహరిస్తూ, పార్టీని తిరిగి అధికారంలోకి తేవడానికి హిందుత్వ కార్డ్ ను బలంగా వాడుకోవాలని ప్రయత్నిస్తున్నారు. అక్కడి ఎన్నికల్లో ఒక్క ముస్లిం అభ్యర్థికి కూడా టిక్కట్టు ఇవ్వలేదు. ఇక్కడ తెలంగాణలో కూడా పదేళ్లుగా అధికారంలో ఉన్న భారతీయ రాష్ట్ర సమితి నాయకత్వంపై, ప్రభుత్వ తీరుపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారని, గట్టిగా కృషి చేస్తే కాంగ్రెస్ అధికారంలోకి రావచ్చనే సర్వేలతో, కాంగ్రెస్ నాయకులలో మళ్ళీ మంత్రులు అవుదామనే కొరకియాలు పెరిగాయి. అందుకే, ఇతర పార్టీలలోకి వెళ్ళిన నాయకులు కూడా తిరిగి కాంగ్రెస్ లోకి వచ్చి, ఇన్నాళ్ళూ పార్టీని నమ్ముకొని, వోలలుగుళ్ళ చేసుకొన్న ఎంతో మందిని బయటకు పంపారు. అధినాయకత్వం దగ్గర ఉన్న పలుకుబడి, ధన బలంతో కొంతమంది నాయకులు కాంగ్రెస్ పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారనే విమర్శ లు కూడా వెల్లువెత్తాయి.

బిజేపి రాష్ట్రంలో అస్త్రసన్యాసం చేయడంతో, తెలంగాణ రాష్ట్రంలో ప్రధా నంగా బీ ఆరే ఎస్ పార్టీ, కాంగ్రెస్ ల మధ్యన పోటీ జరుగుతుంది. నామినేషన్ల చివరి రోజులలో మేల్కొన్న బిజేపి, కొంత మంది ఇతర పార్టీల, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీలోని అసంతృప్తులను పార్టీలో చేర్చుకొని, జనసేన తో కలిసి గట్టిగా ఎన్నికల్లో పోటీ ఇస్తున్నట్లుగా ప్రచారం చేసుకొంటుంది. కాంగ్రెస్ ఎదగడాన్ని జీర్ణించుకోలేని బిజేపి, ఎట్టి పరిస్థితులలో తెలంగాణలో కనీసం ప్రతిపక్ష పార్టీ గా కూడా తగినన్ని స్థానాలు గెలవకుండా చూడాలని ప్రయత్నిస్తుంది. కానీ సర్వేలను నమ్ముకొని, ప్రజలే గెలిపిస్తారనే గుడ్డి నమ్మకంతో కాంగ్రెస్ నాయకులు పూర్తి స్థాయిలో క్షేత్ర స్థాయిలో ప్రచారం చేయడంలేదని, క్యాడర్ ను మోసం చేస్తూ, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు అప్పుడే ప్రారంభం అయ్యాయి. తెలంగాణ లో మళ్ళీ బి ఆర్ ఎస్ అధికారంలోకి తేవడానికి కె టి ఆర్ , హరీష్ రావు, కవిత లతో కలిసి ముఖ్యమంత్రి కెసిఆర్ కాలుకు బలపం కట్టుకొని ప్రచారం చేతున్నారు. కానీ కాంగ్రెస్ లో బలమైన నాయకులు అనుకొనే వారంతా తమ నియోజక వర్గాలకే పరిమితం అయి, ప్రచారం అంతా రాహుల్ గాడనహీ,ప్రియాంక గాంధీ లపై వదిలిపెట్టారనే విమర్శలు ఉన్నాయి. అధికార మత్తు వదిలి క్షేత్రస్థాయిలో వచ్చే రెండు వారాల పాటు చిత్త శుద్దీతో ప్రజల దగ్గరకు వెళ్లి, తమ మానిఫెస్టో గురించి ప్రజలకు వివరించి, అర్థం చేయించి, తమ వైపుకు తిప్పుకోగలిగితే తప్ప వారికి అధికారం చేజికకడం అనేది పగటి కలే నని పరిశీలకులు భావిస్తున్నారు.

# నా జీవితానికి అర్థం మీరు : నయనతార



లేడీ సూపర్ స్టార్ నయనతార నేడు తన 39వ పుట్టిన రోజు జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా నయన్‌కు తోటి తారలు, అభిమానుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా భర్త విఘ్నేష్ శివన్ కూడా నయన్‌కి స్పెషల్‌గా విషెస్ తెలిపారు. తనపై ఉన్న ప్రేమను ఇన్‌స్టాగ్రామ్ ద్వారా తెలియజేశారు. 'హ్యాపీ బర్త్‌డే నయనతార. లవ్ యూ మై ఉయిర్, ఉలగం. నా జీవితం యొక్క అందం, అర్థం మీరు.. మీ సంతోషమే' అంటూ ఇన్‌స్టా స్టోరీస్‌లో వీడియో షేర్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. సుమారు ఏడేళ్లపాటు ప్రేమలో ఉన్న నయనతార, విఘ్నేశ్ శివన్ పెద్దల అంగీకారంతో గతేడాది జూన్ 9వ తేదీన వివాహబంధంతో ఒక్కటయ్యారు. మహాబలిపురంలోని ఓ రిసార్ట్‌లో వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. పెళ్లైన 4 నెలలకే సరోగసి పద్ధతి ద్వారా నయన్, విఘ్నేశ్ శివన్ దంపతులు కవల పిల్లలకు తల్లిదండ్రులయ్యారు. పిల్లలకు ఉయిర్ రుద్రోనిల్ ఎన్ శివన్, ఉలగ్ దీవిక్ ఎన్ శివన్ అని నామకరణం కూడా చేశారు.

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న నటీమణుల్లో టాప్ ప్లేస్‌లో ఉంటుంది నయనతార . గ్లామరస్ పాత్రలు చేస్తూ.. మరోవైపు పర్‌ఫార్మెన్స్ ఓరియెంటెడ్ రోల్స్‌లో నటిస్తూ లేడీ సూపర్ స్టార్‌గా కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకుంది. తాజాగా 'జవాన్' సినిమాతో ప్రేక్షకుల ముందుకి వచ్చి సూపర్ హిట్ విజయాన్ని అందుకుంది. ఇక నేడు నయనతార పుట్టినరోజు. 1984 నవంబర్ 18న ముంబైలో పుట్టిన ఈ ముద్దుగుమ్మ.. నేటితో 38 ఏళ్లు పూర్తిచేసుకుని 39లోకి అడుగుపెట్టింది. కాగా.. నయన్ బర్త్‌డే సందర్భంగా పలు సెలబ్రిటీలు సోషల్ మీడియాలో విషెస్ తెలియజేస్తున్నారు. ఇదిలా ఉంటే.. నయన్ తాజాగా నటిస్తున్న చిత్రం 'టెస్ట్'. ఆర్.మాధవన్, సిద్ధార్థ్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. అయితే బర్త్‌డే కానుకగా ఈ సినిమా నుంచి నయన్ కొత్త పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో నయనతార ట్రేడిషనల్ లుక్‌తో ఆకట్టుకుంటుంది. ఇక వై నాట్ స్టూడియోస్ పతాకంపై చక్రవర్తి రామచంద్రన్, శశికాంత్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ముగ్గురి జీవితాలు క్రికెట్‌తో ఎలా ముడిపడ్డాయానేది ఈ సినిమా స్టోరీ అని మేకర్స్ వెల్లడించారు.

# అవేవీ నన్ను బాధించలేవు



## అలియాభట్

రణబీర్‌కి లిప్‌స్టిక్ నచ్చదు. నేను వేసుకుంటే కూడా ఊరుకోడు. తీసేయ్‌మని గొడవ చేస్తాడు. ఆ విషయాన్నే ఓ ఇంటర్వ్యూలో చెప్పాను. దానికి పెడార్థాలు తీస్తూ రణబీర్ నన్ను వేధిస్తున్నాడని ఏవేవో రాసేశారు. నిజానికి రణబీర్ చాలామంచి మనిషి. నన్ను చాలా బాగా చూసుకుంటాడు. నాపై రాసినా నేను బాధపడను. అవి నన్ను బాధించలేవుకూడా. కానీ తనపై రాశారు. అప్పుడు మాత్రం బాధ అనిపించింది' అని అలియాభట్ ఆవేదన వ్యక్తం చేసింది. ఇటీవల ఆమె కరణ్‌జోహార్ టాక్‌షో 'కాఫీ విత్ కరణ్' కార్యక్రమంలో కరీనాకపూర్‌తో కలిసి పాల్గొన్నది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ–'చేతిలో ఫోన్ ఉన్న ప్రతివాడూ ప్రస్తుతం జర్నలిస్టే. రూమర్లు పుట్టిస్తూనే ఉంటారు. నేను సన్నగా మారటానికి, నా చర్మాన్ని తెల్లగా మార్చుకోటానికి కొన్ని సర్జరీలు చేయించుకున్నానంట. ఆమధ్య ఈ వార్త సోషల్‌మీడియాలో బాగా ట్రోల్ అయింది. ఇలాంటివి చదువుతూ రణబీర్, నేనూ ఇంట్లో మంచి టైంపాస్ చేస్తుంటాం. నిజంగా వాళ్లకు థ్యాంక్స్ చెప్పాలి' అంటూ చెప్పుకొచ్చింది అలియాభట్.

# సొంతంగా యూట్యూబ్ ప్రారంభించిన నాగచైతన్య



ఈ ఏడాది కస్టడీ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన టాలీవుడ్ యాక్టర్ నాగచైతన్య ప్రస్తుతం చందూమొండేటి దర్శకత్వంలో 23 సినిమాతో బిజీగా ఉన్నాడు. చైతూ ఓ వైపు ప్రొఫెషనల్‌గా బిజీగా ఉంటూనే.. మరోవైపు సొంతంగా యూట్యూబ్ ఛానల్ ను ప్రారంభించాడు.
ఇప్పటికే చాలా మంది సెలబ్రిటీలు తమకు సంబంధించిన విశేషాలను సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకుంటున్న విషయం తెలిసిందే. ఎక్స్, ఇన్‌స్టా, ఫేస్‌బుక్‌తోపాటు యూట్యూబ్ ద్వారాను ప్రేక్షకులకు చేరువలో ఉంటున్నారు. వారికి సంబంధించిన చిత్ర ప్రమోషన్స్‌ను కూడా ఈ వేదికల ద్వారా ప్రచారం చేస్తున్నారు. తాజాగా ఈ జాబితాలోకి చైతూ వచ్చి చేరాడు. 'అక్కినేని నాగచైతన్య' పేరుతో ఛానల్‌ను రూపొందించి ఆయన.. అందులో శుక్రవారం ఓ వీడియో పోస్ట్ చేశాడు. యూట్యూబ్ ప్రపంచంలోకి అడుగుపెట్టానంటూ వెల్లడించాడు. ఈ సందర్భంగా అభిమానులు అడిగిన పలు ప్రశ్నలకు ఆసక్తికర జవాబులు ఇచ్చాడు. ఇందులో భాగంగా ఓ నెటిజన్ 'జుట్టు, గడ్డం పెంచడానికి కారణం తెలుసుకోవచ్చా..?' అని ప్రశ్నించాడు. దీనికి చైతూ బదులిస్తూ.. ఆరు నెలలుగా జాబ్ లేదని, ఇంట్లో ఖాళీగా ఉంటున్నట్లు చెప్పాడు. పనేంలేక జుట్టు, గడ్డం పెంచినట్లు సరదాగా సమాధానమిచ్చాడు. ఆ తర్వాత తాను హీరోగా నటిస్తున్న చందూ మొండేటి తెరకెక్కించనున్న చిత్రం కోసం పెంచినట్లు క్లారిటీ ఇచ్చాడు. ఫిషర్‌మెన్ స్టోరీ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఔఅ23ని పాపులర్ బ్యానర్ గీతాఆర్ట్స్‌పై తెరకెక్కిస్తోంది. విక్రమ్ కే కుమార్ దర్శకత్వంలో చైతూ నటించిన వెబ్ ప్రాజెక్టు ధూత. ఈ మూవీ డిజిటల్ స్ట్రీమింగ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. ధూత తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో అమెజాన్ ప్రైమ్‌లో డిసెంబర్ 1 స్ట్రీమింగ్ కానుందని ఇప్పటికే అప్‌డేట్ వచ్చింది.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com